# వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం

# (ఆర్ఎల్డిపి)

## శిక్షణా కరదీపిక

**శిక్షణార్థులు : పిఆర్పిలు**

**శిక్షణా వ్యవధి: 5 రోజులు**

THE WORLD BANK

SERP

వాసన్

12-13-452, వీధి. నెం.1, తార్నాక, సికింద్రాబాదు - 500 017. ఫోను: 040 - 27015295/6

## సెషన్ - 1

**అంశం:**

పరిచయాలు

**వ్యవధి:**

30 నిమిషాలు

**శిక్షణా మెటీరియల్:**

పద్ధతిని బట్టి

**ఉద్దేశాలు:**

సభ్యులు ఒకరినొకరు పరిచయం చేసుకొంటారు. తమ పేరు, ఊరు, తను చేస్తున్న పని తదితర విషయాలు పరిచయం చేసుకొంటారు. దాంతోపాటు తాము జీవితంలో సాధించిన, బాగా తృప్తినిచ్చిన, ఇతరులకు ఉపయోగపడిన ఒక మంచి పని/ విషయం చెబుతారు.

**ఫెసిలిటేటరుకు సూచనలు:**

సభ్యులు తమ పేరు, ఊరు చక్కగా తెలియ చేస్తారు. కానీ తాము జీవితంలో సాధించిన విషయాలు చెప్పడానికి సంకోచిస్తారు. తాము జీవితంలో ఏమీ సాధించలేదని, లేదా చెప్పుకోవడానికి ఏమీలేదని, లేదంటే ఏం చెప్పాలో అర్థం కావడం లేదని అంటుంటారు. తాము చేసిన మంచిపని అందరికీ చెప్పేలా చెప్పగలుగుతారు. ఒకరిమీద మరొకరికి భావం ఏర్పడుతుంది. ఒకరికొకరు తొందరగా గుర్తు పెట్టుకోగలుగుతారు.

**తీసుకోవలసిన జాగ్రత్తలు:**

తమ అనుభవాలు పంచుకోవడానికి కొంతమంది చాలా ఎక్కువ సమయం తీసుకుంటారు. సమయపాలన చూసుకోవాలి.

## సెషన్ - 2

**అంశం:**

శిక్షణా కార్యక్రమ ఉద్దేశాలు

**వ్యవధి:**

30 నిమిషాలు

**శిక్షణా మెటీరియల్:**

అవసరం లేదు/ శిక్షణా కార్యక్రమ ఉద్దేశాలు రాసి ఉంచిన చార్టు, ఫ్లాష్‌కార్డులు

**ఉద్దేశాలు :**

శిక్షణా కార్యక్రమ ఉద్దేశాలను వివరించగలుగుతారు, పిఆర్‌పిల పాత్ర, బాధ్యతలను వివరించగలుగుతారు

**పద్ధతి వివరణ:**

అభ్యాసకులకు ఒక్కొక్కరికి ఒక్కొక్క ఫ్లాష్‌కార్డు ఇవ్వాలి. ఈ శిక్షణా కార్యక్రమంలో తాము నేర్చుకోవాలనుకుంటున్న అంశాలను ఫ్లాష్‌కార్డుపై రాయించాలి. కార్డులన్నీ సేకరించి, జంబుల్ చేసి, ఒక్కొక్కరికీ ఒక్కో ఫ్లాష్ కార్డు ఇవ్వాలి. తాము రాసిన కార్డు మరొకరికి వస్తుంది. ఆ కార్డులలో రాసి ఉన్న అంశాలను అభ్యాసకులచే చదివించి, అన్నింటినీ బోర్డు/చార్టు మీద రాయాలి. రాసేటప్పుడు అభ్యాసకులు ఆశిస్తున్న అంశాలను కేటగిరి వారీగా రాయాలి. వీటిల్లో ఏయే అంశాలు చర్చిస్తామో, ఏ అంశాలు చర్చించమో వివరించాలి. శిక్షణా కార్యక్రమ ఉద్దేశాలు వివరించాలి.

- వాతావరణంలో మార్పులు, వర్షాధార భూములపై వాటి ప్రభావాలు
- వర్షాధార భూముల్లో ఉన్న ఇబ్బందులు, వాటికి పరిష్కార మార్గాలు, వర్షాధార భూములు సమగ్ర అభివృద్ధికి ఆర్ఎల్‌డిపి ఆవశ్యకత
- ఆర్ఎల్‌డిపి ప్రణాళిక తయారు చేసే విధానం

- ఆర్ఎల్డిపి కార్యక్రమ ముఖ్య ఉద్దేశాలు, కార్యక్రమ అమలులో ఎవరెవరు పాల్గొంటారు, వారి పాత్రలు, బాధ్యతలు, అమలు చేసే విధానం
- ఆర్ఎల్డిపి యొక్క ఆవశ్యకత పిఆర్పిలు, సిఆర్పిలు అవసరం, వారి నుండి ఆశిస్తున్న విషయాలు వివరించాలి. పిఆర్పిలు, సిఆర్పిల సేవలు ఎన్ని రోజులు అవసరమో వివరించాలి

**ఫెసిలిటేటరు సూచనలు:**

తమకు ఎన్నిరోజులు ఉపయోగించుకుంటారు. రోజుకు ఎంత చెల్లిస్తారు అనే విషయాల గురించి సహజంగానే అభ్యాసకులు ఆసక్తిగా ఉంటారు. ఈ విషయాలు వివరిచాలి. సిఎల్ఆర్సి కాస్టు నార్మ్ప్ ప్రకారం చెల్లిస్తారు.

## సెషన్ - 3

**అంశం:**

వాతావరణంలో మార్పులు, వర్షాధార భూములు, పశువులు, జీవనోపాధి వనరులపై వాటి ప్రభావాలు

**వ్యవధి:**

90 నిమిషాలు

**శిక్షణా మెటీరియల్:**

4 కేస్‌స్టడీలు మొదటి భాగం

బతికేదెలా?

ఎండబెట్టలో

వానొస్తే ఒక తంటా, రాకుంటే ఒక తంటా

కాసన్న - బీసన్న

కరువు అంటే ఏమిటి బ్రోచర్

**ఉద్దేశాలు :**

- ఈ సెషన్ ముగిసిన తరువాత అభ్యాసకులు
- వర్షాధార భూములపై వాతావరణంలో వస్తున్న మార్పుల ప్రభావాలను వివరించగలుగుతారు
- వాతావరణంలో వస్తున్న మార్పులను, వాటికి కారణాలను వివరించగలుగుతారు
- వాతావరణంలో వస్తున్న మార్పులు, వాటి కారణంగా వస్తున్న కరువును, కరువు ప్రభావాలను తట్టుకునేందుకు సమాయత్తం కావాల్సిన అవసరం గురించి వివరించగలుగుతారు
- పంట దిగుబడులు తగ్గిపోవడానికి వర్షం, భూసారం, భూమిలో తేమ కారణాలని వివరించగలుగుతారు

**పద్ధతి:**

కేస్‌స్టడీల విశ్లేషణ ద్వారా వర్షాధార భూములపై వాతావరణంలో మార్పుల ప్రభావాలను వివరించడం

**పద్ధతి వివరణ:**

**స్టెప్ 1 :** అభ్యాసకులను నాలుగు చిన్న గ్రూపులుగా చేయాలి. ఒక్కో చిన్న గ్రూపుకు ఒక్కో కేస్‌స్టడీను ఇవ్వాలి. మొత్తం కేస్‌స్టడీను ఇవ్వకుండా పార్టు 1 మాత్రమే ఇవ్వాలి. అభ్యాసకులు వాటిని చదివి, చర్చించాలి. చర్చించి, కేస్‌స్టడీలో ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలను ఆలోచించాలి. ఆ సమాధానాలను చార్టుమీద రాయాలి.

**స్టెప్ 2 :** గ్రూపులలో చర్చించిన విషయాలను చిన్న గ్రూపులు అందరికీ ప్రజంటేషన్ చేస్తారు

**స్టెప్ 3 :** ప్రజంటేషన్ తరువాత ఫెసిలిటేటరు ప్రతి కేస్‌స్టడీలోనూ ఉన్న వాతావరణ పరిస్థితులు, నేల స్థితిగతులు, పంట పరిస్థితులు చర్చించాలి. అన్ని కేస్‌స్టడీలలోనూ ఉన్న విషయాలను కూలంకుషంగా చర్చించాలి. ఈ దశలో కరువు వల్ల వర్షాధార భూముల్లో వచ్చే సమస్యలు, ఇబ్బందులను వివరించగలుగుతారు. వర్షాధార భూముల్లో ఉన్న ఈ ఇబ్బందుల వల్ల పంటలు ఏ విధంగా దెబ్బతింటున్నది అర్ధం అవుతుంది.

**స్టెప్ 4 :** చివరలో కరవుకు వాతావరణంలో జరిగే మార్పులతో పాటు పంట సాగు పద్ధతులను కూడా చర్చించాలి.

## శిక్షణా విషయాలు

### కరువు ఎందుకు వస్తుంది?

నాలుగు కేస్‌స్టడీలను విశ్లేషిస్తే ముఖ్యంగా వర్షపాతంలో హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నట్లు అర్ధమవుతుంది. ఈ హెచ్చుతగ్గులు అన్ని సందర్భాలలోనూ ఒకే రకంగా లేవు. అయినప్పటికీ ఈ హెచ్చు తగ్గుల ప్రభావాలే పంట దిగుబడిని ప్రభావితం చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. కేస్‌స్టడీలను విశ్లేషిస్తే ప్రతి కేస్‌స్టడీలోనూ వర్షపాతం హెచ్చుతగ్గులు ఈ విధంగా ఉన్నట్లు తెలుస్తుంది.

- రాను రాను వర్షపతం తగ్గుతూ ఉండటం
- వర్షానికి వర్షానికి ఎడం ఎక్కువగా వుండటం
- కుండపోతగా వర్షం
- అకాల వర్షం

### అప్పుడు:

వర్షపాతంలో వస్తున్న ఈ మార్పులను గమనిస్తే వాతావరణంలో జరుగుతున్న మార్పులు మనకు అర్ధమవుతాయి. పూర్వకాలం నుండి పంటలు పండించడం అనేది వర్షపాతం మీద ఆధారపడి ఉంది. గ్రామీణ ప్రాంతంలో నివసించేవారికి వర్షపాతం మీద సరైన అవగాహన ఉంది. కొన్ని కార్తెల్లో బాగా వర్షం పడితే కొన్ని కార్తెల్లో అసలు కురవదు. ఏ కార్తెలో ఎంత వర్షం కురుస్తుందో పల్లెల్లో నివసించేవారికి బాగా తెలుసు. ప్రకృతి నియమాల ప్రకారం పంట ఏ దశలో ఎంత వర్షం అవసరమో అది ఏ కార్తెలో కురుస్తుందో దాని ఆధారంగా పంట వేసేవారు. విత్తనం వేయడానికి, దుక్కి చేయడానికీ, దున్నడానికీ,

విత్తడానికి, నాట్లు వేయడానికి, కలుపు తీయడానికి, కోతలు కోయడానికి అన్నింటికీ కార్తెలనే అనుసరించేవారు. ఆ కార్తెల ప్రకారమే అన్నీ జరిగేవి.

**ఇప్పుడు:**

ప్రస్తుతం పంటకు అవసరమైనప్పుడు వర్షం పడటం లేదు. కురిసినా కావలసినంత మోతాదులో పడటం లేదు. దీన్నిబట్టి మనకు అర్థమయ్యే విషయం ఏమిటంటే కార్తెలు మారాయి. అనగా కార్తె కాలాలు మారాయి. అంతేకాకుండా వర్షాకాలం, చలికాలం బాగా తగ్గిపోయింది. ఎండాకాలం ఎక్కువ రోజులు ఉండటంతోపాటు చలికాలం, వర్షాకాలంలో కూడా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటున్నాయి. వానలు తగ్గిపోతున్నాయి.

**పరిణామాలు:**

- అవసరమైనప్పుడు వర్షం కురవకపోవడం
- దుక్కిదున్నే లేదా విత్తనాలు వేసే సమయం కంటే ముందే కురవకపోవడం
- పంట కాలం పూర్తి అయ్యాక కురవడం
- ఒకేసారి కుండపోతగా కురవడం
- వర్షానికి, వర్షానికి మధ్య చాలారోజులు ఎడం రావడం
- అకాల వర్షాలు

**ఫలితం:**

పంట దిగుబడులు తగ్గిపోతున్నాయి. పెట్టుబడులు తిరిగి రావడం లేదు. వ్యవసాయం నష్టదాయకం కావడం. ప్రధాన జీవనోపాధి అయిన వ్యవసాయం దెబ్బతినడంతో కరువు వస్తుంది. ఈ సెషనులో వివరించాల్సిన ఇతర విషయాలు:

**కరవు అంటే ఏమిటి?**

**కరువు ప్రభావాలు:**

- వ్యవసాయం మీద, భూగర్భ జలాలపై, జీవాలపై, సమాజంపై
- వాతావరణంలో జరిగే మార్పులకూ కరువుకు గల సంబంధం
- వాతావరణంలో మార్పుల వల్ల కలిగే దుష్పరిణామాలు

**ఇవ్వాల్సిన రీడింగ్ మెటీరియల్:**

కరువు అంటే ఏమిటి, దాని ప్రభావాలు బ్రోచర్

**ఫెసిలిటేటరుకు సూచనలు:**

- మొత్తం కేస్‌స్టడీను ఒకేసారి ఇవ్వకూడదు. రెండు భాగాలుగా ఇవ్వాలి
- కరువు ఖచ్చితంగా వస్తుంది కాబట్టి కరువు కాలంలో జీవనోపాధి వనరులను ఎలా కాపాడుకోవాలో అభ్యాసకులు ఆలోచిస్తారు
- అస్తవ్యస్తంగా వర్షం రావడం వల్ల పంట నష్టం జరుగుతుంది. ఇవి ముఖ్యంగా నాలుగు విధాలు
- పంట దిగుబడి కేవలం వర్షం మీద మాత్రమే ఆధారపడదు. భూమిలో సారం, మట్టిలో బలం తదితర అంశాలు కూడా చాలా ముఖ్యమైనవి. అనే విషయం అభ్యాసకులకు అవగాహన కలగాలి
- వాటర్‌షెడ్ అభివృద్ధి పథకంలో భాగంగా చేపట్టే పనులు చేయకపోవడంతో భూసారం కొట్టుకొనిపోయింది. కాబట్టి పంట పండలేదు అనే నిర్ణయానికి అభ్యాసకులు వస్తారు. కాని ఇదొక్కటే మార్గం కాదనే విషయం రాబోవు సెషన్ ద్వారా తెలుసుకోగలుగుతారు.

**ఫెసిలిటేటరు తీసుకోవలసిన జాగ్రత్తలు:**

- గ్రూపులు చర్చించినపుడు ప్రతి గ్రూపుకు ఒక ఫెసిలిటేటరు ఉండాలి. చిన్న గ్రూపుల్లో చర్చ సరైన మార్గం జరిగేలా జాగ్రత్త వహించాలి
- అందరూ చర్చలో పాల్గొనేలా ప్రోత్సహించాలి
- సమయం వృధా కాకుండా చూసుకోవాలి. చిన్న గ్రూపుల్లో చర్చించడానికి 30 నిమిషాలు ప్రజంటేషన్లు, ప్రజంటేషన్ మీద చర్చించడానికి 60 నిమిషాలు

కేస్‌స్టడీ మెటీరియల్

# బతికేదెలా?

పాత చెరువు అనే ఊళ్ళో ఎల్లయ్య అనే రైతు ఉన్నాడు. వీరికి ఐదెకరాల చెల్కభూమి, ఐదెకరాల్లోనూ వేరుశెనగ పంట వేస్తున్నారు. గత మూడేళ్ళుగా వరసబెట్టి కరువు వస్తోంది. మొదటి సంవత్సరం కరవు ప్రభావం అంతగా కనిపించలేదు. ఏడాది ఏడాది వానలు తగ్గుతూ ఉన్నాయే కానీ సరిగ్గా వర్షాలు కురిసే జాడే కనిపించడం లేదు. పంటలు పండటం లేదు. తిండిగింజలే కాదు పశువుల గడ్డి కూడా దొరకడం లేదు. పోయిన సంవత్సరం పంటలు కూడా కోయలేదు. చేతికొచ్చిన పంట నోటికి అందకుండా పోయింది. అరకొర వర్షాలతో అంతో ఇంతో పెరిగి రెండు, మూడు ఊడలు దిగి, చెట్టుకు ఒకటి రెండు కాయలు కాశాయి. కానీ మొక్కలు పీకే సమయానికి వర్షం రాలేదు. నేల అరిపోయి గట్టిగా బిగదీసుకొని పోయింది. వర్షం వస్తుందని ఎదురు చూసి చూసీ అలసిపోయాడు. కానీ నిరాశే మిగిలింది. కనీసం నాగళ్ళతో దున్ని పంట బయటికి తీసుకొందామని నాగళ్ళను పిలిచాడు. కానీ ఎంత ప్రయత్నించినా కనీసం ఒక్క అంగుళమైనా దిగితే కదా. చేసేది లేక పంట కోయకుండానే వదిలేశాడు. కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి ఎల్లయ్యకు.

ఎల్లయ్య వ్యవసాయాన్ని బాగానే చేస్తాడు. చేతిలో చిల్లిగవ్వ లేకున్నా అన్ని హంగులూ ఉంటాయి. ఏది తక్కువైనా రాజీ పడడు. అప్పు చేసైనా సరే మందుల షాపు నుండి పురుగు మందులు, రసాయన ఎరువులు, డిఎపి, యూరియా, సూపర్ అన్నీ వేస్తాడు. నాలుగేళ్ళుగా వ్యవసాయంలో నష్టాలే వస్తున్నా ఏ మాత్రం వెనుక్కు తగ్గలేదు. కానీ పాపం ఆ ఐదు ఎకరాలు వర్షాధారమే. రాళ్ళు తేలి ఉంటుంది. రాను రాను నేల గట్టిగా మారుతోంది. ఎంత పెద్ద వానొచ్చినా నేల నాలుగు అంగుళాలు కూడా తడవదు. తేమ నిలవదు. తొందరగా అవిరై పోతుంది. తేమ ఉండేది కొద్ది రోజులో అయినా మొక్క ఏపుగా పెరగాలంటే నేలలో సారం లేదు. తేమ ఉన్నప్పుడే ఎరువు వేస్తే మొక్క తొందరగా పెరుగుతుందని యూరియా వేశాడు. తన భూమిలో మంచి పంట, అంటే మంచి దిగుబడితో తీయాలని ఎంతో ఆరాటం. నీళ్ళుంటేనే మంచి పంట వస్తుంది. నీరు కావాలంటే చెరువు లేదా కదా, అందుకే పోయిన సంవత్సరం బోరు వేశాడు. 450 అడుగులు బోరు వేసినా కణకణమని శబ్దంతో రాయి పగిలి దమ్ము వచ్చింది కానీ నీటి చుక్క మాత్రం కనపడలేదు. ఎల్లయ్య ఆశలు కూడా అవిరయ్యాయి.

భార్య తిమ్మమ్మ కొంచెం తెలివైనది. భర్త చేసే సేద్యాన్ని నమ్ముకుంటే పిల్లలతో పాటు తనకూడా పస్తులుండాలని రెండు బర్రెలు కొన్నది. భూమి ఆదుకోకపోయినా పశువులు అందుకోంటాయనే తిమ్మమ్మ నమ్మకం నిలబడింది. కానీ పాలిచ్చే సమయానికి గడ్డి కొరత వచ్చింది. పొలం నుండి పంట రాకపోయినా గడ్డి గ్యారంటీగా వస్తుందని అనుకొన్నది. అది రాకపోవడంతో ఏం చేయాలో దిక్కుతోచడం లేదు తిమ్మమ్మకు.

**ఈ కథ చదివాక ఈ ప్రశ్నలకు సమాధానాలు ఆలోచించండి.**

1. ఎల్లయ్య పొలం ఎలా ఉంది?
2. ఎల్లయ్య పొలంలో మట్టి ఎందుకు గట్టి పడింది?
3. ఎల్లయ్య పంట ఎందుకు నష్టపోయాడు?
4. ఎల్లయ్యకు వ్యవసాయంలో నష్టాలే మిగిలాయి ఎందుకు?

**కేస్‌స్టడీ మెటీరియల్**

# ఎండబెట్టలో . . .!!!

ఎండబెట్ట ఒక మారుమూల పల్లెటూరు. పేరుకు తగ్గట్టుగా ఆ ఊళ్ళో పంటలు ఎప్పుడూ ఎండిపోతుంటాయి. ఎందుకంటే ఏ సంవత్సరం వానలు సరిగ్గా పడవు. పడినా ఎప్పుడు పడుతుందో తెలీదు. పడితే ముందే పడుతుంది. మళ్ళీ ఎన్ని రోజులకే! వానకోసం రైతులు ఎదురుచూస్తూ కుంగిపోవలసిందే.

అలాంటి ఎండబెట్టలో అనేక పేద కుటుంబాలలో బండయ్య కుటుంబం కూడా ఒకటి. నాలుగు ఎకరాలు చెల్క భూమి. ఆ ఊళ్ళో అందరు రైతులలాగే బండయ్య కూడా నాలుగు ఎకరాలు వేరుశెనగ పంటే వేస్తాడు. ఎప్పటిలాగే పోయిన సంవత్సరం కూడా వేరుశనగ పంటే వేశాడు. ఆ నాలుగు ఎకరాల్లో ఎనిమిది ఏళ్ళుగా వేరుశనగ పంట వేస్తున్నాడో తెలియదు కానీ చాలా ఏళ్ళుగా వేరుశనగ తప్ప మరో పంట వేయడం లేదు. పొలంలో ఎక్కడా వాన నీటిని ఆపే వాలు కట్టలు లేవు. పొలం కోతకు గురై వంకలు పడ్డాయి.

ఆ సంవత్సరం కాస్త తొందరగా వానలు పడ్డాయి. ఊళ్ళో అందరు రైతులు పొలాలను దున్ని, విత్తనం వేయడానికి తంటాలు పడుతున్నారు. వర్షాలు తొందరగానే పడటంతో పదును కూడా బాగానే అయ్యింది. మళ్ళీ వాన వస్తుందో లేదో తెలియదు, ఈ అదును దాటితే మళ్ళీ విత్తనాలు వేయలేరు. అందుకే పాసుబుక్కు తీసుకొని మండల ఆఫీసు దగ్గర క్యూలో నిలబడి అతి కష్టం మీద ప్రభుత్వం వారిచ్చే వేరుశెనగ సంపాదించాడు. బండయ్య రెండురోజుల్లో కాయలు ఒలిచి విత్తనాలు సిద్దం చేశాడు. విత్తనాలు, కూలీలను మడక (నాగలి) కూలీలను తీసుకొని విత్తనాలు వేయడానికి పొలానికి వెళ్ళాడు. ఆ పొలంలో రాళ్ళు ఎక్కువగా ఉన్నాయి. ముళ్ళపొదలు, సీమజాలి (సర్కారు తుమ్మ) కంపలు పెరిగిపోయాయి. సీమజాలి కంపలను గొడ్డలితో నరికి తొలగించాడు. కానీ రాళ్ళు అలాగే ఉండిపోయాయి. ఊళ్ళో వర్షం బాగానే కురిసింది. సరిగా దుక్కి చేయకపోవడం వల్ల మట్టిలోతుగా తడవలేదు. మొత్తానికి పొలందున్ని విత్తనాలు వేయగలిగాడు బండయ్య. అప్పుచేసి తెచ్చిన సూపర్ కూడా వేశాడు.

తొందరగా వర్షాలు కురవడం వల్ల అదునులో విత్తనం వేయటం వల్ల విత్తనాలు మొలిచాయి. పొలంలో రాళ్ళు ఉన్నచోట, విత్తనం నాణ్యంగా లేనిచోట మొలకరాలేదు. విత్తనాలు వేసిన వారం రోజులకు తన పొలానికి వెళ్ళాడు బండయ్య. అదునులో విత్తనం వేశానన్న తృప్తితో పాటు పోయిన

ఏడాదికంటే ఈ ఏడాది విత్తనం బాగా మొలకెత్తడంతో సంతోషించాడు. వర్షాలు తొందరగానే పడ్డాయి. పడిన వర్షం కూడా తుంపరేమీ కాదు. పెద్ద వర్షమే. చూస్తుంటే ఈసారి వర్షాలు బాగానే కురిసేటట్టున్నాయి. పంట దిగుబడి బాగా వస్తుందని నమ్మకంగా ఉన్నాడు. రెండు మూడేళ్ళుగా వర్షాలు సరిగా కురవకపోవడంతో పశువుల మేతకు కటకటగా వుంది. ఉన్న మూడు బర్రెల్లో ఒకదాన్ని అమ్మేశారు. వేరుశెనగ కట్టె (గడ్డి) బయటి మేత సరిపోకపోవడంతో నాలుగువేల రూపాయలు పెట్టి రెండు ట్రాక్టర్ల గడ్డి కొన్నాడు. అదీ అయిపోయింది. కానీ ఈసారీ గడ్డికీ ఇబ్బందేమీ ఉండదని నమ్మకంగా ఉన్నాడు బండయ్య.

విత్తనం వేయడానికి వర్షమే కానీ, తరువాత జాడే లేదు. విత్తనాలు వేసి 30 రోజులు అవుతోంది. వానే రాలేదు. వాన కాదు కదా, కనీసం తుంపరకోడా రాలేదు. మొలకెత్తి రెండు ఆకులేసి, నాలుగైదు అంగుళాలు పెరిగింది, కానీ ఎండకు ఎండి వాడిపోతోంది. ఆకాశంలో మేఘాలు కూడా లేవు. వాన వచ్చే నమ్మకం లేదు. పంట బాగా పండి అప్పులు కొన్నైనా తీర్చవచ్చని అనుకొన్నాడు. కానీ తీరా చూస్తే ఇప్పుడు పంట చేతికొస్తుందన్న నమ్మకం ఏ మాత్రం లేదు. 30 రోజులు అయ్యాక కొద్దిగా వర్షం పడింది. వర్షం వచ్చీ రాగానే కలుపు బాగా పెరిగింది. పెద్ద సంఖ్యలో కూలీలను పెట్టి కలుపు తీయించాడు. కొన్ని రోజులకు పూత వేసింది. వర్షం రావలసిన ఈ దశలో చాలా రోజులు మళ్ళీ వర్షమే రాలేదు. వర్షానికీ వర్షానికీ ఎడం కనీసం 30 రోజులు కంటే ఎక్కువే వచ్చింది. పంట తీసే సమయంలో కూడా వర్షం రాకపోవడంతో నాగళ్ళతో తున్ని తీశారు. తీరా చూస్తే చెట్టుకు రెండు మూడు కాయలకంటే ఎక్కువ లేవు. వేరుశెనగ మొక్కలు బాగా ఎండిపోవడంతో గడ్డి కూడా అంతంత మాత్రమే దొరికింది. బండయ్య ఆశలు ఆడియాశలయ్యాయి. దంపతులిద్దరూ బాగా దిగాలు పడిపోయారు.

**ఈ కథ చదివాక ఈ ప్రశ్నలకు సమాధానాలు ఆలోచించండి.**

1. బండయ్య పొలంలో ఉన్న పరిస్థిథులు/ ఇబ్బందులు ఏమిటి?
2. ఏయే దశలలో వర్షం ఆలస్యంగా కురసింది?
3. బండయ్య పంట ఎండిపోవడానికి, దిగుబడి తగ్గడానికి వాన ఒక్కటే కారణమా? ఇతర కారణాలు ఏమిటి?
4. బండయ్య పొలంలో సారం పెరగాలంటే ఏమి చేయాలి?

కేస్‌స్టడీ మెటీరియల్

# వానొస్తే ఒక తంటా, రాకుంటే ఒక తంటా . . !!!

మాదాపురం అనే చిన్న ఊళ్ళో దాదాపు మూడు వందల కుటుంబాలు ఉంటాయి. అందరూ వ్యవసాయం మీద ఆధారపడి జీవించేవారే. మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మందికిక భూములు ఉన్నాయి. కానీ అందరూ చిన్న రైతులే కావడంతో చాలామంది వ్యవసాయంతో పాటు కూలి పనులకూ వెళుతుంటారు. ఊళ్ళో భూములన్నీ దాదాపు వర్షాధారమే. వర్షం బాగా వస్తే, అంటే పంటకు కావలసినపుడు కావలసినంత వస్తే పంట పండుతుంది లేదంటే ఎండుతుంది. పంట ఎండితే కడుపులూ ఎండుతాయి. ఊళ్ళో ఉన్న భూములన్నీ సారవంతమైనవి కావు. కొన్ని కొన్ని పొలాల్లో వాన తీవ్రతకు భూమి కోతకు గుర్రై వంకలు పడ్డాయి. ప్రభుత్వం సహాయంతో ఆ ఊళ్ళో వాటర్‌షెడ్ అభివృద్ధి పథకం ఉపాధి హామీ పథకం కింద కొన్ని పనులు జరిగాయి. చాలా భూముల్లో వాలు కట్టలు, రైతులు ఒకప్పుకొన్న చోట ఫారంపాండులు, ఊటకుంటలు, నీటికుంటలూ నిర్మించారు. పనుల సంతమేమోకాని కూలీలకు మాత్రం పనులు జరిగినన్నిరోజులు చేతినిండా పని దొరికింది.

మాదాపురంలో సూరన్న అనే రైతు ఉన్నాడు. అతనికి ఐదు ఎకరాల పొలం ఉంది. ఐదు ఎకరాలు వర్షాధారమే. ఊళ్ళో అందరిలాగే సూరన్న కూడా ఐదు ఎకరాలు కంది పంట వేస్తాడు. పోయిన సంవత్సరం వర్షాకాలం ప్రారంభం నుండే వర్షాలు బాగా కురిసాయి. అడవపాదడపా ఓ మోస్తరు వర్షం పడుతూనే ఉంది. సూరన్న ఆశలన్నీ తన ఐదు ఎకరాల పొలం మీదే. వర్షాలు బాగా కురుస్తుండటంతో కంది పంట తనను కష్టాల నుండి గట్టెక్కిస్తుందని ఆశగా ఉన్నాడు. ఐదు ఎకరాలు కంది పంట వేశాడు. ప్రభుత్వ సహాయంతో మాదాపురంలో ఉపాధి హామీ పథకం కింద కొన్ని పనులు చేశారు. సూరన్న పొలంలోనూ ఇతర రైతుల పొలాల్లోనూ కొన్ని పనులు జరిగాయి. సూరన్న పొలంలో వాలు కట్టలు వేశారు. పొలంలో ఫారంపాండులు తవ్వడానికి సూరన్న ఒప్పుకోలేదు. కానీ చెరువు మట్టి వేయించుకున్నాడు.

పంట బాగానే పెరుగుతుంది. ఈ సంవత్సరం వర్షాలు బాగానే పడుతుండటంతో మామూలు కంటే కంది బాగా ఏపుగా పెరిగింది. పూత పట్టే దశలో చాలా పెద్ద వర్షం కురిసింది. సూరన్న పొలంలో వేసిన మట్టికట్టలు అంత పెద్ద వర్షానికి తట్టుకోలేకపోయాయి. ఐదు ఆరు చోట్ల తెగిపోయాయి. అంతేకాకుండా పొలానికి ఒకవైపు మట్టికట్టను దున్నేశాడు. అంతపెద్ద మట్టికట్ట అవసరం లేదన్నది

అతని అభిప్రాయం. దానిమీద కూడా విత్తనాలు వేస్తే పంట పండుతుందని అంటాడు. వర్షానికి మట్టికట్టలు తెగిపోవడంతో సూరన్న పొలంతో పాటు దిగువన ఉన్న వారి పొలాలూ కోతకు గురయ్యాయి. అంతేకాకుండా పొలంలో వేసిన చెరువు మట్టి, పశువుల ఎరువు కొట్టుకుపోయాయి.

వర్షం ధాటికి కంది మొక్కలు కొంత దెబ్బతిన్నాయి. కాని మొక్కలు బాగా ఆకులు వేసి ఏపుగా పెరిగాయి. రెండుమూడు రకాల పురుగులు పడ్డాయి. కొన్ని రోజులకు తీరా చూస్తే మొక్కనిండా రకరకాల పురుగులు, ఆకులు తింటూ కొన్ని కాయలు రెండు మూడుసార్లు కొట్టాడు. పురుగులు,రోగాలు అదుపులోకి రాలేదు. వర్షాలు బాగానే కురుస్తున్నాయి. కానీ భూమిలో తేమ నిలబడటం లేదు. మొత్తానికి పంట కోశాడు. మామూలు సంవత్సరాల కంటే దిగుబడి సగమన్నా రాలేదు. వానలు బాగానేకురిసాయి. అయినా పంట దిగుబడి ఎందుకు తగ్గిందో, పెట్టిన పెట్టుబడి ఎందుకు వెనక్కిరాలేదో అర్థం కాలేదు సూరన్నకు.

**ఈ కథ చదివాక ఈ ప్రశ్నలకు సమాధానాలు ఆలోచించండి**

1. సూరన్న పొలంలో ఉన్న ఇబ్బందులు ఏమిటి?
2. వర్షం బాగానే కురిసినప్పటికీ సూరన్న పంట ఎందుకు దెబ్బతింది?
3. మాదాపురంలో ఏయే పనులు జరిగాయి?

**కేస్‌స్టడీ మెటీరియల్**

# కాసన్న - బీసన్న

పాతపల్లె మారుమూల ఉన్న ఒక చిన్న గ్రామం. పాతపల్లెకు ఒక చిన్న చెరువు వుంది. కానీ ఎన్నేళ్ళకు ఒకసారి నిండుతుందో తెలియదు. చాలామంది బోర్లు వేసినా ఎండిపోయాయి. వర్షాధార మెట్టపొలాలే దిక్కు. అందరికీ ఎంతో కొంత చెల్క (మెట్ట) ఉంది. చాలామందికి పశువులూ ఉన్నాయి.

అందరిలాగే కాసన్న ఆ ఊళ్ళో ఎన్నో ఏళ్ళుగా సేద్యం చేస్తున్నాడు కానీ పెద్దగా దిగుబడులు రావడం లేదు. పొలాల్లో సారం లేదు. భూములన్నీ కోతకు గురై వంకలు పడ్డాయి. కొన్ని పొలాలయితే సరిగా సాగు చేయక పిచ్చిమొక్కలు, ముళ్ళపొదలూ మొలిచాయి. కాసన్నకు రెండు బర్రెలు ఉన్నాయి. వానలు సరిగా కురవక, పంటలు పండక, పశువులకు మేత దొరకడం లేదు. మూగజీవాలను పెట్టుకొని వాటికి మేత నీళ్ళు సరిగా పెట్టక, వాటి పాపం మనకెందుకు అనుకొన్నారు. పాపం సంగతేమోకాని, గడ్డి దొరకక, వాటికి మేత పెట్టలేక నానా ఇబ్బందులు పడుతున్నాడు. కాబట్టి రెండూ అమ్మేయాలనుకొన్నాడు. కాసన్న భార్య ససేమిరా ఒప్పుకోకపోవడంతో పట్టుబట్టి ఒకదాన్ని అమ్మేశాడు. సగం భారమైనా తగ్గింది అనుకొన్నాడు.

అందరితోపాటు కాసన్న పొలం దున్ని పంట వేశాడు. పురుగులు, రోగాలు వాటితో పాటు సరైన సమయానికి వర్షం రాలేదు. ఎలాగోలా అన్నింటినీ ఎదుర్కొని ఆ మందులూ, ఈ మందులూ వేసి పంట కాపాడుకొన్నాడు కాసన్న. అప్పులయితే అయ్యాయి కానీ పంట దిగుబడి బాగానే వస్తుందన్నది కాసన్న ధైర్యం. తీరా పంట కోసే సమయంలో పట్టుకొన్నది వాన. పంట ఉన్నన్ని రోజులూ వాన కోసం ఎదురు చూసి చూసి అలసిపోయేవారు రైతులు కానీ వాన మాత్రం వచ్చేది కాదు. అప్పుడప్పుడు మబ్బులు పట్టినా అవి మెరిసే మబ్బులే కాని కురిసే మబ్బులు కాదు. అట్లాంటిది ఇప్పుడు పట్టుకొంది వాన, కురుస్తూనే ఉంది. ముసురు పట్టుకొని వారం రోజులైనా ఎండ కాయనేలేదు. కొంతమంది కోసిన పంట కల్లాల్లో వేశారు. మరికొంతమంది పంట కోయడానికి సిద్ధంగా ఉన్నారు. పంట కోసి కల్లాల్లో వేసిన పంట మొత్తం తడిసిపోయింది. గింజలన్నీ పాడయ్యాయి. గింజలతోపాటు గడ్డికూడా పోయింది. కోయాల్సిన పంట పొలంలోనే మొక్కలి వాలి కిందపడి పాడైపోయాయి.

పంట మీద ఎంతో ఆశలు పెట్టుకున్న కాసన్న దిగులుబడిపోయాడు. చేతికాడికొచ్చిన పంట నోటికాడికి రాకుండా పోయింది. పంటా పోయింది. పండిన గింజలూ పోయాయి. గింజలతో పాటు గడ్డి కూడా

పోయింది. ఉన్న ఒక బర్రెకూ మేత పోయింది. ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందో ఏమో!? బర్రులు అమ్ముదామంటే భార్య వినలేదు. ఇప్పుడు బర్రెకు ఏం మేత వేస్తావు? మనుషులకే దిక్కులేదు అని చిటపడలాడారు. ఉన్న ఈ బర్రెనూ అమ్మివేయడానికి భార్య ఒప్పుకోలేదు. ఏ ఆధారం లేనప్పుడు ఇదే ఆధారంగా ఉంటుంది అన్నది. నీ ఖర్మ నీ చేసేదేమీ లేక మౌనంగా ఉండిపోయాడు కాసన్న.

ఆకాల వర్షం తెచ్చిన తంటాలు అంతటితో ఆగిపోలేదు. మనుషులకే కాక పశువులకూ రోగాలు సోకాయి. ఉన్న ఒక బర్రె కూడా చచ్చిపోయింది. ఊళ్ళో చాలామంది బర్రెలు, ఇతర పశువులూ చనిపోయాయి.

**ఈ కథ చదివాక ఈ ప్రశ్నలకు సమాధానాలు ఆలోచించండి.**

1. కాసన్న పొలం ఎలా ఉంది? పొలంలో సారం ఎలా ఉంది?
2. పంట సాగు చేయడంలో కాసన్న ఎదుర్కొన్న ఇబ్బందులు ఏమిటి?
3. కాసన్న పశువులను ఎందుకు అమ్మేయాల్సి వచ్చింది?

**బ్రోచర్**

# కరువు అంటే ఏమిటి?

## *తాత్కాలికంగా వచ్చే నీటి కొరతను కరువు అంటారు*

**కరువు అంటే -**

ఎక్కువ వర్షపాతం కావచ్చు

తక్కువ వర్షపాతం కావచ్చు

అదునుకు/ సమయానికి వర్షం పడకపోవడం

వర్షానికి, వర్షానికీ మధ్య ఎడం ఎక్కువగా వుండటం

## కరువు రకాలు

కరువు మూడు రకాలుగా చెప్పుకోవచ్చు

**మెట్రోలాజికల్ డ్రవుట్** : సంవత్సరపు సరాసరి వర్షపాతం కన్నా తక్కువ వర్షపాతం రావడం. సరాసరి వర్షపాతంలో 75 శాతం మాత్రమే పడటాన్ని కరువు అని, 50 శాతం మాత్రమే పడటాన్ని తీవ్ర కరువు అని అంటారు.

**హైడ్రోలాజికల్ డ్రవుట్** : గుర్తించదగ్గ పరిమాణంలో భూగర్భ జలాలు, ఉపరితల జలాలు తగ్గటాన్ని హైడ్రోలాజికల్ డ్రవుట్ అంటారు. వర్షపాతం తక్కువా, ఎక్కువా కావచ్చు. వర్షపాతం తక్కువ ఉంటే భూగర్భ జలాలు నిండవు. ఉపరితల జలాశయాలు నిండవు. దీని తీవ్రత నేల స్వభావంపై కూడా ఆధారపడి ఉంటుంది. నేల యొక్క నీరు ఇంకేస్థోమతా, నిల్వ చేసే స్వభావాలపై ఆధారపడి ఉంటుంది.

**వ్యవసాయ డ్రవుట్** : వర్షపాతం, నేలలో తేమ తక్కువ ఉండటం వల్ల పంట దిగుబడులు 25 శాతం నుండి 50 శాతం తగ్గటం

బ్రోచర్

## కరువు ప్రభావం

### 1. వ్యవసాయంపై :

- పంట దిగుబడి తగ్గుతుంది
- ఆహార భద్రతకు ముప్పు
- మేత కొరత
- వ్యవసాయ కూలీలకు ఉపాధి ఉండదు

### 2. భూగర్భ జలాలపై:

- సాగునీటి కొరత
- తాగునీటి కొరత
- నీరు ఇంకిపోడం వల్ల భూమిలో విషపూరిత లవణాలు ఎక్కువగా పేరుకుపోయి, నీటితో పాటు అవిరిగా మారి భూ ఉపరితలంలో చేరతాయి
- చౌడు నేలలు ఏర్పడుతాయి

### 3. జీవాలు:

- మేత కొరత ఏర్పడుతుంది
- ఉత్పాదకత తగ్గిపోతుంది
- చనిపోతాయి
- మేత కోసంసహజ వనరులపై ఒత్తిడి పెరుగుతుంది
- పశువులు అమ్మడం
- వలసలు వెళ్ళడం, వలసలు వెళ్ళిన చోట సహజ వనరులపై ఒత్తిడి ఎక్కువ ఏర్పడుతుంది

## 4. సమాజంపై ప్రభావం:

- నీటి కొరత
- ఆహార భద్రత
- ధరలు పెరిగిపోవడం
- వ్యాపారం తగ్గిపోవడం (కొనేవాళ్ళు లేక)
- వలసలు పెరగడం
- కూలీల కొరత
- చిన్న పిల్లలు అనారోగ్యంతో చనిపోవడం
- తాగునీటి కాలుష్యం

## వాతావరణంలో జరిగే మార్పులు - కరువుకు గల సంబంధం

వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల కరువు వస్తుంది. వర్షాలు పడకపోవటం, ఒక్కోసారి విపరీతంగా పడటం, కావలసిన సమయంలో వర్షం పడకపోవడం వంటి పరిస్థితులు గత కొన్ని శతాబ్ధాలుగా ఎక్కువగా చూస్తున్నాం. ప్రతి 2-3 సంవత్సరాలకు ఒకసారి కరువు వస్తుంది. దీనికి ముఖ్య కారణం వాతావరణంలోఓ వస్తున్న మార్పులు రావడమే. వాతావరణంలో మార్పులు అంటే ఏమిటి? ఎందుకు?

భూమి ఉపరితల వాతావరణంలో దట్టంగా కమ్ముకుపోతున్న కార్బన్‌డయాక్సైడ్, క్లోరోఫ్లోర్ కార్బన్, మీథేన్ గ్యాస్, నీటి అవిరిలు అతి ఎక్కువ పరిమాణంలో చోటుచేసుకుంటున్నాయి. ఈ గ్యాసులను గ్రీన్‌హౌస్ గ్యాస్‌లని అంటారు.

గ్రీన్‌హౌస్ గ్యాస్‌లు వాతావరణంలో దట్టంగా పేరుకుపోయి, కావలసిన సూర్యకిరణాలు భూమిపై పడకుండా అపివేస్తాయి. దీనివల్ల భూమి ఉపరితలంపై ఉష్ణోగ్రత పెరుగుతుంది. దీనినే గ్లోబల్ వార్మింగ్ అంటారు. ప్రపంచ వాతావరణ సంస్థ అంచనా ప్రకారం 2010 నాటికి భూమి యొక్క ఉష్ణోగ్రత 0.1 నుండి 0.3 డిగ్రీల సెంటిగ్రేడ్, 2020 నాటికి 0.4 -2.0 డిగ్రీల సెంటిగ్రేడ్ పెరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా క్లోరోఫ్లోర్ కార్బన్ (సిఎఫ్‌సి) వాతావరణంలో విడుదలై, భూమి

చుట్టూ రక్షణ కవచంలా ఉండే ఓజోన్ పొరలు నాశనం చేస్తుంది. ఈ ఓజోన్ పొరలో రంధ్రాలు ఏర్పడుతున్నాయి. వీటిద్వారా సూర్యుని నుండి వచ్చే హానికరమైన అతినీలలోహిత కిరణాలు భూమిపై పడటం వల్ల భూమి ఉపరితలంపై ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఈ అతినీలలోహిత కిరణాలు మనుషులలో క్యానర్సర్‌కు కూడా కారకాలు అవుతున్నాయి. ఈ గ్రీన్‌హౌస్ గ్యాస్‌ల వల్ల కలిగే దుష్పరిణామాలను గ్రీన్‌హౌస్ ఎఫెక్టు అంటారు.

**గ్రీన్‌హౌస్ గ్యాస్‌లు ఎలా విడుదల అవుతాయి:**

మారుతున్న జీవన విధానాలు, పారిశ్రామికీకరణం దీనికి ముఖ్య కారణాలు.

చెట్లు నరకడం, చెట్లను, పంటల అవశేషాలను కాల్చినపుడు, జీవ అవశేషాలను కాల్చినపుడు కార్బన్ డయాక్సైడ్ పెరుగుతుంది. వాహనాల నుండి వచ్చే పొగలో క్లోర్‌ఫ్లోరో కార్బన్ ఉంటుంది. వరి పొలాలలో నీరు నిల్వ ఉండటం వల్ల సేంద్రియ పదార్థం కుళ్ళుతున్నప్పుడు మీథేన్ గ్యాస్ వాతావరణంలోకి విడుదల అవుతుంది. అధిక మొత్తంలో రసాయన ఎరువులను ప్రత్యేకించి యూరియాను పొలాలలో వేసినపుడు, నీటి నుండి నైట్రస్ ఆక్సైడ్ విడుదల అవుతుంది. ఈ గ్యాస్‌లే గ్రీన్‌హౌస్ ఎఫెక్టుకు కారకాలు అవుతున్నాయి.

వాతావరణంలో జరిగే మార్పులపై పరిశోధనలు జరపడానికి ఇంటర్ గవర్నమెంట్ ప్యానల్ ఆన్ క్లయిమేట్ చేంజ్ (ఐపిసిసి)ను ఏర్పాటు చేశారు. ఈ సంస్థ పరిశోధనలో తేల్చింది ఏమిటంటే, రాబోయే కాలంలో వర్షపాతంలో అనుకూలమైన మార్పులు వస్తాయి. వైపరీత్యాలు వస్తూనే ఉంటాయి. కరువు ప్రతి 2-3 సంవత్సరాలకు ఒకసారి వస్తూనే ఉంటుంది. వాతావరణంలో అనుకూలమైన మార్పులు ఎక్కువ స్థాయిలోనే ఇప్పటికే చోటుచేసుకున్నాయి.

వాతావరణంలో మార్పు ప్రభావం అభివృద్ధి చెందుతున్న దేశాలపై ఎక్కువగా ఉంటుంది. ఎందువల్ల అంటే ఈ దేశాల ఆర్థిక విధానం ముఖ్యంగా వ్యవసాయం, పశుపోషణపై ఆధారపడి ఉంది. ఈ రెండు వ్యవస్థలు వాతావరణంలో మార్పులు ఎక్కువ ప్రభావితం అవుతాయి.

**వాతావరణంలో మార్పు వల్ల కలిగే దుష్పరిణామాలు:**

- భూతల ఉష్ణోగ్రత పెరగటం వల్ల కింది దుష్పరిణామాలు కలుగుతాయి.

## బ్రోచర్

- ఉత్తర, దక్షిణ ధృవాలలో ఉన్న మంచు కరగటం వల్ల సముద్రంలో నీటిమట్టం పెరుగుతుంది. ఇది వరదలకు దారితీస్తుంది.
- వర్షపాతంలో తేడాలు వస్తాయి (కరువు వస్తుంది)
- వేడి గాలులు వీచడం, బలమైన గాలులు వీచడం
- ఇసుక తుఫానులు

ఇప్పటికే వాతావరణంలో ప్రతికూలమైన మార్పులు జరిగిపోయాయి. ఈ ప్రభావాలను మనం చూస్తున్నాం.. కరువు ఎక్కువగా వస్తుంది. ఇలాగే వస్తూ ఉంటుందని నిర్ధారించుకొని, కరువును తట్టుకునే విధానాలను వెతకాలి. కరువు వచ్చినపుడు పూర్తిగా నష్టపోకుండా, కరువు ఎదుర్కొవడానికి ఒక కవచాన్ని ఏర్పాటు చేసుకోవాలి. దీని సమాధానం గ్లోబల్ వార్మింగ్‌ను ఆపడమే కాకుండా కరువును తట్టుకొని నిలబడగలిగే ఉత్పత్తి వ్యవస్థలను ఏర్పాటు చేసుకొని, జీవనోపాధులను అనుసరించుకోవాలి. ప్రతి కుటుంబం కరువును తట్టుకొని నిలబడగలిగే విధంగా తయారు చేసుకోవాలి. మొత్తం గ్రామమే కరువును ఎదుర్కొని నిలబడగలుగుతుంది.

కరువుకు సమాయత్తం కావడమంటే, కరువు వచ్చినపుడు చర్యలు తీసుకోవడమే కాకుండా ఎప్పుడూ అంటే మంచి వర్షాలు వచ్చిన సందర్భంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. అట్లా అయితేనే కరువు సమయంలో కొంతవరకు నిలదొక్కుకోగలుగుతాయి. ప్రస్తుతం ఉన్న ఉత్పత్తి వ్యవస్థలను మార్చుకోవడం, అంటే తక్కువ నీటిలో మంచి దిగుబడులను ఇచ్చే పంటలను ప్రోత్సహించడం, వార్షిక పంటల కంటే బహుళ వార్షిక చెట్లు నీటి ఎద్దడిని తట్టుకొంటాయి. వ్యవసాయ పంటలతో పాటు బయోమాస్‌ను ఇచ్చే చెట్లను (ఎరువాకు చెట్లు, పండ్ల చెట్లు, మేత చెట్లు, కలపనిచ్చే చెట్లు) విధిగా పొలం చుట్టూ గట్లపై నాటాలి. ఇవి రైతుకు కరువు కాలంలో ఆసరాగా ఉంటాయి. వర్షాలపై వరి పండించడం తప్పనిసరి అయినప్పుడు బోర్ల కింద శ్రీవరిని ప్రోత్సహించాలి. వర్షాలపై కాకుండా భూగర్భ జలాలపై ఆధారపడి పండించడం వల్ల మెట్ట వ్యవసాయంలో ఉండే తక్కువ ఉత్పాదకతను కొంతవరకైనా అధిగమించవచ్చు.

జీవనోపాధులలో మార్పులు తీసుకొని రావాలి. కరువు సమయంలో కూడా ఆహార భద్రత, కనీస ఆదాయం వచ్చేటట్లు చేసుకోవాలి. వ్యవసాయంపైనే ఆధారపడకుండా పశుపోషణ (మేకలు, గొర్రెలు, పాడి పశువులు, కోళ్ళు, చేపల పెంపకం మొదలైనవి) విధిగా చేపట్టాలి. పశుపోషణపై

కరువు ప్రభావం వ్యవసాయంతో పోలిస్తే తక్కువగా ఉంటుంది. కరువు వల్ల వ్యవసాయం దెబ్బతిన్నా, ఇతర జీవనోపాధి అవకాశాల వల్ల కొంతైనా ఆదాయం రావడం వల్ల కుటుంబం నిలబడగలుగుతుంది. కరువు సమయంలో వచ్చే మేత సమస్యను అధిగమించడానికి మేత బ్యాంకులు, మేత సంఘాలను పెట్టడం ద్వారా కొంత సమస్య పరిష్కారమవుతుంది. ఇటువంటి కొన్ని ఉదాహరణలు చెప్పిన పరిష్కారాలను దృష్టిలో ఉంచుకొని కరువుకు సమాయత్తం కావాలి.

ఈ ఉద్దేశంతోనే ఈ కరువు కవచం కార్యక్రమం రూపుదిద్దుకుంది. ప్రపంచబ్యాంకు గతంలో జరిపిన ఒక పరిశోధనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కరువు ప్రాంతంగానూ, మహబూబ్‌నగర్, అనంతపురం మరికొన్ని జిల్లాలను తరచూ కరువు వచ్చే జిల్లాలుగానూ గుర్తించింది. మహబూబ్‌నగర్, అనంతపురం జిల్లాలను కరువును ఎదుర్కొని నిలబడగలిగే జిల్లాలుగా తయారు చేయడానికి కరువు కవచం కార్యక్రమాన్ని పైలట్ ప్రాతిపదికమీద రూపొందించింది. కరువును తట్టుకొని నిలబడగలిగే మార్గాలను వెతకటమే కరువు కవచం యొక్క ముఖ్య ఉద్దేశం.

**సెషన్ - 4**

**అంశం:**

జీవనోపాధి వనరులను కాపాడుకోవడం, నీటినిల్వ, భూసారం మెరుగుపరచుకోవడం ద్వారా కరువు ప్రభావాలను తట్టుకోవడం

**వ్యవధి:**

90 నిమిషాలు

**శిక్షణా మెటీరియల్:**

4 కేస్‌స్టడీలు - రెండవ భాగం

బతికేదెలా?

ఎండబెట్టలో?

వానొస్తే ఒక తంటా, రాకుంటే ఒక తంటా

కాసన్న - బీసన్న

**ఉద్దేశం:**

- ఈ సెషన్ ముగిసిన తరువాత అభ్యాసకులు ఈ విషయాలు వివరిచగలుగుతారు
- వర్షపాతంలో వచ్చే హెచ్చుతగ్గులు, వ్యత్యాసాలను తట్టుకోవడానికి పాటించాల్సిన పద్ధతులు
- వర్షాధార భూముల్లో పాటించాల్సిన పంట సాగు విధానాలు
- వాటర్‌షెడ్ అభివృద్ధి, ఉపాధి హామీ పథకాల్లో చేపట్టే పనులను భూసార సంరక్షణ, నీటి సంరక్షణ చేయడానికి అనుగుణంగా మార్చుకోవడం
- మొక్కకు సారం, తేమ అందివ్వడం ద్వారా పంటను కాపాడుకోనే మార్గాలు

**పద్ధతి:**

కేస్‌స్టడీ విశ్లేషణ ద్వారా వర్షాధార భూములతో వాతావరణంలో మార్పుల ప్రభావాలను వివరించడం

**పద్ధతి వివరణ:**

**స్టెప్ 1**: 3వ సెషన్‌లో ఉన్న గ్రూపులనే ఈ సెషన్‌లోనూ కొనసాగించాలి. ఇంతకుముందు సెషన్‌లో చర్చించిన కేస్‌స్టడీ రెండవ భాగం చర్చించాలి

**స్టెప్ 2**: చిన్న గ్రూపుల్లో చర్చించిన తరువాత ప్రజంటేషన్ చేయాలి. ప్రతి గ్రూపు ప్రజంటేషన్ చివరలో

**స్టెప్3**: ప్రతి కేస్‌స్టడీ ఒక్కోరకమైన పరిస్థితిని చర్చించినది కావున దాని ప్రభావం పంటల మీద పడకుండా ఏ రకంగా కాపాడుకోగలిగారో గుర్తించాలి

**స్టెప్ 4** : ఈ సెషన్ ద్వారా తెలిసే ముఖ్యమైన విషయం – పంట దిగుబడిని ప్రభావితం చేసే అంశాలు, వాటిని తట్టుకునే మార్గాలు, పాటించాల్సిన పద్ధతులు. వీటిని వివరించి సెషన్ ముగించాలి.

## శిక్షణా విషయాలు

- పంట దిగుబడిని ప్రభావితంచేసే అంశాలు: వర్షం కురవడంలో ఉన్న వ్యత్యాసాలు, పొలంలో సారం లేకపోవడం, పంటకు భూసారం సరిగా అందకపోవడం, నేలకు/మట్టికి తేమను పట్టి ఉంచే గుణం లేకపోవడం
- కరువు నివారణ, కరువు నుండి తాత్కాలికంగా ఉపశమనం పొందటం, కరువును ఎదుర్కొవడం మధ్య ఉన్న తేడాలు
- వాతావరణంలో వస్తున్న మార్పులను, వర్షం కురవడంలోనూ వస్తున్న మార్పులను తట్టుకోవడానికి పంటల సాగు విధానాల్లో పాటించాల్సిన పద్ధతులు
- తిండిగింజలు, పశువులకు మేతనిచ్చే పంటలు, మొక్కలు
- వాతావరణంలో వస్తున్న మార్పులను తట్టుకునే విధంగా నేలను తయారు చేయడం, సేంద్రియ ఎరువులను పొలంలోనే తయారు చేయడం
- వాతావరణంలోనూ, వర్షం కురవడంలోనూ వస్తున్న మార్పులను తట్టుకునే విధంగా వర్షాధార భూములను తయారు చేయడానికి చేపట్టాల్సిన వివిధ పద్ధతులు, పంట సాగు విధానాలు

కరువు ఈ సంవత్సరం రాదు అని చెప్పలేం. కాబట్టి కరువు వస్తుందని, ఆ వచ్చే కరువును ఎదుర్కొవడానికి సిద్ధం కావడం ఒక్కటే మార్గం ఉన్న జీవనోపాధి వనరులను కాపాడుకొంటూనే ఇతర అవకాశాలను వెతకాలి. పంటలు బాగా పండాలంటే పొలంలో బలం ఉండాలి. పొలంలో బలం రావాలంటే మంచి ఎరువు వేయాలి. మంచి ఎరువు అంటే రసాయనిక ఎరువులు కాదు. పశువుల పేడ, ఆకులు, చెత్త కుళ్ళితే వచ్చే సేంద్రియ కంపోస్టు ఎరువు. కాబట్టి పొలానికి బలాన్నిచ్చే ఎరువు కావాలంటే పశువులు ఉండాలి. పశువులకు మేత కావాలి, మేత దొరికేలా పంటలు వేయాలి. మేతనిచ్చే చెట్లు కూడా పెంచాలి.

- పొలం గట్లపై చెట్లు – మేతనిచ్చేవి, ఎరువు నిచ్చేవి, కలప నిచ్చేవి, పళ్ళనిచ్చేవి. ఇంకా తినడానికి తిండిగింజలు కూడా పంటల నుండే రావాలి.

వర్షాధార భూములలో పంటలు బాగా పండాలంటే అవి వర్షం కురవడంలో వస్తున్న వ్యత్యాసాలను తట్టుకోగలగాలి. అందుకు అనుగుణంగా ఈ చెల్క భూములను తయారు చేయాలంటే రకరకాల పనులు చేయాలి. పనులంటే కేవలం వాలుకట్టలు, రాతికట్టలు, చెక్‌డ్యాంలు మాత్రమే కాదు. భూసారం పెంచే పనులు, భూసారం నిలిపే పనులు, భూసారాన్ని పంటకు అందించే పనులు, భూమిలో తేమ శాతాన్ని పెంచే పనులు, తేమ తొందరగా అవిరికాకుండా ఎక్కువకాలం/ ఎక్కువసేపు నిలిచే పనులు అన్న విషయం అందరూ ఒప్పుకోగలిగితే ఈ సెషను ఉద్దేశం నెరవేరినట్లు.

## ఇవ్వాల్సిన రీడింగ్ మెటీరియల్

## ఫెసిలిటేటరుకు సూచనలు:

- కేస్‌స్టడీలోని రెండవ భాగం ఇవ్వాలి.
- కరువును ఎదుర్కొవడానికి సమాయత్తం చేసే కార్యక్రమాలు చర్చించాలి
- కరువు ఖచ్చితంగా వస్తుంది కాబట్టి కరువు కాలంలో జీవనోపాధి వనరులను ఎలా కాపాడుకోవాలో అభ్యాసకులు ఆలోచిస్తారు
- అస్తవ్యస్తంగా వర్షం వచ్చినప్పటికీ పంట దెబ్బతినకుండా కాపాడుకోవాలంటే పంట సాగు విధానాల్లో ఎలాంటి మార్పులు అవసరమో అభ్యాసకులచే ఆలోచింప చేయాలి
- పంట దిగుబడి కేవలం వర్షం మీద మాత్రమే ఆధారపడదు. భూమిలో సారం, మట్టిలో బలం తదితర అంశాలు కూడా చాలా ముఖ్యమైనవి. అనే విషయం అభ్యాసకులకు అవగాహన కలగాలి
- వాటర్‌షెడ్ అభివృద్ధి పథకంలో భాగంగా చేపట్టే పనులు చేయకపోవడంతో భూసారం కొట్టుకొనిపోయింది, కాబట్టి పంట పండలేదు అనే నిర్ణయానికి అభ్యాసకులు వస్తారు. కానీ ఇదొక్కటే మార్గం కాదనే విషయం ఈ సెషన్ ద్వారా తెలుసుకోగలుగుతారు
- వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల వర్షాధార భూముల్లో ఉన్న సమస్యలను, కరువు ప్రభావాలను ఎదుర్కొవడానికి ఎలాంటి పనులు, ప్రయత్నాలు చేపట్టవచ్చో వివరించి ఈ సెషన్‌ను ముగించాలి.

**ఫెసిలిటేటరు తీసుకోవలసిన జాగ్రత్తలు:**

- గ్రూపులు చర్చించినప్పుడు ప్రతి గ్రూపుకు ఒక ఫెసిలిటేటరు ఉండాలి. చిన్నగ్రూపుల్లో చర్చ సరైన మార్గంలో జరిగేలా జాగ్రత్త వహించాలి
- అందరూ చర్చలో పాల్గొనేలా ప్రోత్సహించాలి
- సమయం వృధాకాకుండా చూసుకోవాలి. చిన్నగ్రూపుల్లో చర్చించడానికి 30నిమిషాలు, ప్రజంటేషన్లు, ప్రజంటేషన్ మీద చర్చించడానికి 60 నిమిషాలు.

# బతికేదెలా ???!!!!

అదే ఊళ్ళో ఎల్లయ్య ఇంటి పక్కనే బాలయ్య నరసమ్మ కుటుంబం ఉంది. అందరికీ కరువు ప్రభావం బాగానే పడినా బాలయ్య కుటుంబం మాత్రం నిలదొక్కుకుంటోంది. ఎంత కరువు వచ్చినా ఎంతో కొంత పంట గ్యారంటీగా పండుతోంది. నాలుగైదు రకాల పంటలు వేస్తారు. ఏదో ఒక పంట నుండి మంచి దిగుబడి, గింజలు, గడ్డి, డబ్బుకు డబ్బూ అందుతోంది. నాలుగు బర్రెలు, ఎనిమిది మేకలు, చిన్నవీ పెద్దవీ కలిపి పదాల్నుగు గొర్రెలు అన్నింటినీ బాగానే పోషిస్తున్నారు. నరసమ్మ పశువులు పెంచి, పోషించి, కరువు వచ్చినా తట్టుకొంటున్న విధానాన్ని చూసింది తిమ్మమ్మ. అందుకే తిమ్మమ్మ కూడా బర్రెలు కొన్నది. బాలయ్య పొలంలో వర్షం కొద్దిగానే కురిసినా తేమ చాలా రోజులు ఉంటుంది. మళ్ళీ వర్షం రావడం కొద్దిగా ఆలస్యమైనా తేమ ఉంటుంది. వర్షానికి వర్షానికి ఎడం ఎక్కువగా ఉన్నా పంట ఎండటం లేదు. పురుగులు, రోగాలు వస్తుంటాయి. కానీ వాటిని చంపడానికి చీటికి మాటికీ రసాయన మందులు వాడరు. ఏవేవో కషాయాలు వాళ్ళే తయారు చేసుకొని వాడతారు. ఎరువులు కూడా అంతే. పొలంలోనే తయారు చేసుకుంటారు. నరసమ్మ కూడా ఇంటి దగ్గరే ఎరువు తయారు చేస్తుంది. పశువులు దండిగా ఉన్నాయని కేవలం పేడ మాత్రమే ఎరువుగా వాడారు. పశువుల పేడ, చెత్త, చెరువు మట్టి, చెట్ల ఆకులు అన్నీ వేసి తయారు చేస్తారు. అదే ఎరువు పొలానికి వేస్తారు. ఎరువుల ఖర్చు, పురుగుల మందుల ఖర్చు రెండూ తగ్గుతాయి.

డబ్బులిచ్చే పంట మాత్రమే కాదు. తిండిగింజలు, పశువుల మేత కూడా పొలం నుండే వస్తున్నాయి. వర్షాలు తక్కువ కురిసినా ఏదో ఒక పంట పండుతోంది. నాలుగు రకాల పంటలు వేస్తాను. ఒక్కో పంట కాలం ఒక్కోటి. ఒకటి తక్కువ రోజులకే పంట కొస్తు, ఒకటి వానా కాలం మధ్యలో, మరొకటి వానాకాలం చివరలో కోత కొస్తుంది. కొన్ని పంటలు గడ్డినిస్తాయి. కొన్నేమో తిండిగంజలనిస్తాయి. కొన్ని రెండూ ఇస్తాయి. అమ్ముకొంటే అన్నిటినుండీ డబ్బు లొస్తాయి. పంట పండకపోయినా కనీసం గడ్డి చేతికొచ్చినా పశువులు పోషించుకుంటే మన కుటుంబాన్ని అవే పోషిస్తాయి అంటాడు బాలయ్య.

బాలయ్య పొలంలో నీరు కూడా కింది పొలాల వైపు వేగంగా వెళ్ళవు. మట్టికట్టలు ఉండటంతో పొలంలో వేసిన ఎరువు బయటికి పోదు, పొలంలో గట్టు ఉన్న చోట పంట కూడా ఆరోగ్యంగా పెరగటంతోపాటు, దిగుబడి కూడా బాగా వస్తోంది. పొలంలోనే రెండు నీటి కుంటలు తవ్వారు. బాగా

వర్షం వచ్చినప్పుడు ఆ నీటికుంటలలో నీరు చేరుతుంది. మొక్కలకు నీరు పోయటానికి, పశువులకు నీరు తాపడానికి ఈ గుంతలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. పొలం గట్ల మీదా రకరకాల చెట్లు పెంచుతున్నాడు. కొన్ని పశువులకు మేతనిస్తాయి. కొన్ని చెట్ల ఆకులు ఎరువు గుంతలో వేస్తే మంచి ఎరువు తయారు అవుతుంది. పొలంలో పని చేయడానికి వచ్చే కూలీలు కూడా అలిసిపోతే చెట్ల నీడ ఉండటంతో సంతోషంగా వస్తారు. చెట్ల నీడ పంట మీద పడకుండా తూర్పు నుండి పడమరకు నాటారు. పంట కోసిన తరువాత, ఎండాకాలంలో కూడా పశువులు మేపడానికి తమ పొలానికే వస్తాడు. ఎందుకంటే బర్రెలకే కాదు గొర్రెలకు, మేకలకు కూడా మేత దొరకుతుంది. ఒకసారి పొలాన్నీ చూసినట్లవుతుంది. పాడైపోయిన మట్టికట్టలను సరిచేసుకొంటారు. మొక్కలకు సరంక్షించుకొంటారు. మా పొలమే మాకు బలం అంటారు బాలయ్య, నరసమ్మ.

**ఈ కథ చదివాక ఈ ప్రశ్నలకు సమాధానాలు ఆలోచించండి.**

1. బాలయ్య ఏయే పంటలు వేశాడు ఎందుకు?
2. వర్షం తక్కువగా కురిసినా పొలం నుండి నష్టం రాలేదు ఎందుకు?
3. కరవొచ్చినా బాలయ్య పశువులకు గడ్డి దొరకుతుంది ఎందుకు?
4. బాలయ్య పొలంలో తేమ, భూమిలో సారం బాగా ఉంది ఎందుకు?
5. మీరే ఎల్లయ్య అయితే ఈ కథ చదివాక ఏయే పంటలు వేస్తారు? పొలంలో ఏయే పనులు చేసుకుంటారు?

కేస్‌స్టడీ మెటీరియల్

# ఎండబెట్టలో . . . !!!

ఊరందరిదీ ఇదే పరిస్థితి. కానీ అదే ఊళ్ళో ఉన్న కొండయ్య అంతగా నష్టపోలేదు. అతడికున్నదీ మూడెకరాల మెట్ట పొలమే. ఇది కూడా పూర్తిగా వర్షాధారమే. తనకు రెండు బర్రెలు, ఆరు గొర్రెలు కలవు. వేసవిలోనే మూడెకరాలూ దుక్కిచేసి పెట్టాడు. పోయిన సంవత్సరం పండిన పంట నుండి ఉన్నంతలో కాసింత నాణ్యమైన వేరుశెనగ కాయలను విత్తనం కోసం తీసిపెట్టాడు. కాయలు ఒలిచి విత్తనం తయారు చేసి ఉంచుకొన్నాడు. పొలంలో ఉన్న ముళ్ళపొదలను తొలగించుకున్నాడు. పొలంలో ప్రభుత్వం సహాయంతో రాళ్ళను ఏరి గట్ల మీద వాలుకు అడ్డంగా దున్నాడు. కొండయ్య పొలం కూడా బండయ్య పొలంలాగానే వారుగా ఉంటుంది. వర్షం ధాటికి కొట్టుకొచ్చిన మట్టి గట్లమీద వేసిన రాతికట్టల మీదే పేరుకొంది.

వర్షం వచ్చిన వెంటనే విత్తనాలు వేశాడు కొండన్న. కాని వేరుశెనగ ఒక్కటే వేస్తే సరిపోదు. ఉన్న కొద్దిపాటి జీవనాధారం ఆ పొలమే కాబట్టి ఉలవలు, అలసందలు (బెబ్బర్లు), కందులు, అనుములు, పెసలు కూడా వేశారు. అలసందతో పాటు జొన్నలూ వేశారు, జొన్న పొలం చుట్టూనే కాకుండా మధ్య మధ్యలో కూడా వేశారు. కొండయ్య భార్య రమణమ్మదే ఈ చొరవ. ఎందుకంటే వంటకు తిండిగింజలతో పాటు, పశువులకు గడ్డి కూడా కావాలి కదా?! ఇంతవరకు బాగానే ఉంది. ఊళ్ళో ఎందరిలాగే వీళ్ళకు ఈసారి వర్షాలు తక్కువే పడ్డాయి. కానీ భూమిలో తేమ ఉండటంతో పంట ఎండిపోలేదు. విత్తనాలు వేసినప్పటి నుండి బర్రెలను రమణమ్మ పొలం వద్దకే తోలుకొనిపోయేది. పొలం గట్లమీద పెంచుతున్న మేత చెట్ల కొమ్మలను విరిచి పశువులకు మేతగా వేసేది. గట్ల మీద చెట్లు ఉన్నా చెట్ల నీడ చెట్లమీదనే పడేది కానీ పంటమీద పడేది కాదు. రెండు మూడుసార్లు వర్షం వారం రోజులు ఆలస్యంగా కురిసినా పంట ఎండిపోలేదు. ఎండకు తట్టుకోగలిగింది. ఊళ్ళో చాలామందికి పంట మొత్తం పోయినా కొండయ్యకు సగం పంటైనా చేతికి వచ్చింది. వేరుశెనగ మొక్కలు కూడా బాగా పెరగడంతో పశువుల గడ్డి కూడా దొరికింది.

వేరుశెనగ పంట తీసిన తరువాత కూడా కొండయ్య, రమణమ్మ పొలానికి వచ్చేవారు. బర్రెలను, గొర్రెలను తోలుకొని మేతకోసం పొలానికి వచ్చేవారు. వేరుశెనగ పంట కంటే ముందే పెసలు, అలసందలు వచ్చాయి. వేరుశెనగ పంట తీసిన తరువాత అనుములు, కందులు, జొన్న పంట ఉంది కదా. వేరుశెనగ

మాత్రమే సగం పంట. మిగిలిన పంటలన్నీ పూర్తిగా పండాయి. దాదాపు ఆరు నెలల దాకా పశువులతో రోజూ పొలానికి వచ్చేవారు. పశువులకు మేత, తిండిగింజలు, వేరుశెనగ బాగా పండటంతో ఊళ్ళో మిగిలిన రైతులందరూ కొండయ్య, రమణమ్మ పాటించిన పద్ధతులు బాగా ఉన్నాయని మెచ్చుకొన్నారు.

**ఈ కథ చదివాక ఈ ప్రశ్నలకు సమాధానాలు ఆలోచించండి.**

1. కొండయ్యకు కరువు రాలేదా? వివరించండి?
2. కొండయ్య భూమిలో ఏయే పనులు చేసుకొన్నాడు?
3. కొండయ్య ఎలాంటి పద్దతులు పాటించాడు?
4. మీరే బండయ్య అయితే, వచ్చే సంవత్సరం కూడా వాన ఇలాగే కురిస్తే ఏయే పంటలు వేస్తారు? పొలంలోఏయే పద్ధతులు పాటిస్తారు?

# వానొస్తే ఒక తంటా, రాకుంటే ఒక తంటా

సూరన్న పొలానికి కొద్దిదూరంలోనే ఈరన్న పొలం ఉంది. కానీ ఈరన్నకు కంది పంట మంచి దిగుబడి ఇచ్చింది. కందితో పాటు ఇతర పంటలు కూడా ఇదే పొలంలో పండించాడు. పశువులకు మేత దొరికింది. సూరన్నకు పశువులు ఉన్నా వాటి మేత గురించి ఆలోచించలేదు. కరువులో అదుకునే పశువులకు మేత దొరకలేదు. తినడానికి తిండిగింజలు రాలేదు. డబ్బు పంట రాలేదు. ఈ కష్టాల నుండి గట్టేక్కే మార్గం ఈరన్నతోనే అడిగి తెలుసుకొందామని అనుకొన్నాడు.

ఈరన్నకు నాలుగు ఎకరాల పొలం ఉంది. అంతా వర్షాధారమే. ప్రభుత్వ పథకంలో మట్టికట్టలు వేసుకున్నాడు. దగ్గరుండి వాలుకు అడ్డంగా వచ్చేలా వేయించుకున్నాడు. వర్షంబాగా కురిసినప్పుడు నీటిని నిలబెట్టుకోవడానికి రెండు ఫారంపాండులు తవ్వించుకున్నాడు. మొదట్లో ఫారంపాండులు తవ్వడానికి ఈరన్న ఒప్పుకోలేదు. పొలంలో గుంతలు ఎరువునూ వేశాడు. కందితో పాటు కంది కంటే ముందే కోతకొచ్చే పెసలు, అలసందలు (బెబ్బర్లు), మినుములు వేశాడు. ఉలవలు వేసి 40 రోజులు అవ్వగానే పొలంలోనే దున్నేశాడు. మధ్యసాళ్ళల్లో, పొలం చుట్టూ జొన్న కూడా వేశాడు. కంది కంటే ముందే బెబ్బర్లు, మినుములు, పెసలు పండాయి. దిగుబడి కూడా బాగానే వచ్చింది.

ఈరన్న పొలంలోనూ పెద్ద వర్షమే వచ్చింది. కానీ మట్టికట్టలు తెగిపోలేదు. ఫారంపాండులు రెండూ పూర్తిగా నిండాయి. సూరన్న పొలానికి వచ్చినట్లే ఈరన్న పొలానికి పురుగులు, రోగాల బెడద తప్పలేదు. కానీ కందితోపాటు మిగిలిన పంటలూ ఉండటంతో పురుగులు అన్ని పంటల మీదా కొన్ని కొన్ని పడ్డాయి. రోగాలూ అంతే. ఏ పంటా పట్టణం నుండి తెచ్చిన మందుల డబ్బా కాదు. తనే తయారు చేసుకున్నకషాయాలు. ఆ కషాయాలను కలుపుకోవడానికి కొంతవరకు కంది పంట దిగుబడి తగ్గింది. ఆశించినంత రాకున్నా మంచి దిగుబడే. కందిలో దిగుబడి తగ్గినా ఇతర పంటలు ఆదుకొన్నాయి. జొన్న చొప్పతోపాటు, జొన్నలు పండాయి. వర్షాకాలం మొత్తం పశువులకు మేత పొలంలోనే దొరికింది. గట్లమీది మేతచెట్లు కూడా ఉపయోగపడ్డాయి.

తిండిగింజలు పండాయి. పప్పు గింజలూ పండాయి. పశువులకు మేతా దొరికింది. చేతికి డబ్బులూ వచ్చాయి. నాలుగు ఎకరాల్లోనే నాలుగు రకాల పంటలు వేయడంలో నాలుగు రకాల లాభాలు వచ్చాయి.

**ఈ కథ చదివాక ఈ ప్రశ్నలకు సమాధానాలు ఆలోచించండి.**

1. ఈరన్న పొలంలో ఏయే పనులు జరిగాయి?
2. కంది పంట నష్టపోయినా, ఈరన్నకు పూర్తి నష్టం జరగలేదు, ఎందుకు?
3. వర్షాన్ని తకు అనుకూలంగా ఈరన్న ఎలా మలచుకొన్నాడు?
4. వచ్చే ఏడాది సూరన్న పొలంలో పంటలు బాగా పండాలంటే, అధిక వర్షం పడినా పంటలు కాపాడుకోవాలంటే మీరే సూరన్న అయితే ఏమి చేస్తారు?

కేస్‌స్టడీ మెటీరియల్

# కాసన్న - బీసన్న

పాతపల్లె పక్కనే కొత్తూరు. కొత్తూరులో కూడా పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షం పట్టుకొంది. కొత్తూరులోనే బీసన్న ఒక నిరుపేద రైతు. అతడికి రెండు ఎకరాల పొలంఉంది. పొతపల్లె కొత్తూరు పక్కపక్కనే ఉండటంతో రైతుల పొలాలు కూడా పక్కపక్కనే ఉన్నాయి. కాసన్న పొలం బీసన్న పొలం అదీ వర్షాధారమే. కానీ బీసన్న ఒకటే రకమైన పంట ఎప్పుడూ వేయలేదు. ఇంటికి తిండిగింజలు, పశువులకు మేత, చేతికి డబ్బులు అన్నీ పంట ద్వారానే వచ్చేలా పంటలు వేస్తాడు. రకరకాల పంటలు వేయడం ఒక్కటే కాదు. అవన్నీ ఒకే సమయంలో కోతకు రావు. అందువల్ల ఒకేసారి కూలీలు పెద్దమొత్తంలో అవసరం రారు. ఈ ఏడు కాసన్నలాగే బీసన్న కూడా పంట నష్టపోయాడు. కానీ ఒకరకమైన పంటే నష్టపోయాడు. మిగిలిన పంటలు ఎప్పుడో చేతికి రావడంతో తిండిగింజలకు లోటు లేదు. పశువులకు గడ్డి కూడా దొరికింది. డబ్బులిచ్చే పంట మాత్రమే నష్టమైంది.

బీసన్నకు పొలంలో పాటు రెండు బర్రెలు, రెండు దూడలు, పన్నెండు గొర్రెలూ ఉన్నాయి. పశువుల మేత కోసం పొలంలో గట్లమీద మేత చెట్లు పెట్టుకొన్నారు. ఒక ఫారంపాండు కూడా ఉంది. కురిసిన వర్షానికి ఫారంపాండు నిండా నీళ్ళు నిండాయి. పశువులకు మేత లేనప్పుడు మేత చెట్ల కొమ్మలు విరిచి పెడతారు. ఆకాల వర్షాలకు కొత్తూరులోనూ పశువులకు రోగాలు పెరిగాయి. కానీ ఆ ఊళ్ళో రోగాలు రాకుండా పశువులకు టీకాలు వేయించారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో,రోగ లక్షణాలను ఎలా గుర్తుపట్టాలో వారికి తెలుసు. పశువులు మేపేవారు అందరూ ఒకరికి తెలిసిన విషయాలు మరొకరితో పంచుకొంటారు. కలిసికట్టుగా నిర్ణయాలు తీసుకుంటారు. వర్షాకాలం దాటిపోయినా పొలాల్లో తవ్విన నీటికుంటలలో నీరు పశువులకు ఉపయోగపడుతున్నాయి. బీసన్న పొలంలో తేమ కూడా చాలా రోజులు ఉంటుంది. సారం కూడా ఉంటుంది. కొన్ని భూమి నుండి సత్తువ తీసుకుంటే కొన్ని భూమికి బలాన్నిచ్చే పంటలు వేస్తాడు బీసయ్య. అకాల వర్షమే అయినా కురిసిన వర్షంతో గట్లమీదా, బీడు భూముల్లో గడ్డి మొలిచింది. పశువులకు మేత దొరికింది. కాసన్నకు భారం కనిపించినా పశువులే బీసన్నకు జీవనాధారం. పాలద్వారా చేతికి డబ్బులొస్తాయి. పేడ నుండి తయారు చేసిన ఎరువు ద్వారా చేతికి డబ్బులు రావడంతోపాటు తన పొలం సారవంతంగా తయారవుతుంది.

**ఈ కథ చదివాక ఈ ప్రశ్నలకు సమాధానాలు ఆలోచించండి**

1. బీసన్న ఏయే పంటలు వేశాడు
2. పశువుల పెంపకంలో బీసన్న ఏం చేశాడు? ఏయే జాగ్రత్తలు పాటించాడు
3. ఎక్కువ వర్షం పడినప్పటికీ బీసన్న ఎలా నిలదొక్కుకోగలిగాడు?

# సెషన్ - 5

**అంశం:**

కరువు కవచం కార్యక్రమం అమల, అనుభవాలు

**వ్యవధి:**

60 నిమిషాలు

**శిక్షణా మెటీరియల్:**

కరువు కవచం కార్యక్రమం నేపథ్యం, ఉద్దేశాలు, ప్రాధాన్యతాంశాలు

వైవిధభరితమైన పంటల సాగు విధానాలు (డిఎఫ్ఎస్)

**ఉద్దేశం:**

- ఈ సెషన్ ముగిసిన తరువాత అభ్యాసకులు
- కరువు కవచం కార్యక్రమ నేపథ్యం, ఉద్దేశాలు వివరించగలుగుతారు
- కరువు కవచం కార్యక్రమం చేపట్టిన జిల్లాలు, గ్రామాలు, చేపట్టిన పనులు వాటివల్ల వచ్చిన అనుభవాలు వివరించగలుగుతారు

**పద్ధతి:**

అనుభవాలు పంచుకోవడం

**పద్ధతి వివరణ:**

కరువు కవచం కార్యక్రమం ఎందుకు అమలు చేస్తున్నారో వివరించాలి. కరువు కవచం ఉద్దేశాలు వివరించాలి. ఏయే ప్రాంతాల్లో అమలు చేస్తున్నారో, ఇంతవరకు ఏయే పనులు చేపట్టారో వివరించాలి.

కరువు ప్రభావాలను ఎదుర్కొవడానికి వైవిధ్యభరితమైన పంటల సాగు ఎలా ఉపయోగపడింది, అందులో వచ్చిన అనుభవాలను క్షేత్రస్థాయిలో పనిచేసిన వారికి కానీ, రైతులకు కానీ తాము పొందిన అనుభవాలను వివరించాలి.

## శిక్షణా విషయాలు

వైవిధ్యభరితమైన పంటల సాగు (డిఎఫ్ఎస్) ఉద్దేశాలు, చేపట్టిన పనులు, వచ్చిన అనుభవాలు

### ఫెసిలిటేటరుకు సూచనలు:

- ఈ సెషన్‌లో ముఖ్యంగా ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో పనిచేసిన గ్రామస్థాయి కార్యకర్తలు లేదా లబ్దిదారులు తమ అనుభవాలను పంచుకుంటే అభ్యాసకులు బాగా అర్థం చేసుకోగలుగుతారు
- కరువు కవచం కార్యక్రమ ఉద్దేశాలు వివరించిన వెంటనే కరువు కవచం సంబంధిత బ్రోచర్ ఇవ్వాలి
- సెషన్ చివరలో వైవిధ్యభరితమైన పంటల సాగు విధానాలు (డిఎఫ్ఎస్)పై ఉన్న మెటీరియల్ ఇవ్వాలి

### ఫెసిలిటేటరు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

కరువు కవచం కార్యక్రమంలో చేపట్టిన వివిధ రకాల పైలట్ కార్యక్రమాలు చెప్పాలి. కానీ వైవిధ్యభరితమైన పంటల సాగు విధానాలు (డిఎఫ్ఎస్) అంశం గురించి ఎక్కువగా చర్చించాలి. ఈ విషయం గురించి అభ్యాసకులు ఎక్కువ ప్రశ్నలు వేసేలా ప్రోత్సహించాలి.

**బ్రోచర్**

## కరువు కవచం - ఉద్దేశాలు

- ప్రస్తుతం వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా, ఇతర సంస్థల ద్వారా అమలు జరుగుతున్న విభిన్న కార్యక్రమాల మధ్య మరింత సమన్వయం, మెరుగైన రూపకల్పన సాధించి తద్వారా దీర్ఘకాలంలో ప్రజల కరువు కష్టాలను తగ్గించేలా వారి సమాయత్త సామర్థ్యాన్ని పెంపొందించటం
- ఎంపిక చేసిన కరువు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలతో కరువు సమాయత్త చర్యలు, సంస్థాగత నమూనాలను, అమలు చేసే విధానాలను రూపొందించి, పరీక్షించి, అంచనా వేసి, ఫలితాలను ప్రదర్శించి చూడటం
- మరింత సమర్థవంతమైన, సమగ్రమైన, దీర్ఘకాలిక కరువు సంబంధిత సేవలు అందచేయడానికి, పైలట్ కార్యక్రమాలలో సాధించిన ఫలితాలను పెద్ద ఎత్తున సాధించడానికి విధానపర, సంస్థాగతపర అవకాశాలను పరిమితులను గుర్తించడం

**ప్రాధాన్యతాంశాలు:**

**1.ప్రకృతి వనరుల యాజమాన్యం:**

ప్రజల ద్వారా భూగర్భ నీరు, ఉమ్మడి భూముల యాజమాన్యానికి,కరువును తట్టుకోవడానికి ఎండోమెంట్స్‌ను కల్పించడం

**నీటి యాజమాన్యం:**

- భూగర్భ జలాల సమష్టి వినియోగం, సామాజిక కట్టుబాట్లు
- సామూహిక బావుల కింద వరి కాకుండా ఆరుతడి పంటలు ప్రోత్సహించడం
- చెరువు, కుంటలను సమర్థవంతంగా వినియోగించడం (చేపల పెంపకం, చెరువు శిఖంలో గడ్డి పెంచడం)
- సమర్థవంతమైన సాగునీటి యాజమాన్య పద్ధతులు అవలంబించడం
- కరువు సమయంలో పశువులకు, మనుషులకు తాగునీటిని అందించే పద్ధతులు మొదలైనవి

### భూమి యాజమాన్యం:

- నేలకోతను అరికట్టే చర్యలను చేపట్టడం
- సామాజిక కట్టుబాట్ల ద్వారా బయోమాస్ (గడ్డి, చెట్లు) సహజ సిద్దంగా పెంచడం
- వనరులు లేని పేదలతో ఏర్పడిన బృందాల ద్వారా సమష్టి భూములను కౌలుకు తీసుకోవడం లేదా వాటిపై/ బయోమాస్‌పై పేదలకు మాత్రమే హక్కులు పొందడం
- కరువు పీడిత కాలంలో ఉమ్మడి భూములలో గల మేతను ఆసరాగా తీసుకోవడం
- ప్రైవేటు బీడు భూములలో స్వయం సహాయక కౌలుకు ఇప్పించి వ్యవసాయ పంటలు / పళ్ళ తోటలు/ గడ్డి పెంచడం
- అసైన్డు భూములను అభివృద్ధిలోకి తేవడం

### 2. ఉత్పాదక వ్యవస్థలను బలోపేతం చేయడం:

వ్యవసాయం, ఉద్యానవనం, పశుపోషణ, చేపల పెంపకం వంటి వాటిని వైవిధ్యీకరించడం, సాంద్ర పద్ధతిలో చేపట్టడంపైన అవిష్కరణలు, ఉత్పాదక వ్యవస్థలను బలోపేతం చేయడంలో భాగంగా ఈ కింది కార్యక్రమాలు చేపట్టవచ్చు.

### వ్యవసాయం/ ఉద్యానవనం:

- భూసారాన్ని పెంచే పద్ధతులు / కంపోస్టు, మసాలమట్టి, పచ్చిరొట్ట ఎరువులు మొదలైనవి) అనుసరించడం
- పురుగు నివారణకు సహజ సస్యరక్షణ పద్ధతులు (ఎన్‌పియం) పాటిస్తూ ఖర్చు తగ్గించడం
- నాణ్యమైన విత్తనాలను గ్రామంలోనే ఉత్పత్తి చేయడం
- అంతర పంటలు, పంట మార్పిడిని ప్రోత్సహించడం
- వర్షాభావ పరిస్థితులను తట్టుకోగలిగే పూర్వపు పంటలను ప్రోత్సహిస్తూ విత్తనాలను అందుబాటులో ఉంచుటకు గాను విత్తన బ్యాంకులను ఏర్పాటు చేయడం
- సాగునీటిని సమర్ధవంతంగా వినియోగించుకోవడం, శ్రీవరిసాగును ప్రోత్సహించడం

## బ్రోచర్

- పండ్ల తోటలను ప్రోత్సహించడం
- పలు విధాలుగా ఉపయోగపడే చెట్లను గ్లైరిసిడియా, సుబాబుల్, తుమ్మ మొదలైనవి) గట్లపైన పెంచడం.
- తక్కువ ధర సులువుగా వాడుకునే వ్యవసాయ పనిముట్లను చిన్న, సన్నకారు రైతులకు అందించడం

**పశుపోషణ:**

- నిరంతర ఆదాయం కోసం పశుపోషణను ప్రోత్సహించడం
- ఉత్తమజాతి జీవాలను పెంచడం ద్వారా ఉత్పత్తులను ఎక్కువ చేయడం
- పశుగ్రాసం అందుబాటులో ఉంచటానికి పశుగ్రాస నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేయడం
- పప్పు, పప్పేతర జాతికి సంబంధించిన పశుగ్రాసాన్ని పెంచడం ద్వారా పశువుల యొక్కక ఉత్పాదకతను మెరుగుపరచడం
- ప్రజలు స్థానిక కార్యకర్తల ద్వారా పశువుల రోగాలను నియంత్రించడం
- చేపల పెంపకందారుల సహకార సంఘాలను పునరుద్ధరించడం ద్వారా వారి బతుకులను మెరుగుపరచడం
- అభివృద్ధి చెందిన సాంకేతిక విజ్ఞానం ద్వారా రకరకాల చేపల పెంపకాన్ని చేపట్టడం

**3. ఆర్థిక, సంస్థాగతపరమైన చర్యలు:**

- వ్యవసాయ ఉత్పత్తులకు గ్రామస్థాయిలో అదనపు మార్కెట్ విలువలు కల్పించి మార్కెటింగ్ చేయడం
- ఉత్పత్తులను తగిన సమయంలో సమష్టిగా మార్కెటింగ్ చేయడం
- వివిధ రకాల నాన్ ఫాం కార్యక్రమాలకు రివ్వాలింగ్ ఫండ్‌ను ఉపయోగించడం
- ఆర్.ఎఫ్.ను సమర్ధవంతంగా, సుస్థిరంగానూ ఉపయోగించుకోవడానికి అవసరమైన పద్ధతులను అంతర్గతంగా రూపొందించడం
- పశువులు, జీవాలను బీమా సదుపాయం కల్పించడం
- అత్యవసరమైన పరిస్థితులలో ఎవరికైనా వినియోగించేలా కొన్ని నిధులను ఏర్పాటు చేయడం

**ఇతర అంశాలు:**

ఆదాయాన్నిచ్చే రకరకాల వ్యవసాయ, వ్యవసాయేతర వ్యాపారాలను ప్రోత్సహిస్తూ జీవనోపాధులను కల్పించడం

**కరువు కవచంలో చేపట్టే కీలక పనులు:**

- ప్రస్తుతం అమలులో వున్న కరువు సంబంధిత కార్యక్రమాలు, పనులలో లోపించిన అంశాలను గుర్తించి వాటిని కార్యక్రమ ప్రాంతంలో పైలట్ ప్రాతిపదికన చేపట్టడం
- వివిధ కార్యక్రమాలు, సంస్థాగత ఏర్పాట్లు మరింత బాగా సమన్వయపరిచి ఈ ప్రాంత ప్రజలకు కరువు సంబంధిత సహాయం అందేలా చూడటం
- ఎంపిక చేసిన ప్రాంతాలలో ప్రజలను కరువుకు సమాయత్తం కావడంలో వినూత్న పద్ధతులు, సంస్థాగత విధానాలు, పరికరాలను రూపొందించి పరీక్షించడం, వీరిలో మధ్య తరగతి రైతులు, సన్న, చిన్నకారు రైతులు, భూమిలేని వాళ్ళు, అత్యంత పేదలు లక్ష్యంగా ప్రాధాన్యతలతో పని చేయడం
- కరువు సమాయత్త అవకాశాలు, విధానాలపై ప్రజలను చైతన్యవంతుల్ని చేయడం
- పైలట్ ప్రయత్నాల ఫలితాలను అందరికీ తెలియ చేసి వాటిని విస్తృత ఆదరణ లభించేలా ఇతర ప్రాంతాలలో అమలు అయ్యేలా చూడటం

**బ్రోచర్**

# వైవిధ్యభరితమైన పంటల సాగు పద్ధతులు - సుస్థిర వ్యవసాయం

## వర్షాధార భూముల్లో భూసారం, ఉత్పాదక సామర్థ్యాన్ని పెంపొందించడం

### 1. పరిచయం:

భారతదేశంలో మొత్తం సాగుభూమి విస్తీర్ణం (228 మిలియన్ల హెక్టార్లు)లో 69 శాతం వర్షాధార భూములే. మనకు అవసరమైన తిండిగింజల్లో 50 శాతం ఈ వర్షాధార భూముల నుండే వస్తున్నాయి. హరిత విప్లవంలో విచ్చలవిడిగా ఉపయోగించిన సాంకేతిక పరిజ్ఞానం యొక్క దుష్ప్రభావాల ఫలితంగా సాగునీటి ఆధారిత భూముల ఉత్పాదకత శక్తి సంతృప్తిస్థాయికి చేరుకొంది. అనగా అవి అంతకంటే ఎక్కువ ఉత్పత్తి చేయలేవు. ఫలితంగా ఆహార భద్రత అనేది వర్షాధార భూములపైనే ఆధారపడి ఉన్నది.

వర్షాభావ పరిస్థితులు, తరచూ వచ్చే కరువులు, నేలలో నీటిని/ తేమను పట్టి ఉంచే గుణం తగ్గిపోవడం, అధిక ఉష్ణోగ్రతలు, విపరీతమైన ఎండ/వేడి వల్ల భూమి తేమ ఆవిరి కావడం తదితర అడ్డంకుల వల్ల వర్షాధార భూములు ఉత్పాదక సామర్థ్యం తగ్గిపోతుంది. ఈ వర్షాధార భూములు చాలా వాలుగా ఉండటం వల్ల కోతకు గురై భూసారం కొట్టుకుపోతుంది. ఎంతో విలువైన భూసారం, నేలలోని పోషక పదార్థాలు కొట్టుకుపోవడంతో నేల సామర్థ్యం తగ్గిపోతుంది. వర్షాధార భూములు ప్రస్తుతం ఎండకు ఎండిపోయి దప్పికగానే కాదు, పోషక పదార్థాలు లేక ఆకలిగా కూడా ఉన్నాయి.

ఈ భూముల్లో ఉత్పాదకత సామర్థ్యాన్ని, ఉత్పత్తిని పెంచాలంటే భూసార పెంపుదలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి తక్షణ కర్తవ్యంగా చేపట్టాలి. కనీసం పంట కాలంలోనైనా, సేంద్రియ పదార్థం నేలలో ఉంటే వర్షాభావ పరిస్థితులను, కరువును ఎదుర్కొవడానికి అది మెరుగైన రీతిలో ఉపయోగపడుతుంది. ఈ పద్ధతులు సుస్థిరంగా చిరకాలం నిలవాలంటే సంస్థాగత ఏర్పాట్లు చాలా అవసరం.

## 2. నేపథ్యం/ సమస్యలు:

- స్థితిగతుల విశ్లేషణ ద్వారా వర్షాధార భూములలో ఉన్న సమస్యలను గుర్తించారు. వాటిలో భూసారం తక్కువగా ఉండటానికి, భూమి ఉత్పాదక సామర్థ్యం తక్కువగా ఉండటానికి ఇవి కారణాలు:
- ఇవి చాలా నాసిరకం నేలలు. మట్టిలోతు చాలా తక్కువ. వీటిని చెల్క భూములు అని అంటారు
- నేల ఉపరితలం గట్టిగా తయారు కావడంతో వర్షం నీరు భూమిలోకి ఇంకదు. ఇది చాల తీవ్రమైన సమస్య.
- సేంద్రియ పదార్థం చాలా తక్కువ ఉండటంతో ఆ నేలలకు నీటిని, తేమను పీల్చుకునే గుణం, తేమను పట్టి ఉంచుకునే గుణం చాలా తక్కువ. అందువల్ల కూడా భూమి చాలా ఎక్కువగా కోతకు గురవుతుంది.
- స్వభావరీత్యానే ఈ నేలల్లో సేంద్రియ పదార్థం చాలా తక్కువ. ఈ చెల్క భూముల్లో అదనంగా సేంద్రియ పదార్థం వేయడం అనే అలవాటు రోజురోజుకు తగ్గిపోతుంది. దీనికి ప్రధాన కారణం పశువులు తగ్గిపోవడమే.
- ఎరువును తయారు చేయడానికి రైతులు మెరుగైన పద్ధతులను అవలంభించడం లేదు. ప్రస్తుతం ఎరువు తయారు చేయడానికి రైతులు పాటిస్తున్న పెంటపోగు ఎరువు పద్ధతిలో పోషక పదార్థాలు తక్కువగా ఉంటాయి. దీనికి కారణం ఇందులో బయోమాస్ తక్కువగా వేయడం, అది సరిగ్గా కుళ్ళకపోవడం వల్ల పోషక పదార్థాలు సరిగ్గా తయారు కావు. గాలిలో అవిరి అవుతాయి
- బయోమాస్‌ను పొలానికి అందించే అలవాటు కూడా రోజు రోజుకు తగ్గిపోతుంది. దీనికి ముఖ్య కారణం బయోమాస్, చెత్తచెదారం సేకరించి పొలంలో వేయడానికి కూలీల ఖర్చు పెరిగిపోవడం, కూలీలు దొరకకపోవడం
- పొలంలో కానీ పొలం చుట్టూ కానీ చెట్లు, పొదలు లేకపోవడం కూడా బయోమాస్, చెత్తచెదారం సేకరించి పొలంలో వేసే అలవాటు తగ్గిపోవడానికి ముఖ్య కారణం
- పొలంలోని పంట వ్యర్థాలను రైతులు కాల్చి వేస్తుండటంతో ఎంతో విలువైన పోషక పదార్థాలు నష్టపోతున్నారు

**బ్రోచర్**

- విచక్షణారహితంగా రసాయనిక ఎరువుల వాడకం వల్ల నేల ఆరోగ్యం పాడవుతుంది
- భూములు ఎక్కువగా వాలుగా ఉండటం వల్లనూ, ఎగుడుదిగుడుగా ఉండటం వల్ల వర్షానికి కోతకు గురవుతున్నాయి. వర్షపు నీటితో పాటు ఎంతో విలువైన పోషక పదార్థాలు కొట్టుకొనిపోతున్నవి.

**3. ఉద్దేశాలు:**

- వర్షాధార భూముల ఉత్పాదక సామర్థ్యం పెంచడం, వర్షాధార పంటల ఉత్పత్తిని పెంచడం
- నేల భౌతిక, జీవిక గుణాలను పెంచడం ద్వారా చెల్క భూముల ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచడం
- నేలలో నీటిని, తేమను పట్టి ఉంచుకునే సామర్థ్యాన్ని పెంచడం ద్వారా భూమిలో సేంద్రియ పదార్థాన్ని పెంచడం. ఫలితంగా కనీసం పంట ఉన్నప్పుడైనా భూసారం, తేమ పంటకు అందుతుంది. దీంతో కరువు నుండి పంట నష్టభయం తగ్గుతుంది
- వర్షాధార భూముల్లో అదనంగా సేంద్రియ పదార్థాన్ని వేయడం ద్వారా నేలలో పోషక పదార్థాలు పెంచవచ్చు
- భూసారాన్ని పెంపొందించే పద్ధతులను రైతులు పెద్ద ఎత్తున పాటించే విధంగా విధానాలను రూపొందించడం. అందుకోసం రైతులకు ప్రోత్సాహకాలు అందివ్వటం, సహాయక వ్యవస్థలను, సంస్థాగత ఏర్పాట్లు చేయడం

**4. ఎత్తుగడలు/ విధానాలు:**

నేలకు అదనంగా సేంద్రియ పదార్థాన్ని వేయడాన్ని ప్రోత్సహించడం ద్వారా నేల భౌతిక గుణాలు ( . ..................) , జీవిక గుణాలు (సూక్ష్మజీవుల సంఖ్య) మెరుగుపరచవచ్చు. అంతేకాకుండా నేలలో తేమను పట్టిఉంచే శక్తి పెరుగుతుంది. భూసారం కొట్టుకొనిపోవడాన్ని అరికట్టవచ్చు. సేంద్రియ పదార్థం సూక్ష్మపోషకాలకు ఆహారంలా ఉపయోగపడుతుంది. సూక్ష్మజీవుల సంఖ్యను పెంచుతుంది. భూమిలో సహజంగా ఉన్న, అదనంగా వేసిన ఎరువుల ద్వారా పోషక పదార్థాలు అందేలా చేస్తాయి. అంతేకాకుండా పోషక పదార్థాలను వినియోగించుకునే సామర్థ్యం కూడా పెరుగుతుంది.

రైతులకు ప్రోత్సహకాలను అందించడం, సరైన సంస్థాగత ఏర్పాట్లు చేయడం. ఈకార్యక్రమాలను పెద్దఎత్తున అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం ద్వారా చేసేలా కన్వర్జెన్స్ చేయడం. వివిధ రకాల పనులు చేయడానికి పని-కాలం పరీక్షలు (వర్క్‌మోషన్ స్టడీలు) చేసి సరైన రేట్లను లెక్కించడం.

**ప్రక్రియలు:**

- గ్రామసంఘం సహకారంతో గ్రామస్థాయిలో బహిరంగ సమావేశాలు ఏర్పాటు చేసి రైతులను చైతన్యవంతులను చేయడం. మంచి వ్యవసాయ పద్ధతులు, భూసార పెంపుదల పద్ధతులు వివరించడం. సరైన సమాచారం ఇచ్చే నినాదాలను గోడలపై రాయడం
- వివిధ రకాల భూసార యాజమాన్యం పద్ధతులపై సమాచారాన్ని కరపత్రాలు, ఇతర రూపాల్లో అందివ్వటం
- ఈ పద్ధతులను పాటించడానికిక అసక్తి గల రైతుల జాబితా తయారు చేయటం, చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలి.
- రైతు పొలాలను సందర్శించి, అవసరమైన సూచనలను ఇవ్వడం
- అవసరమైన పద్దతులు, కావలసిన విత్తనాల రకం, విత్తనాలను పొందుపరుస్తూ సర్వే నెంబర్ల వారీగా ప్రణాళిక తయారు చేయడం
- తయారు చేసిన ప్రణాళికను గ్రామసంఘం సమావేశంలో చర్చించడం
- పచ్చిరొట్ట ఎరువుకు, అంతర పంటలకు, మల్చింగ్, బయోమాస్ పెంచడానికి కావలసిన విత్తనాలను ఎస్‌హెచ్‌జిల ద్వారా ఇండెంట్ సేకరణ
- విత్తన బ్యాంకు ద్వారా కావలసిన విత్తనాలను సేకరించడం
- విత్తనబ్యాంకు నియమ నిబంధనల ప్రకారం విత్తన బ్యాంకుల ద్వారా విత్తనాలను అందివ్వడం
- కూలీల ఖర్చు, మెటీరియల్ ఖర్చు అవసరమయినట్లయితే వాటికోసం ఉపాధి హామీ ప్రోగ్రాం ఆఫీసరుకు ఆ ప్రణాళికలను అందచేయడం
- 4మీ.× 3మీ.×1మీ. సైజుతో కంపోస్టు ఎరువు గుంతను తవ్వడం. గుంతకుచుట్టూ గ్లైరిసీడియా మొక్కలను నాటడం, పొలం గట్లపై మొక్కలు నాటడం, చెరువు మట్టి వేయడం, వాలుకు

బ్రోచర్

అడ్డంగా మట్టికట్టలు వేయడం. వీటన్నింటిలోనూ ఉపాధి హామీ పథకం నుండి అవసరమైన మద్దతు పొందటం

- ప్రతిపాదించిన పనులకు అనుమతి పొందటం. ఉపాధి హామీ ప్రోగ్రాం ఆఫీసరు నుండి పని మంజూరు ఉత్తర్వును పొందడం, పని జరిగేలా చూడటం, కొలతలు తీసి, ఉపాధి హామీ పథకం ద్వారా చెల్లింపులు జరిగేలా చూడటం

## 5. చేపట్టు పనులు:

ఈ కింది సూచించిన వివిధ రకాల పనుల ద్వారా భూసారాన్ని పెంచడం, భూమి ఉత్పాదకత సామర్థ్యాన్ని పెంచడం అనే ఉద్దేశాలను నెరవేర్చవచ్చు.

### 5.1 కంపోస్టు ఎరువు తయారు చేయడం

**ఉద్దేశం:** అత్యధిక పాళ్ళలో బయోమాస్, మంచి పోషక పదార్థాలు కలిగిన నాణ్యమైన కంపోస్టు ఎరువును తయారు చేయడం. (తక్కువ పేడ, ఎక్కువ చెత్త)

**ప్రక్రియలు:**

- రైతులను గుర్తించడం. ఒక ఎకరానికి ఒక కంపోస్టు గుంత
- ఉపాధి హామీ నుండి కావలసిన సపోర్టు వివరాలను (కంపోస్టు గుంతలు, గ్లైరిసీడియా మొక్కలు) ప్రోగ్రాం ఆఫీసరుకు ఇవ్వడం. దీనికిక రైతు పేరు, తండ్రి పేరు, సర్వే నెంబరు వివరాలతో కూడిన నిర్ణీత ఫార్మెటును ఉపయోగించాలి
- ఉపాధి హామీ పథకం ద్వారా, ఉపాధి హామీ రేట్ల ప్రకారం 4మీ.×3మీ.1మీ. సైజుతో కంపోస్టు ఎరువు గుంతను తవ్వడం
- గుంతకు చుట్టూ 1మీటరు ఎత్తు గల గ్లైరిసీడియా మొక్కలను 0.5మీ×0.5మీ దూరంతో రెండు వరసల్లోనూ 50 మొక్కలు వచ్చేలా నాటడం. వర్షాకాలంలో నాటాలి. దీని ప్రధాన ఉద్దేశం ఏమిటంటే కంపోస్టు కావడానికి ఎక్కువ బయోమాస్ (ఆకులు, రెమ్మలు) వేయడంతో పాటు వర్షాకాలంలో అది విరివిగా దొరుకును కాబట్టి కూలీల ఖర్చు కూడా తగ్గుతుంది.
- గ్లైరిసీడియా మొక్కల నుండి బయోమాస్ 3వ సంవత్సరం నుండి దొరుకును. అంతవరకు బయోమాస్ కావాలి కాబట్టి ఒక మూలలో 2 గుంటలు లేదా 200 చదరపు అడుగులలో

జనుము విత్తనాలను సాగు చేయాలి. దీనికి 2 కిలోల విత్తనాలు అవసరం. గ్లైరిసీడియా మొక్కల నుండి బయోమాస్ దొరికేదాకా కంపోస్టు గుంతలో పెరిగిన జనుము మొక్కలను ఒక వరుస వేయాలి.

- కంపోస్టు ఎరువును తయారు చేయడం సంవత్సరంలో మూడుసార్లు చేయవచ్చు. మొదటి రౌండు మే-జూన్ నెలల్లో , రెండవ రౌండు ఆగస్టు-డిసెంబరు నెలల్లో, మూడవ రౌండు జనవరి-మార్చి నెలల్లో చేయవచ్చు.
- మొదటి రౌండు కంపోస్టు ఎరువు తయారు చేయడానికి నీరు పోయాల్సిన అవసర లేదు. కానీ రెండో, మూడో రౌండుల్లో 10-15 రోజులకు ఒకసారి ఒక రౌండుకు 10సార్లు అవసరమవుతాయి. కంపోస్టు గుంతకు ఉపాధి హామీ పథకం సహాయంతో నీళ్ళు పెట్టవచ్చు.
- గుంత చుట్టూ పెట్టిన గ్లైరిసీడియా మొక్కలు తగినంత ఎత్తు పెరిగేదాకా ఒక సంవత్సరానికి 10-15 సార్లు ఎండాకాలంలో నీళ్ళు పెట్టాలి
- నిర్ణీత పద్ధతిలో పచ్చి బయోమాస్, చిక్కగా కలిపిన పేడను వేయాలి. కంపోస్టుగా మారే దశలో గుంతలోని చెత్తచెదారాన్ని ఒకటి రెండుసార్లు తిప్పాలి. దీనివల్ల గుంతకు బాగా గాలి ఆడుతుంది. కంపోస్టు గుంత బాగా కలియతిప్పడంతో గుంతలో ఉన్న మెటీరియల్ ఒకేసారి కుళ్ళి కంపోస్టు తయారవుతుంది. 3-4 నెలల్లో కంపోస్టు తయారవుతుంది. ఇంకా త్వరగా ఎరువు తయారు కావడానికి సెల్యులాయిటిక్ ఎంజైం కలపవచ్చు. కంపోస్టు బెడ్ తయారు చేసే విధానం అనుబంధం-1లో ఇవ్వబడింది.
- కంపోస్టు తయారు చెయ్యడాన్ని రైతులు ప్రారంభించకముందే అందరికి బెడ్ తయారు చేసే విధానంపై డెమాన్‌స్ట్రేషన్ చేయాలి
- కంపోస్టు ఎరువు తయారు చేసే విధానం, పాటించాల్సిన పద్ధతులు, తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు ఒక అవగాహన సమావేశం ఏర్పాటు చేయాలి
- ఉపాధి హామీ పథకం కింద కంపోస్టు ఎరువు గుంత తయారు చేయడానికి ఒక నమూనా అంచనా జతచేయబడింది

## బ్రోచర్

### 5.2 గట్లపై మొక్కల పెంపకం

- బహుళ ప్రయోజనాలిచ్చే రకరకాల చెట్లను గట్లపై నాటాలి. అవి: పొలానికి నేరుగా బయోమాస్‌ను ఇచ్చేవి. ఎరువు గుంతకు బయోమాస్‌ను ఇచ్చేవి, పళ్ళనిచ్చేవి, పశువులకు మేతనిచ్చేవి. కుటుంబ అవసరాలు తీర్చేలా వంట చెరుకునిచ్చేవి.
- పొలం విస్తీర్ణం, ఆకారాన్ని బట్టి ఎకరానికి 50-100 మొక్కలు పెంచవచ్చు. తగినంత త్తు పెరిగేదాకా నీళ్ళు పోసి సంరక్షణ చేయాలి
- గుంత సైజు 4మీ × 3మీ × 1మీ., మొక్కల ఎత్తు 1మీ.(5 అడుగుల × 9 అడుగుల బ్యాగు సైజు)
- సేకరించాల్సిన పేడ 0.15 ఘనపు అడుగులు లేదా 1 ఘనపు అడుగు మట్టి
- ఉపాధి హామీ పథకం సహాయంతో మొక్కలకు నీళ్ళు పెట్టవచ్చు. ఎండాకాలంలో 3 నెలలు నీళ్ళు పెట్టాలి. ఒకసారికి ఒక మొక్కకు 15 లీటర్లు, నెలకు రెండుసార్లు
- సవివర అంచనాలు జతపరచబడినవి

### 5.3 పచ్చిరొట్ట ఎరువులు:

- పచ్చిరొట్ట ఎరువు విత్తనాలను మొదటిసారి అంతరసాగు చేసేటప్పుడు వేయాలి. పొలంలో తగినంత తేమ ఉన్నట్లయితే తిరిగి వేయవచ్చు. మూడవసారి కలుపు తీసేటప్పుడు వేస్తే కూలీల ఖర్చు తగ్గుతుంది
- ఒకవేళ వర్షాధార పరిస్థితి ఏర్పడి బెట్ట వస్తే, పచ్చిరొట్ట పైరును కలియతొక్కకుండా అలాగే వదిలేస్తే మల్చింగ్‌లాగా ఉపయోగపడుతుంది. ఈ ప్రాంతానికి ఉలవలు సరైన పచ్చిరొట్ట పంట.
- ఒకవేళ వర్షాధార పరిస్థితి ఏర్పడి బెట్ట చాలాకాలం కొనసాగినట్లయితే పచ్చిరొట్ట పైరును అలాగే వదిలేస్తే పశువులకు మేతగా ఉపయోగించవచ్చు

### 5.4 మల్చింగ్:

- దీని ముఖ్య ఉద్దేశం నేలలో ఉన్న తేమను కాపాడటం. పొలంలో ఉన్న పంట వ్యర్ధాలతో నేల పైభాగాన్ని కప్పి ఉంచితే ఎండతాకిడికి తేమ ఆవిరి కాకుండా కనీసం 10-15 రోజుల దాకా తేమ ఉంటుంది

- మొదటిసారి కలుపు తీసిన తరువాత తేమ ఆవిరి కాకుండా ఉండటానికి ఆకులు/ పంట వ్యర్థాలతో నేలపై భాగాన్ని కప్పి ఉంచాలి. తేమ ఆవిరి కావడాన్ని తగ్గించవచ్చు. ఆకులు, రెమ్మలను సమీపంలోని చెట్ల నుండి సేకరించవచ్చు.
- ఒకవేళ వర్షాధార పరిస్థితి ఏర్పడి బెట్ట వస్తే, సాధ్యమైనంత ఎక్కువగా పచ్చిరొట్ట ఎరువు విత్తనాలను పొలంలో చల్లాలి

## 5.5. అంతర పంటలు:

- ఒకే రకమైన పంటల సాగు ద్వార ఒక వేళ పంట నష్టమయితే వచ్చే నష్టభయాన్ని తగ్గించడానికి, మేత అవసరాలు తీర్చడం దీని ప్రధన ఉద్దేశం
- పప్పుజాతి లేదా కాయజాతి పంటలను అంతరపంటలుగా సాగు చేయడాన్ని ప్రోత్సహించాలి. నేల ఆరోగ్యం మెరగవడంతోపాటు, నేలలో పోషకాల సమతుల్యత పెరుగుతుంది. తిండిగింజలతో పాటు, పశువులకు మేతనిచ్చే విధంగా అంతర పంటలు వేసేలా జాగ్రత్త వహించాలి

## 5.6 ద్రవ ఎరువులను వేయడం:

- పంచగవ్య, అమృతజలం, వర్మివాష్ లాంటి ద్రవ ఎరువులను పిచికారీ చేయడం ద్వారా పంటకు బలాన్ని ఇవ్వవచ్చు. అంతేకాకుండా ఇవి పోషక పదార్థాల లోపాన్ని సరిచేస్తాయి
- రసాయనిక ఎరువులతో పోల్చితే ఈ ద్రవ ఎరువుల ఖర్చు చాలా తక్కువ. ఎందుకంటే స్థానికంగా దొరికే పదార్థాలతో స్థానికంగానే తయారు చేసుకోవచ్చు
- పంట ఒక నెల వయస్సు ఉన్నప్పుడు ద్రవ ఎరువులను పిచికారి చేస్తే పంట బాగా పెరగడంతో పాటు దిగుబడి కూడా బాగా వస్తుంది

## 5.7 చెరువు మట్టి తోలటం:

- నేల భౌతిక స్వరూపాన్ని మార్చడంతో పాటు, నేలకు పోషక లవణాలను అందిస్తుంది
- సర్వే నెంబర్ల వారీగా తయారు చేసిన రైతుల వివరాలను ఉపాధి హామీ పథకం ప్రోగ్రాం ఆఫీసరుకు ఇవ్వాలి
- మంజూరు పొందిన తరువాత, పని ప్రారంభ లేఖలను పొంది పని పూర్తి చేయాలి
- కూలీలకు ఉపాధి హామీ పథకం నియమ నిబంధనల ప్రకారం చెల్లింపులు జరపాలి

**బ్రోచర్**

### 5.8 నేల కోత నివారణకు గట్లు వేయడం:

- వాలుకు అడ్డంగా వేసిన మట్టికట్టలు నేలకోతను అరికట్టడంతో పాటు, వర్షపు నీటి వేగాన్ని నియంత్రిస్తాయి. వర్షపు నీరు భూమిలో ఇంకడానికి దోహదం చేస్తాయి. పొలంలో ఉన్న ఎంతో విలువైన పోషకాలు వర్షపు నీటి ప్రవాహంతో పాటు కొట్టుకొనిపోకుండా కాపాడుతాయి
- ఫీల్డ్ అసిస్టెంట్/ టెక్నికల్ అసిస్టెంట్ పొలాన్ని చూసి వాలు ఆధారంగా మట్టికట్టలు నిర్ణయిస్తాడు
- రైతుల వివరాలు తయారు చేస్తాడు
- ప్రణాళికను అందచేసి పనుల మంజూరు అయ్యాక పని ప్రారంభ లేఖను పొందుతాడు
- పని పూర్తి అయ్యాక చెల్లింపులు జరిగేలా చూస్తాడు

***ఇవే కాకుండా ఇంకా రైతుకు ఆ నేలకు ఉపయోగకరం, అవసరం అని భావించిన అన్ని పనులను రైతుల భాగస్వామ్యంతో ప్రతిపాదించి చేపట్టవచ్చు.***

## పైలట్‌ను పర్యవేక్షించడానికి మైలు రాళ్ళు

| క్ర.సం. | ప్రక్రియ | మైలురాళ్ళు |
|---|---|---|
| 1 | కంపోస్టు తయారు చేయడం | ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు, పని ప్రారంభ లేఖ జారీ |
| | | గుంతలు తవ్వడం, గ్లైరిసీడియా మొక్కలు గుంత చుట్టూ నాటడం |
| | | గుంత నింపడం |
| | | తయారైన ఎరువును గుంత నుండి తీయడం |
| 2 | గట్టపై మొక్కల పెంపకం | మొక్కలు నాటడానికి ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు, పని ప్రారంభలేఖ జారీ |
| | | మొక్కలు నాటడం |
| 3 | అంతర పంటలు | పొలంలో అంతర పంటల విత్తనాలు చల్లటం |
| 4 | మల్చింగ్ | నేల ఉపరితలంపైన ఆకులు, రెమ్మలు పరచడం |
| 5 | పచ్చిరొట్ట ఎరువులు | పచ్చిరొట్ట పంటల విత్తనాలు చల్లడం<br>పొలంలో కలియ తొక్కడం |
| 6 | మట్టికట్టలు వేయడం | ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు, పని ప్రారంభలేఖ జారీ |
| | | పొలం గట్లపై వాలుకు అడ్డంగా మట్టికట్టలు వేయడం |
| 7 | ద్రవ ఎరువులు వేయడం | పొలంలో ద్రవ ఎరువులు వేయడం |

## సెషన్ - 6

**అంశం:**

వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం (ఆర్ఎల్డిపి) యొక్క ఆవశ్యకత

**వ్యవధి:**

75 నిమిషాలు

**కావలసిన పరికరాలు:**

తరగతి గదిలో దొరికే కుర్చీలు, బల్లలు, పైకప్పుకు వేలాడదీసిన ఫ్యాను

**శిక్షణా మెటీరియల్:**

వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం (ఆర్ఎల్డిపి) బ్రోచర్ . .

**ఉద్దేశం:**

- ఈ సెషన్ ముగిసిన తరువాత అభ్యాసకులు
- వర్షాధార భూముల సమగ్ర అభివృద్ధి యొక్క ఆవశ్యకత గురించి వివర్చిగలుగుతారు
- వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం (ఆర్ఎల్డిపి) ఉద్దేశాలు వివరించగలుగుతారు
- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఇజిఎస్)లో ప్రాజెక్టు మోడ్‌లో ప్రణాళిక తయారీ (పిఎంపి) గురించి వివరించగలుగుతారు
- కరువు కవచం కార్యక్రమం చేపట్టిన జిల్లాలు, గ్రామాలు, చేపట్టిన పనులు వాటివల్ల వచ్చిన అనుభవాలు వివరించగలుగుతారు

**పద్ధతి:**

ఉట్టిని అందుకోవడం

**పద్ధతి వివరణ:**

ఈ ఆట మూడు దశలుగా ఆడించాలి. అభ్యాసకులను నాలుగు గ్రూపులుగా చేయాలి. మూడు గ్రూపులు ఆటలో పాల్గొంటే 4వ గ్రూపు పరిశీలకులుగా ఉండాలి. ఆటలో ప్రతి గ్రూపు పైకప్పుకు ఉన్నఫ్యానును అందుకోవడానికి ప్రయత్నించాలి. ఫ్యాను లేకపోతే ఏదైనా ఉట్టి లాంటిది వేలాడదీయాలి.

**దశ 1** : మొదటి దశలో 1వ గ్రూపు ఎలాంటి ఆధారం లేకుండా ఫ్యాను/ ఉట్టి అందుకోవడానికి ప్రయత్నించాలి. ఏ ఆధారం ఉండదు కాబట్టి వీరు అందుకోలేరు

**దశ 2** : ఈ దశలోఒ రెండవ గ్రూపు ఏదైనా చిన్న ఆధారం (చిన్న బల్ల)తో ఫ్యాను అందుకోవడానికి ప్రయత్నించాలి. కానీ ఇంకా ఫ్యాను అందనంత ఎత్తులోనే ఉంటుంది.

**దశ 3** : ఈ దశలో మూడవ గ్రూపు, రెండవ గ్రూపు ఉపయోగించిన బల్లమీద ఇంకా ఏదైనా మరొకటి 'కుర్చీ లాంటిది) వేసుకొని ఫ్యానును అందుకోవడానికి ప్రయత్నిస్తారు. ఈ దశలో మూడవ గ్రూపు ఫ్యాను/ లక్ష్యాన్ని అందుకొంటారు.

**దశ 4** : నాలుగవ గ్రూపు తాము గమనించిన విషయాలను అందరికీ వివరిస్తారు. చర్చలు, వాదోపవాదాలు జరుగుతాయి. అయితే ఇవి పట్టు తప్పకుండా చూడాలి.

## ఈ ఆట నుండి మనం నేర్చుకున్న విషయం ఏమిటి?

గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి వనరులైన వర్షాధార భూములు అభివృద్ధికి చేపట్టిన పనులను కూడా ఇదేరకంగా విశ్లేషిస్తే ప్రస్తుతం జరుగుతున్న, అందుబాటులోనూ, అమలులోనూ ఉన్న పథకాలు కూడా వర్షాధారభూములను అభివృద్ధి చేసి వాటిని ఉత్పాదక వనరులుగా మార్చడానికి ప్రస్తుతంచేస్తున్న పనులు సరిపోవని విశ్లేషించవచ్చును. ఎన్ని పనులు చేసినా అవి భూమి ఉత్పాదకతను, భూమి సామర్థ్యాన్ని, పంట దిగుబడిని పెంచటానికి ఉపయోగపడకపోతే వాటివల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. కేవలం కొన్ని పనులు వర్షాధార భూముల్లో ఉన్న సమస్యలను పూర్తిగా పరిష్కరించలేవు.

## ముగింపు:

వర్షాధార భూములను ఉత్పాదక వనరులుగా మార్చడానికి

**దశ 1** : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఇజిఎస్)

**దశ 2** : ప్రాజెక్టు మోడ్ ప్రణాళిక తయారీ (పిఎంపి)

**దశ 3** : వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం (ఆర్ఎల్డిపి)

చివరలో వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం (ఆర్ఎల్డిపి) ఉద్దేశాలు వివరించాలి.

## శిక్షణా విషయాలు

### వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం (ఆర్‌ఎల్‌డిపి) ఉద్దేశాలు:

### భూమి/భూసార అభివృద్ధి:

- భూసారం పెంచడం, నేల,నీటిని నిలుపుకునే సామర్థ్యం పెంచడం
- బయోమాస్ ఇచ్చే చెట్లను పెంచడం: మేత, కలప, వంటచెరకు, ఎరువాకు, పండ్లు ఇచ్చే రకరకాల చెట్లను పొలం గట్లపై పెంచడం
- పంటలు, వ్యవసాయ విధానాల్లో మార్పులు తేవడం: ఎప్పుడూ పెట్టే పంటలే కాకుండా మేతనిచ్చేవి, ఆదాయాన్నిచ్చేవి, తిండిగింజలనిచ్చే పంటలను వేయడం, పూలచెట్లు, అంతరపంటలు, మిశ్రమపంటలు పంట మార్పిడిఉలను ప్రోత్సహించడం
- కూలి పనులు కల్పించడం, సుస్థిర ఆస్తులను నిర్మించడం

### ఇవ్వాల్సిన రీడింగ్ మెటీరియల్:

వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం (ఆర్‌ఎల్‌డిపి) బ్రోచర్

### ఫెసిలిటేటరుకు సూచనలు:

- వర్షాధార భూముల్లో ఉత్పాదకత పెరగాలంటే నేలలో సారం, తేమ ఉండటం చాలా ముఖ్య అనే విషయాన్ని వివరించాలి
- కరువు కవచంలో భాగంగా అమలు పరిచిన వైవిధ్యభరితమైన పంటల సాగు అనే పైలట్ అనుభవాలను పంచుకోవాలి

### ఫెసిలిటేటరు తీసుకోవలసిన జాగ్రత్తలు:

- తరగతి గదిలోనే ఈ ఆట ఆడించాలి
- సాధ్యమైనంత వరకూ ఫ్యాను ఎత్తులో ఉండాలి. ఆట మూడు దశలలోనూ ఆటకు సరిపోయేవారికి ఆటకు వాలంటీర్లుగా ఎంపిక చేసుకోవాలి
- ఫ్యాను అందుకోవడానికి అనుగుణంగా ఉన్న కుర్చీ, బల్ల తదితర వస్తువులు ముందుగానే సమకూర్చుకోవాలి

బ్రోచర్

## వర్షాధార భూ అభివృద్ధి పధకం (ఆర్.ఎల్.డి.పి)

**ఉపోద్ఘాతం:**

మన దేశంలో మొత్తం సాగుభూమి విస్తీర్ణంలో 69% వర్షాధార భూములే అయినప్పటికి 50% ఆహార ధాన్యాలు ఈ వర్షాధార భూములు నుండి వస్తున్నాయి. హరిత విప్లవం వల్ల వచ్చిన దుష్పరిణమాల కారణంగా, సాగు నీటి వ్యవసాయం కుంటుపడింది. ఉత్పాదకత నిలిచిపోయింది. ప్రస్తుత పరిస్థితిలో ఆహార భద్రత పరంగా వర్షాధార భూముల అభివృద్ధి కీలక అంశంగా మారింది రెండవ హరిత విప్లవం ఈ వర్షాధార భూములులో కేంద్రీకరించాల్సిన అవసరం ఎంతైన ఉన్నదని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

వర్షాధార భూముల ఉత్పాదకత పెంపుదల దిగువ తెలిపిని పలురకాల సమస్యలతో ముడిపడి ఉంది.

1. వర్షపాతంలో ఒడుదుడుకులు
2. తరుచుగా వచ్చే కరువు
3. భూమిలో నీటిని నిలుపుకొనే శక్తి తక్కువగా ఉండటం
4. భూసారం తక్కువగా ఉండటం
5. ఎక్కువ ఉష్ణోగ్రత ప్రదేశాలు కావడం వల్ల అధిక మోతాదులో నీరు ఆవిరి కావడం
6. నేలలో నీరు ఇంకే స్వభావం తక్కువగా ఉండటం
7. సేంద్రీయ పదార్ధం తక్కువగా ఉండటం.
8. వాలు భూములు ఎక్కువగా ఉండటం వలన నీటి కొరత తీవ్రంగా ఉండటం. సారవంతమైన మట్టి కొట్టు కొని పోవడం

ఈ సమస్యల కారణంగా వర్షాధార భూములలో ఉత్పాదకత పెంపుదల కష్టతరం అవుతోంది. వర్షాధార భూముల ఉత్పత్తి (పంట దిగుబడి), ఉత్పాదకత (ఎకరాకు వచ్చే దిగుబడి) పెంచే క్రమంలో భూసార అభివృద్ధి మరియు నేల కోత నివారించడం అన్నవి ముఖ్యమైన అంశాలు.

**బ్రోచర్**

తరచు వచ్చే కరువును ఎదుర్కోవడానికి గాను కరువు తట్టుకొనే పద్ధతులు ఏర్పరుచుకోవాలి (ఉదాహరణకు భూమిలో సేంద్రీయ పదార్థం పెంచడం). నివారణ చర్యలను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టడం వల్ల భూసారం పెరగడమే కాకుండా నేల, నీటి కోతను ఆరికదుతుంది. దీనివల్ల నేల నీటిని నిలుపుకొనే శక్తి పెరుగుతుంది. ఇందుకు కావలసిన వ్యవస్థాగత ఏర్పాట్లు ఏర్పరచుకోవడం చాలా ముఖ్యం.

**భూసారం తక్కువ ఉండటానికి కారణాలు :**

1. స్వభావరీత్యా చెల్క భూములు కావడం
2. నేలలో తక్కువ సేంద్రీయ పదార్థం ఉండటం
3. నేల పైపొర గట్టి పడటం
4. నేల కోత వల్ల సారవంతమైన మట్టి కొట్టుకొని పోవడం
5. అవసరానికి మించిన మోతాదులో రసాయన ఎరువులు వాడటం
6. సేంద్రీయ ఎరువులైన కంపోస్టు, పేడ ఎరువు, దిబ్బ ఎరువు తక్కువగా వాడటం
7. పంట అవశేషాలను భూమిలో కలియదున్నకుండా కాల్చివేయడం
8. మేలైన సేంద్రీయ ఎరువు తయారికి పొలంలో చెట్లు తక్కువగా ఉండటం
9. అంతర పంటలు, పంట మార్పిడి, మిశ్రమ పంటలు పద్ధతులను పాటించకపోవడం

పై సమస్యలను అధిగమిస్తూ, భూసారం పెంచే పనులు, నేల, నీటి కోతను అరికట్టే పనులు తద్వారా నీటిని నిలువ చేసుకొనే పలు పద్ధతులను పాటించడం ద్వారా వర్షాధార భూములలో దిగుబడిని పెంచగలుగుతాం. ఈ ఉద్దేశంతోనే కరువు కవచం(ఎ.పి.డ్రై) కార్యక్రమంలో భాగంగా పైలట్ ప్రాతిపదికన చేపట్టిన పలు రకాల పనులను క్రోడీకరించి, వర్షాధార భూ అభివృద్ధి పథకం (ఆర్.ఎల్.డి.పి) రూపొందించబడింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధి హామీ పథకం (ఇ.జి.ఎప్.)తో సమన్వయపరుస్తూ ఈ ఆర్.ఎల్.డి.పి ప్రోగ్రాంను పైలెట్ ప్రాతిపదికన చేపట్టారు.

**ఆర్.ఎల్.డి.పి ఉద్దేశాలు** :

1 **భూ/భూసార అభివృద్ధి:** భూసారం పెంచడం, నేల, నీటిని నిలుపుకునే సామర్థ్యం పెంచడం

2 **బయోమాస్ ఇచ్చే చెట్లు పెంచడం :** మేత, కలప, వంటచెరుకు, ఎరువాకు, పండ్లు ఇచ్చే రకరకాల చెట్లను పొలం గట్లపై సరిహద్దుల్లో పెంచడం

3 **పంటలు, వ్యవసాయ వ్యవస్థలో మార్పులు తేవడం :** ఎప్పుడు పెట్టే పంటలే కాకుండా, మేత నిచ్చేవి, ఆదాయాన్ని ఇచ్చే పూల, పండ్ల చెట్లు, అంతర పంటలు వేయడం, పంటమార్పిడులు, మిశ్రమ పంటలు ప్రోత్సహించడం.

**కూలి పని కలిగించడం, సుస్థిర ఆస్తులను నిర్మించడం**

## ప్రోగ్రాం జరిగే జిల్లాలు / గ్రామాలు

మహబూబ్‌నగర్ జిల్లాలోని 3 మండలాలు, అనంతపురం జిల్లాలోని 2 మండలాలకు చెందిన 20 గ్రామాలు

**కాల పరిమితి:**

ఐదేళ్లలో ఎంపిక చేసిన బ్లాకులో పూర్తి భూమిని అభివృద్ధిపర్చడం. సర్వే నంబరు వారిగా ఆ భూమిలో అభివృద్ధి పనులు జరపడం. దీనికోసం ఒక్కొక్క గ్రామంలో సుమారు 250 ఎకరాలు (100 హెక్టారులు) బ్లాకుగా గుర్తించి అభివృద్ధి పనులు చేపడతారు.

ఎంపికచేసిన 250 ఎకరాల బ్లాకులో పక్క పక్కనే పొలాలు ఉన్న 15-20 మంది రైతులను గ్రూపులుగా చేసి, వారి పర్యవేక్షణలో అభివృద్ధి పనులు సర్వే నంబరు వారిగా చేపడుతారు. చేపట్టే పనులు 8 చిన్న ప్రాజెక్టులలో భాగంగా అమలువుతాయి. ఎంపిక చేసిన బ్లాకులో ఏం పనులు చేయవచ్చనే విషయాన్ని క్షేత్ర సందర్శన ద్వారా నిర్ణయిస్తారు. ఇలా చేపట్టే పనులు ఆ బ్లాకు పరిధిలోని కూలీలకు 100 రోజులు పని కల్పించేవిగా ఉంటాయి. ఇలా ప్రతి ఆవాసంలో ఒక బ్లాకు ఉంటుంది, ఆ బ్లాకులో ప్రాజెక్టులు ఉంటాయి. ప్రతి ప్రాజెక్టులు నిర్ణయించిన మేరకు కొన్ని పనులు ఉంటాయి. ప్రతి పనికి ఇన్‌పుట్ డేటా షీట్లు ఉంటాయి.

## బ్రోచర్

**ఆర్.ఎల్.డి.పి ప్రక్రియలు:**

- గుర్తించిన గ్రామములో దాదాపుగా 250 ఎకరాల బ్లాకును గుర్తించడం.
- ప్రాజెక్ట్ మోడ్ ప్లాన్ (పి.ఎం.పి ప్లాన్) లో గుర్తించిన బ్లాకును అవసరం మేరకు మార్పులు చేర్పులు చేసి, ఆర్.ఎల్.డి.పి లో వాడు కోవచ్చు.
- సర్వే నంబర్లను కెడస్టల్ మాపు, అడంగల్ సహాయంతో సరిచూసకొని, కెడస్టల్ మాపు లో బ్లాకు సరిహద్దులను గుర్తించాలి.
- బ్లాకులో వచ్చిన సర్వేనంబరు వారిగా రైతులను గుర్తించి, లిస్ట్ తయారు చేయాలి.
- పక్క పక్కనే పొలాలు ఉన్న రైతులు 15×20 మందిని గ్రూపులుగా చేసి ప్రతి గ్రూపు నుండి లీడర్‌లను ఎన్నిక చేయాలి.
- ఈ రైతులకు ఆర్.ఎల్.డి.పి కార్యక్రమముపై అవగాహన కలిగించాలి.
- ఆర్.ఎల్.డి.పి కమిటీని ఏర్పాటు చేసుకోవాలి.
- పర్‌స్పేక్టివ్ ప్రణాళిక, వార్షిక ప్రణాళిక తయారీ
- ఇజిఎస్‌లో లేబర్ బడ్జెట్‌కు అనుగుణంగా పై రెండు ప్రణాళికలకు అనుమతి పొందటం
- రైతు గ్రూపుల డిమాండు మేరకు పనులను ప్రారంభించటం, గ్రామస్థాయి ప్రజా సంఘం (ఆర్ఎల్‌డిపి కమిటీ) నుండి పనులకు ఆదేశాలు పొందటం
- పనులను అమలు పరచడం.
- పనుల పర్యవేక్షణ, మూల్యాంకనం

## గ్రామం ఎంపికకు చూడాల్సిన అంశాలు:

గ్రామాలను ఎంపిక చేసే పద్ధతి: ఉపాధి హామీ పథకం సిబ్బంది ఈ పథకం కింద 20 గ్రామాలను ఎంపిక చేయాలి. ఇట్లా ఎంపిక చేసే సమయంలో కరువు కవచం (ఎపిడయి) లేదా మండల మహిళా సమాఖ్య సిబ్బందితో కలిసి గ్రామాలను ఎంపిక చేయాలి.

### ప్రామాణికాలు:

- పనులను ఎక్కువగా ప్రజలు అడిగిన గ్రామం
- మెట్ట భూములు ఎక్కువగా ఉండటం
- పేద ప్రజలు అధికంగా ఉండటం
- గ్రామ సంఘం బలమైన శక్తిగా ఉండటం
- రాజకీయ సహకారం ఎక్కువగా ఉన్న గ్రామం
- ఉపాధి హామీ పనులు తక్కువగా జరిగిన గ్రామం
- పక్క పక్కన ఉండే గ్రామాలు
- వాటర్‌షెడ్ ఉన్నా లేకున్నా
- పట్టణాలను మినహాయించాలి
- వర్షాధార భూములు ఎక్కువగా ఉండటం

## 5.2 బ్లాకులను ఎంపిక చేసే విధానం

- పిఎంపి కింద ఇప్పటికే ఎంపిక చేయబడిన బ్లాకు
- కనీసం 50 శాతం భూమి వ్యవసాయానికి అనుగుణంగా ఉండే బ్లాకు
- ఎక్కువ వర్షాధార భూములు కలిగి ఉన్న బ్లాకు
- ఎస్సీ, ఎస్టీలకు చెందిన చిన్న, సన్నకారు రైతులకు సంబంధించిన భూమి ఉన్న బ్లాకు
- బ్లాకులో అరుదుగా ఎవరికైనా 5 ఎకరాల కన్న ఎక్కువ భూమి ఉన్నట్లయితే ఆ ఎక్కువ ఉన్న భూమిని మినహాయించకుండా ఈ బ్లాకులోనే కలిపి వేయడం

**బ్రోచర్**

- బ్లాకుని మార్కు చేసేటప్పుడు ఒక సర్వే నెంబరుకు సంబంధించిన అన్ని ఉప సంఖ్యలను బ్లాక్‌లో పొందుపరచాలి
- బ్లాకులో ఉన్న అన్ని సర్వే నెంబర్ల భూమిని తీసుకోవాలి. ఏ ఒక్కసర్వే నెంబర్ గల భూమిని వదిలి పెట్టరాదు
- బ్లాకులో ఉన్న ప్రతి రైతు ఈ ఆర్ఎల్‌డిపిలో లబ్ధిదారుడై ఉండాలి.

## రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేయడం

- రైతులను ఆర్ఎల్‌డిపిపై చైతన్యపరచడం
- పక్క పక్కన ఉన్న భూముల రైతులను 15 నుండి 20 మందిని కలిపి ఒక గ్రూపుగా ఏర్పాటు చేయాలి
- ప్రతి గ్రూపుకు మొదటి, రెండవ లీడర్లను ఎంపిక చేయడం
- ప్రతి గ్రూపు వారి బ్లాకులో జరిగిన పనులు గురించి, అనుభవాల్ని పంచుకోవడం గురించి, తరువాత జరగాల్సిన పనులకు సంబంధించిన ప్రణాళికలు తయారు చేయడం గురించి ప్రతి 15 రోజులకు లేదా 30 రోజులకు ఒకసారి సమావేశం జరిగేటట్లు చూడటం
- అందరూ కలిసి మాట్లాడుకోవడం వల్ల జరిగిన పనులకు తరువాత జరగాల్సిన పనులకు బలం చేకూరుతుంది
- గ్రూపులుగా ఏర్పడటం వల్ల అందరూ కలిసి పని చేసుకోవడం, అందరు కలిసి మార్కెటింగ్ కూడా చేయవచ్చు

## ఆర్ఎల్‌డిపి కమిటీ ఏర్పాటు:

ఆర్ఎల్‌డిపి పనులను సక్రమంగా, బలంగా గ్రామాల్లో అమలు జరపటానికి గ్రామస్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. ఈ కమిటీలో ఏరియా గ్రూపు లీడరు, పంచాయితీ ప్రతినిధులు, లేబర్ ప్రతినిధులు, గ్రామ సంఘం ప్రతినిధులు ఉంటారు. పంచాయితీ తరపున ఈ కమిటీ పనులను చేయడానికి అనుమతి ఇస్తుంది. ఈ కమిటీ ప్రతినెలా ఒకసారి ఆర్ఎల్‌డిపిపై చర్చించడానికి సమావేశం అవుతుంది.

## ఆర్ఎల్‌డిపి ప్రణాళిక కోసం సాంకేతిక బృందం ఏర్పాటు:

ఆర్ఎల్‌డిపి పనుల ప్రణాళికను తయారు చేయడానికి ఒక సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేయాలి. ఈ బృందంలో సాంకేతిక సహాయకులు (టిఎ), క్షేత్ర సహాయకులు (ఎఫ్ఎ), కమ్యూనిటీ రిసోర్స్‌పర్సన్ (సోషల్ మొబలైజర్స్ ఆర్ఎల్‌డిపిపై శిక్షణ పొందిన ఒక రిసోర్స్‌పర్సన్ (పిఆర్‌పి), అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి (ఎపిఓ) ఉంటారు.

## బృందం నిర్వహించాల్సిన పాత్ర:

- క్యాడస్ట్రాల్ మ్యాపులు, అడంగల్స్, పిఎంపి (ప్రాజెక్టు మోడ్ కార్యక్రమం) ప్రణాళిక, ఒకరోజు ముందుగా సిద్ధంగా ఉంచుకోవాలి.
- ఆర్‌డిపి పథకంపై రైతులను చైతన్యవంతం చేయటం
- రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేయటం

## చేయాల్సిన పనులు:

- ఆర్ఎల్‌డిపిలో జరగాల్సిన పనులను కొన్ని సబ్ గ్రూపులుగా చేశారు
- ప్రతి బ్లాకులో సర్వే నెంబరు వారీగా రైతులకు అవసరమయ్యే పనులను క్రమపద్ధతిలో తయారు చేయాలి
- ఈ ఎంపిక చేసిన ఆర్ఎల్‌డిపి పనులను ఉపాధి హామీ పథకంలో భాగంగా పూర్తి చేయాలి.

## సెషన్ - 7

**అంశం:**

వర్షాధార భూములలో ఉన్న ఇబ్బందులు, వాటికి పరిష్కార మార్గాలు

**వ్యవధి:**

1.30 నిమిషాలు

**శిక్షణా మెటీరియల్:**

ఈ సమస్య తీరెదెలా? ఫ్లెక్సీ పనులను సూచించే ఫోటోలు

**ఉద్దేశం:**

- ఈ సెషన్ ముగిసిన తరువాత అభ్యాసకులు
- వర్షాధార భూములలో ఉన్న ఇబ్బందులను వివరించగలుగుతారు
- వర్షాధార భూముల అభివృద్ధికి పరిష్కార మార్గాలు వివరించగలుగుతారు

**పద్దతి:**

ఈ సమస్య తీరెదెలా?

**పద్ధతి వివరణ:**

చిన్న గ్రూపులుగా చేసి ప్రతి గ్రూపుకూ ఈ సమస్య తీరెదెలా? చార్టు ఇవ్వాలి. ఆ చార్టును చూసి ఆ భూముల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గుర్తిస్తారు. వాటికి పరిష్కార మార్గాలు గుర్తిస్తారు.

## శిక్షణా విషయాలు

వర్షాధార భూముల్లో ఉన్న ఇబ్బందులను సమస్యలను తీర్చుకోవడానికి రకరకాల పనులు అవసరమని గుర్తిస్తారు. ఆ పనుల్లో కొన్ని ఇదివరకే వాటర్‌షెడ్ అభివృద్ధి పథకం, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇప్పటికే అమలు జరుగుతున్న పనులు. కానీ వీటితోపాటు ఇంకా చాలా పనులు గుర్తిస్తారు. ఇలాంటి పనులు ప్రస్తుతం ఉన్న ఈ పథకాల ద్వారా అమలు కావడం లేదు. కానీ వర్షాధార భూముల్లో ఉన్న ఇబ్బందులను ఎదుర్కొని, వాటిని ఉత్పాదక వనరులుగా మార్చాలంటే, ఇలాంటి పనులు కూడా చాలా అవసరం. అందుకే వాటిని సమగ్రంగా అభివృద్ధి చేయాలంటే ఈ పనులు చేపట్టాలి.

### ఇవ్వాల్సిన రీడింగ్ మెటీరియల్:

### ఫెసిలిటేటరు సూచనలు:

- పనుల కోణం/ చట్రం నుండి కాకుండా అభ్యాసకులు రైతులు లాగా ఆలోచించి పరిష్కారాలను సూచించేలా ప్రోత్సహించాలి
- గుర్తించిన ఈ పనులలో ఇప్పటికే గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అమలు జరుగుతున్న పనులు ఏవో అభ్యాసకులు గుర్తించాలి. అదేవిధంగా ఉపాధి హామీ పథకం కింద అమలు కాని పనులు పద్ధతులు కూడా గుర్తించగలగాలి
- ఒకరి పొలంలో సమస్య తీరాలంటే ఆ పొలంలో మాత్రమే పనులు చేస్తే సరిపోదు అనే విషయం గుర్తించాలి

### ఫెసిలిటేటరు తీసుకోవలసిన జాగ్రత్తలు:

- అభ్యాసకుల సంఖ్యను బట్టి గ్రూపులు చేయాలి. కావలసినన్ని పరికరాలు అనగా ఫ్లెక్సీ, ఫోటోలు సమకూర్చుకోవాలి
- సాధ్యమైనన్ని ఎక్కువ పనులు గుర్తించేలా ప్రోత్సహించాలి

ప్లెక్సీ

## "ఈ సమస్య తీరేదెలా??!!" అంశాలు

ప్రతి సంవత్సరం ఎరువు వేస్తాను, వర్షం వస్తే కొట్టుకుపోతుంది

ఎన్నో ఏళ్ళుగా పడావు/ బీడుగా ఉంది. ఏ పనీ చేయలేదు

మట్టికట్ట తెగిపోయింది.  పంట తొందరగా ఎండిపోతుంది

రాళ్ళు రప్పలు ఉన్నాయి. ఎన్నిసార్లు యూరియా వేసినా నేల గట్టిగా ఉంది

సాయన్న కట్టలలో నీళ్ళు, అలుగు నీళ్ళు నా పొలంలోకి వస్తున్నాయి.  కాలువ పెద్దగా అవుతోంది

ఏ మందూ పని చేయలేదు. పురుగులూ రోగాలు అదుపులోకి రావడం లేదు

పంట బాగా పండింది.  కానీ పశువులకు గడ్డి లేదు, అమ్మేశాను

గట్లపై చెట్ల నీడ పడి పంట దిగుబడి రాదు

పళ్ళ చెట్లు పెట్టి బోరు వేశాను.  నీళ్ళు ఎన్ని రోజులు వస్తాయో?

ముళ్ళపొదలు ఉన్నాయి.  భూమి కూడా గట్టిగా ఉంది

ఊటకుంట ఉంది కానీ పూడిపోయింది

పక్కనున్న రాజయ్య బోరు వేస్తే నా బోర్లో నీళ్ళు తగ్గాయి

భూమి సారంగా లేదు.  ఎంత వర్షమొచ్చినా రెండు అంగుళాలు కూడా తడవదు

ప్రతి సంవత్సరం వేరుశనగే వేస్తాను, డిఎపి యూరియా కూడా వేశాను, కానీ దిగుబడి రాలేదు

ఒక్క తడి ఇస్తే పంట నిలబడుతుంది, నీళ్ళు లేవు


ఈ సమస్య తీరేదెలా ...?
వర్షాధార భూముల అభివృద్ధి
WASSAN

## సెషన్ - 8

**అంశం:**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోని ప్రాజెక్టు మోడ్ ప్లానింగ్ (పిఎంపి), వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం (ఆర్ఎల్డిపి) మధ్య ఉన్న తేడాలు

**వ్యవధి:**
45 నిమిషాలు

**శిక్షణా మెటీరియల్:**
గ్రామీణాభివృద్ధి శాఖ, ఆంధ్రప్రదేశ్ వారి ప్రాజెక్టు పద్ధతిలో ప్రణాళికల తయారీపై కరదీపికలోని కొన్ని అంశాలు
ప్రాజెక్టు మెడ్ ప్లానింగ్ (పిఎంపి), వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం (ఆర్ఎల్డిపి) మధ్య ఉన్న తేడాలు

**ఉద్దేశం:**

- ఈ సెషన్ ముగిసిన తరువాత అభ్యాసకులు
- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా భూముల అభివృద్ధికి ప్రవేశపెట్టిన ప్రాజెక్టు మోడ్ ప్లానింగ్ (పిఎంపి)ను వివరించగలుగుతారు
- వర్షాధార భూముల సమగ్ర అభివృద్ధికి చేపట్టనున్న వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం (ఆర్ఎల్డిపి)లో ముఖ్యమైన అంశాలను వివరించగలుగుతారు
- ప్రాజెక్టు మోడ్ ప్లానింగ్ (పిఎంపి), వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం (ఆర్ఎల్డిపి) మధ్య ఉన్న తేడాలు వివరించగలుగుతారు

**పద్ధతి: మ్యాట్రిక్స్**

**పద్ధతి వివరణ:**

ముందుగా ప్రాజెక్టు పద్ధతిలో ప్రణాళికల తయారీ గురించి వివరించాలి.ఇందులో ప్రాజెక్టు పద్ధతి ఉద్దేశాలు, ప్రణాళిక తయారు చేసిన విధానం, అనుమతించిన పనులు వివరించాలి

వర్షాధార భూముల్లో ఉన్న సమస్యలను అధిగమించి వాటిలో భూసారం, వాటి ఉత్పాదక శక్తి పెంచాలంటే ఈ పనులు సరిపోవు. ఇంకా అదనంగా కొన్ని పనులు, పద్ధతులు పాటించాలని

ఇంతకుముందు సెషన్‌లో చర్చించాం. కాబట్టి ఆ పనులు పద్ధతులు చేయడం ద్వారా వర్షాధార భూములను అభివృద్ధి చేయాలి. ఈ ఆర్‌ఎల్‌డిపి పథకానికి, ప్రాజెక్టు మోడ్ ప్లానింగ్‌కు ఉన్న తేడాలను మ్యాట్రిక్స్ సహాయంతో వివరించాలి.

వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమంలో చేపట్టే వివిధ పనులు వివరించాలి

## శిక్షణా విషయాలు

- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోని ప్రాజెక్టు మోడ్ ప్లానింగ్ ఉద్దేశాలు
- ప్రాజెక్టు పద్ధతిలో ప్రణాళికలు తయారు చేసిన విధానం
- ప్రాజెక్టు పద్ధతిలో ప్రణాళికల తయారీలో గుర్తించిన వివిధ రకాల పనులు
- వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమంలో ముఖ్యమైన అంశాలు
- ప్రాజెక్టు మోడ్ ప్లానింగ్, వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం మధ్య ఉన్నతేడాలు
- వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమంలో చేపట్టే వివిధ రకాల పనులు

## ఇవ్వాల్సిన రీడింగ్ మెటీరియల్:

- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోని ప్రాజెక్టు మోడ్ ప్లానింగ్ ఉద్దేశాలు, గుర్తించిన వివిధ రకాల పనులు, వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమంలో అదనంగా చేపట్టే వివిధ రకాల పనులు
- ప్రాజెక్టు మోడ్ పనులు, ఆర్‌ఎల్‌డిపి మధ్య తేడాలు

## ఫెసిలిటేటరుకు సూచనలు:

చాలామందికి ఇదివరకే ఉపాధి హామీ పథకం గురించి అవగాహన ఉన్నప్పటికీ ప్రాజెక్టు మోడ్‌లో ప్రణాళికల తయారీ గురించి తెలియకపోవచ్చు. కాబట్టి ప్రాజెక్టు మోడ్ గురించి అవగాహన కల్పించి తరువాత వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం గురించి వివరించాలి.

ఇజిఎస్, పిఎంపి, ఆర్‌ఎల్‌డిపి వేరు వేరు కాదు. పిఎంపి, ఆర్‌ఎల్‌డిపి కొత్త పథకాలు కాదు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోని రెండు ఉద్దేశాలు కూడా సాధించడానికి పథకం అమలు విధానంలో చేసిన మార్పులు మాత్రమే అని వివరించాలి.

వీలయితే ప్రాజెకు పద్ధతిలో ప్రణాళికల తయారీని వివరించడానికి ఇందులో పాల్గొన్న ఒక టిఎ ద్వారా అనుభవాలను చెప్పించగలిగితే ఉపయోగకరంగా ఉంటుంది.

### ఫెసిలిటేటరు తీసుకోవలసిన జాగ్రత్తలు:

అభ్యాసకులలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ఎంతమందికి కనీస అవగాహన ఉందో కొన్ని ప్రశ్నల ద్వారా తెలుసుకోవాలి. ఉదా: ఉపాధిహామీ పథకం ఉద్దేశాలు ఏమి? రాజీలేని సూత్రాలు ఏవి? ఏయే పనులు చేపట్టారు.

ఆర్ఎల్డిపి ద్వారా ప్రతిపాదిస్తున్న వివిధ రకాల పనులు/ కార్యక్రమాలు, అమలు చేయవలసిన అంశాలను కొంచెం కూలంకుషంగా చర్చించడం వల్ల ఉపయోగకరంగా ఉంటుంది.

**బ్రోచర్**

**ఉపాధి హామీ పథకంలో భాగంగా అమలు చేసే వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం కింద చేపట్టు పనులు**

| పిఎంపిలో అనుమతించిన పనులు | ఆర్‌ఎల్‌డిపిలో ప్రతిపాదించదగిన పనులు |
|---|---|
| 1. ఎల్‌డిపి – భూ అభివృద్ధి ప్రాజెక్టు<br>– సర్కారు తుమ్మ చెట్లు తొలగించడం<br>– పొదలు తొలగించడం<br>– బండరాళ్ళు తొలగించడం<br>– రాతి కట్టలు నిర్మించడం<br>– భూమి చదును చేయడం<br>– చెరువు మట్టి వేయడం<br>– భూమి లోతుగా దున్నడం<br>– మట్టికట్టలు వేయడం<br>– ఫారంపాండ్ | ఆర్‌ఎల్‌డిపిలో కూడా ఈ పనులన్నీ ప్రతిపాదించబడినవి. వీటితో పాటు ఆర్‌ఎల్‌డిపి కింద సమస్యాత్మక నేలల పునరుద్ధరణకు ఆర్‌పిఎస్ ప్రాజెక్టు ప్రతిపాదించబడింది.<br>**అందులో పనులు:**<br>– జిప్సం వేయడం<br>– పచ్చిరొట్ట ఎరువులు వేయడం |
| 2. డిఎల్‌టిపి – వంకల్లో చేపట్టు పనులు<br>– సంకెన్ గుంతలు<br>– రాక్‌ఫిల్ డ్యాంలు (ఆర్‌ఎఫ్‌డి)<br>– విడి రాతికట్టలు (ఎల్‌బిఎస్)<br>– డగౌట్ పాండ్<br>– చెక్ వాల్<br>– చెక్ డ్యాం కొత్తది<br>– చెక్ డ్యాం పునరుద్ధరణ<br>– ఊటకుంట/ చిన్న ఊటకుంట (పిటి/ఎంపిటి) కొత్తది<br>– ఊటకుంట/ చిన్నకఊటకుంట (పిటి/ఎంపిటి) పునరుద్ధరణ | ఆర్‌ఎల్‌డిపిలో కూడా ఈ పనులన్నీ ప్రతిపాదించబడినవి. |

## బ్రోచర్

| పిఎంపిలో అనుమతించిన పనులు | ఆర్ఎల్డిపిలో ప్రతిపాదించదగిన పనులు |
|---|---|
| 3. సాగునీటి సదుపాయాల ప్రాజెక్టు (ఐఎఫ్పి)<br>- సాగునీటి కోసం కొత్తబావులు<br>- ప్రస్తుతం ఉన్న బావులను లోతు చేయడం | **ఈ పనులతో పాటు ఆర్ఎల్డిపిలో అదనంగా ప్రతిపాదించబడిన పనులు:**<br>- బిందు, తుంపర సేద్యం<br>- పైపులైన్లు వేయడం |
| 4. సుస్థిర వ్యవసాయం ప్రాజెక్టు (ఎస్ఎపి) ఈ ప్రాజెక్టు ఎన్పిఎం గ్రామాల్లో మాత్రమే<br>- ఎరువు గుంత (దిబ్బ ఎరువు తయారీ)<br>- వానపాముల ఎరువు గుంతలు (రింగ్, షెడ్)<br>- చెరువు మట్టి వేయడం | ఎన్పిఎం గ్రామాలతో పాటు అన్ని గ్రామాల్లోనూ అమలు<br>ప్రతిపాదించిన ఇతర పనులు<br>- పచ్చిరొట్ట ఎరువులు<br>- మల్చింగ్<br>- అంతర పంటలు/ మిశ్రమ పంటలు<br>- డిఎఫ్ఎస్ కంపోస్టు గుంత<br>- విత్తన బ్యాంకు |
| 5. కాలువలు, పంట కాలువల ప్రాజెక్టు<br>- పై వెడల్పు 1 మీ. కంటే ఎక్కువ ఉన్న ఫీడర్/ ఫీల్డ్ ఛానల్ నందు పూడిక తీయడం<br>- సాగునీటి కాలవల నుండి గుర్రపుడెక్క తొలగించడం | ఆర్ఎల్డిపిలో కూడా ఈ పనులన్నీ ప్రతిపాదించబడినవి. |
| 6. ఉమ్మడి వనరుల అభివృద్ధి ప్రాజెక్టు<br>- భూసార సంరక్షణ<br>- నీటినిల్వ<br>- మొక్కల పెంపకం (నర్సరీ పెంపకంతో కలిపి)<br>- గడ్డి పెంపకం | ప్రతిపాదించిన ఇతర పనులు<br>- పచ్చదనాన్ని, చెట్లను కాపాడటం<br>- వినియోగదారుల బృందాల ఏర్పాటు, బలోపేతం<br>- గుర్తించిన ఉమ్మడి వనరుల రక్షణకు తగు ఏర్పాట్లు<br>- మొక్కల పెంపకం, గడ్డి పెంపకం |

| పిఎంపిలో అనుమతించిన పనులు | ఆర్ఎల్డిపిలో ప్రతిపాదించదగిన పనులు |
|---|---|
| 7<br><br>**2. నాన్ బ్లాక్ ప్రాజెక్టులు**<br>1. ఉద్యానవన ప్రాజెక్ట<br>- నర్సరీ పెంపకం<br>- కొత్తగా పండ్లతోటల మొక్కలు నాటడం<br>-బ్లాక్ ప్లాంటేషన్ - రైతు భూముల్లో<br>- రబ్బరు నర్సరీ<br>- జీవ ఇంధన ప్లాంటేషన్<br>2. చిన్న తరహా సాగునీటి చెరువుల పునరుద్ధరణ ప్రాజెక్టు<br>- చెరువు కట్టలు బలోపేతం<br>- చెరువు కట్టలకు రివిట్మెంట్ చేయడం<br>- అలుగు మరమ్మతు చేయడం<br>- తూముల మరమ్మతు చేయడం | ఉద్యానవన ప్రాజెక్టు (హెచ్పిపి)<br>- గట్టు మీద 4 రకాల మొక్కల పెంపకం, రక్షణ<br>- 4 రకాల మొక్కలతో నర్సరీ పెంపకం<br>- కొత్తగా పళ్ళ మొక్కల పెంపకం, రక్షణ, నీరు పోయడం<br>- రైతు పొలాల్లో బ్లాక్ ప్లాంటేషన్<br>- జీవ ఇంధన మొక్కల పెంపకం<br>- తుంపర/బిందు సేద్యం - వర్షాధార పళ్ళ తోటలలో |

## బ్రోచర్

| పిఎంపిలో అనుమతించిన పనులు | ఆర్ఎల్డిపిలో ప్రతిపాదించదగిన పనులు |
|---|---|
| 3. అడవుల పెంపకం ప్రాజెక్టు (ప్రభుత్వ భూముల్లో)<br>– బోడి గుట్టలపై అడవుల పెంపకం<br>– బోడి గుట్టలపై చెట్లు నాటడం<br>– ఖండిత కందకాలు<br>– తక్కువ లోతు సిసిటిలు<br>– పశువులను అడ్డుకునే కందకాలు<br>– ప్రభుత్వ/ ఫోరంబోకు భూముల్లో బ్లాక్ ప్లాంటేషన్<br>– రోడ్డుకు ఇరువైపులా మొక్కల పెంపకం<br>– చెరువు శిఖంలో తుమ్మ మొక్కల పెంపకం<br>4. అటవీ సంరక్షణ ప్రాజెక్టు (అటవీ శాఖ ద్వారా) ఎఫ్పిపి<br>– నిరవధిక సమతల కందకాలు (సిసిటిలు)<br>– పశువులను నిరోధించే కందకాలు (సిపిటిలు)<br>– అగ్ని నిరోధక లైన్లు<br>– ఖండిత కందకాలు<br>– గడ్డి పెంపకం<br>5. వరద నియంత్రణ ప్రాజెక్టు (ఎఫ్సిపి)<br>– వరద ప్రాంతాల్లో ఉన్న అవాసాలు, ఇళ్ళ దగ్గర వరద నియంత్రణ కట్టలు వేయడం<br>6. రోడ్డు ప్రాజెక్టు<br>– ఒక వరస డబ్ల్యుబిఎం రోడ్లు సిడి పనులతో కలిపి చేయడం | |

# సెషన్ - 9

**అంశం:**

వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం ప్రణాళిక తయారు చేసే విధానం

**వ్యవధి:**

60 నిమిషాలు

**శిక్షణా మెటీరియల్:**

ప్రాజెక్టు మోడ్ ప్లానింగ్‌లో తయారు చేసిన బ్లాక్ ప్లాన్ 2 బ్లాకులకు సంబంధించినవి

## ఉద్దేశం:

- ఈ సెషన్ ముగిసిన తరువాత అభ్యాసకులు
- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా భూముల అభివృద్ధికిప్రవేశపెట్టిన ప్రాజెక్టు మోడ్ ప్లానింగ్ ప్రణాళిక తయారు చేసిన విధానంను వివరించగలుగుతారు
- తయారు చేసిన ప్రాజెక్టు మోడ్ ప్లానింగ్ ప్రణాళికలో ఉన్న లోపాలు (ప్రక్రియలోనూ, పనులు గుర్తించడంలోనూ, గుర్తించిన పనులలోనూ) వివరించగలుగుతారు
- వర్షాధార భూముల సమగ్ర అభివృద్ధికి చేపట్టనున్న వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమంలో ప్రణాళిక తయారు చేయాల్సిన విధానాన్ని వివరించగలుగుతారు

## పద్ధతి:

తయారు చేసిన ప్రణాళిక విశ్లేషణ

## పద్ధతి వివరణ:

- అభ్యాసకులను చిన్న గ్రూపులుగా చేయాలి.  ఒక్కో గ్రూపుకు ఒక బ్లకు ప్రణాళిక ఇవ్వాలి
- తయారు చేసిన ప్రణాళికతో పాటు ఈ విషయాలు బాగా చదివి అర్థం చేసుకోవాలి
- ప్రణాళిక తయారు చేయాల్సి విధానం, (గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాల ప్రకారం)

- ప్రణాళిక తయారు చేసిన విధానం (తయారు చేసిన వారి అభిప్రాయం ప్రకారం)
- తదనంతరం ఈ అంశాలు విశ్లేషించాలి
- ప్రణాళిక తయారు చేయడంలో పాటించిన ప్రక్రియలు
- ప్రణాళిక తయారు చేయడంలో పాల్గొన్నారు
- తయారు చేసిన ప్రణాళికలో గుర్తించిన పనులు
- చిన్న గ్రూపుల్లో చర్చించిన తరువాత అందరికీ ప్రజంటేషన్ చేయాలి
- ప్రజంటేషన్‌లు పూర్తయ్యాక ఈ ప్రక్రియలు, ప్రణాళిక తయారు చేసిన విధానం సరిపోతుందా అని ప్రశ్నించాలి
- దీనిని ఇంకా మెరుగుపరచాలి కాబట్టి చిన్నగ్రూపులు ప్రణాళికలో ఈ విశ్లేషణలు చేసి ప్రజంట్ చేయాలి
- ప్రణాళిక తయారీ ప్రక్రియలో గమనించిన లోపాలు పాటించాల్సిన ప్రక్రియలు
- పనులను గుర్తించడంలో ఉన్న లోపాలు, పనులు గుర్తించాల్సిన విధానం
- వర్షాధార భూములను ఉత్పాదక వనరులుగా అభివృద్ధి చేయడానికి ఇంకా గుర్తించదగిన పనులు

## శిక్షణా విషయాలు

- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోని ప్రాజెక్టు మోడ్ ప్లానింగ్ చేసే విధానం
- ప్రాజెక్టు పద్ధతిలో ప్రణాళికలు తయారు చేసిన విధానం, పాల్గొన్నవారు
- ప్రాజెక్టు పద్ధతిలో తయారు చేసిన ప్రణాళికలో గుర్తించిన వివిధ రకాల పనులు
- వర్షాధార భూముల అభివృద్ధికి చేపట్టాల్సిన వివిధ రకాల పనులు

## ఇవ్వాల్సిన రీడింగ్ మెటీరియల్:

కమీషనర్, గ్రామీణాభివృద్ధి శాఖ వారు తయారు చేసిన ప్రాజెక్టుపద్దతిలో ప్రణాళికల తయారీపై కరదీపిక

## ఫెసిలిటేటరు సూచనలు:

- ఈ సెషన్ చాలా ముఖ్యమైంది. ఇదివరకే ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రాజెక్టు పద్ధతిలో

ప్రణాళికలను తయారుచేశారు. కానీ అందులో గుర్తించిన పనులు వర్షాధార భూముల్లో ఉత్పాదకత పెంచడానికి సరిపోవు. కాబట్టి అదనంగా పనులు గుర్తించడానికి ప్రస్తుత వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం ప్రతిపాదించబడింది.

- ఇదివరకే గుర్తించిన ఎంపిక చేసిన బ్లాకులోనే అదనంగా పనులను గుర్తించాలి. కాబట్టి ఆ బ్లాకులో ప్రణాళిక తయారు చేసిన విధానం, పాటించిన ప్రక్రియలు, గుర్తించిన పనులు తెలుసుకోవడం చాలా ఉపయోగకరం.
- ఈ సెషన్ ద్వారా వర్షాధార భూముల్లో ప్రణాళిక తయారు చేయడంలో పాటించాల్సిన వివిధ ప్రక్రియలు, గుర్తించాల్సిన వివిధ పనులను స్పష్టంగా వివరించగలగాలి.

**ఫెసిలిటేటరు తీసుకోవలసిన జాగ్రత్తలు:**

పిఎంపిలో వాస్తవంగా తయారు చేసిన ఒక బ్లాకు ప్రణాళికను విశ్లేషిస్తే అందులో ఉన్న ప్రక్రియలు, పాటించిన విధానం, గుర్తించిన పనులు మొదలైన విషయాలను అభ్యాసకులు సులువుగా అర్థం చేసుకుంటారని, ఆర్ఎల్‌డిపి ప్రణాళికను సమర్ధవంతంగా తయారు చేయడానికి ఈ అవగాహన బాగా ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో ఈ సెషను నిర్వహించాలి. అంతేకానీ తయారు చేసిన ప్రణాళికలో తప్పులను వెదకటానికి కాదు.

## బ్రోచర్

### ప్రాజెక్టు పద్ధతి - ప్రణాళిక తయారి

ప్రణాళికా బృందంలోని సభ్యులు జిల్లా స్థాయి మరియు మండల స్థాయిలో ఇవ్వబడిన సామాగ్రి / పరికరాలు / సమాచారంతో తమకు ఇవ్వబడిన షెడ్యూలు ప్రకారం ఆవాసాలను సందర్శించాలి. ఒక ఆవాసానికి వెళ్ళిన తరువాత చేయవలసిన పనులు ఈ క్రింద పేర్కొనడమైనది.

### మొదటి రోజు

ఈ రోజు కార్యక్రమాన్ని రెండుగా విభజించవచ్చు. ఒకటి గ్రామసభకు ముందు చేసేవి. రెండవది గ్రామసభలో చేసేవి.

1. గ్రామ సభకు ముందు చేసే పనులు

### అ.ఆవాసాల గుర్తింపు

1. ఆవాసం వున్నటువంటి గ్రామపంచాయతీకి వెళ్ళి అక్కడ సర్పంచి, కార్యదర్శి, వి.ఆర్.ఓ ఇతరులతో కలిసి పంచాయతీలోని వివిధ ఆవాసాల పరిధిని మ్యాపు మీద గుర్తించాలి. (ఇదమిద్ధంగా అయినా)
2. ప్రతి ఆవాసం యొక్క విస్తీర్ణం తెలుసుకోవాలి.
3. రెవెన్యూ రికార్డుల ఆధారంగా మ్యాపు మీద ఆ ఆవాసంలో ఉన్న పేదల భూముల గుర్తింపు చేయాలి (5 ఎకరాల వరకు భూమి వున్న వారి వివరాలు).
4. గ్రామ పంచాయతీలో ఈ పని చేస్తున్నప్పుడు వెళ్ళబోయే ఆవాసం నుండి పంచాయతీ సభ్యులు (వార్డు మెంబరు, యం.పి.టి.సి) గా వున్న వారిని కూడా భాగస్వాములను చేయాలి.
5. సాధ్యమైనంత వరకు, వెళ్ళబోయే ఆవాసంలో ఎన్ని బ్లాకులు రావచ్చు? ఏ బ్లాకును 2008 – 09 సంవత్సరములో చేపట్టాలి? అనే అంశంపై ఒక అవగాహన, ఆ ఆవాసానికి వెళ్ళకముందే రావాలి.

### ఆ. ఆవాసంను ప్రణాళికా బ్లాకులుగా విభజించి, ప్రాధాన్యతాక్రమం గుర్తించడం

1. సాంకేతిక బృంద సభ్యులు గ్రామ కెడస్ట్రల్ మ్యాపును (నక్ష/విలేజ్ మ్యాప్) తీసుకుని దానిలో ఆవాస ప్రాంతాలను ముందుగా గుర్తించాలి. పిదప, ఆయా ఆవాసాలకు సంబంధించిన ప్రాంతాలను పటము ద్వారా తెలుసుకోవాలి.

2. ఇప్పుడు ఎత్తునుండి పల్లం (రిడ్జ్ నుండి వ్యాలి) పద్ధతిలో ఆవాస ప్రాంతాన్ని 250 ఎకరాల విస్తీర్ణం కల ప్రణాళికా బ్లాకులుగా విభజించాలి. అవసరమయిన చోట సహజ సిద్ధమయిన హద్దులు అనగా రహదారులు, వాగులు, వంరకల ద్వారా ఆవాసాన్ని ప్రణాళిక బ్లాకులుగా విభజించుకోవాలి. ఇటువంటి బ్లాకులకు స్థానిక పేర్లు ఉంటాయి. వాటినే అనుసరించవచ్చు.

3. అలా విభజించుకున్న ప్రణాళిక బ్లాకులలో ముందుగా అసైన్డ్ భూములను గుర్తించి సర్వే నెం. వారీగా వాటి విస్తీర్ణాన్ని కూడా పటంలో రాసుకోవాలి. అదే విధంగా సాగులో వేలని వేదల భూముల విస్తీర్ణాన్ని కూడా సర్వే నెం. వారీగా పట్‌లో రాసుకోవాలి. తరువాత ప్రతి ప్రణాళిక బ్లాకులో గల అసైన్డ్ భూములు / సాగులో లేని పేదల భూముల విస్తీర్ణాన్ని లెక్కగట్టి, ఏ బ్లాకులో అయితే ఈ రకమయిన భూములు అధికంగా ఉంటాయో దానిని మొదటి ప్రాధాన్యతా బ్లాకుగా గుర్తించాలి. అదేవిధంగా మిగిలిన ప్రణాళిక బ్లాకులకు ప్రాధాన్యతా క్రమం నిర్ణయించాలి.

### ఇ. లేబరు బడ్జెట్ తయారు చేయుట

ఆవాసం వారీగా ఉపాధి హామీ పనులకు ఇంత వరకు హాజరయిన అత్యధిక కూలీ కుటుంబాల సంఖ్య ఆధారంగా లేబరు బడ్జెట్ తయారు చేసుకోవాలి.

లేబరు బడ్జెట్ = ఇంతవరకు హజరయిన అత్యధిక కూలీ కుటుంబాల సంఖ్య x 100 రోజులు x 130 రూపాయలు

తరువాత "బ్లాక్ ఇన్‌పుట్ డేటా షీట్" లోని ఆవాస ప్రాంతానికి సంబంధించిన సాధారణ సమాచారం మరియు బ్లాకుకు సంబంధించిన సవివర సమాచారం, బ్లాకులో ప్రభుత్వ/ఉమ్మడి/అటవీ భూముల వివరాలను తెలుసుకుని ఇవ్‌పుట్ డేటా షీటులో నింపాలి.

## బ్రోచర్

గ్రామ సభలో నిర్వహించడానికి తగిన ఆదేశాలు యం.పి.డి.ఒ గ్రామ పంచాయతీ కార్యదర్శులు ద్వార తెలియ జేసి వుంటారు. ముఖ్యంగా కూలీలు ఇందులో పాల్గొనే విధంగా చూడాలి. ఒక గ్రామ పంచాయతీకు ఒక్క గ్రామ సభ నిర్వహించాలి. ఆ పంచాయతీలో ఎన్ని ఆవాసాలున్నా ఈ ఒక్క గ్రామ సభలోనే వాటిలో తీసుకోబోయే బ్లాకులు, ప్రాజెక్టుల గుర్చించి చర్చించాలి. అయితే చర్చ ఆవాస ప్రాంతం వారిగా (ఒక దాని తరువాత ఒకటి) జరిగితే గ్రామ సభ తీర్మానాలు తీసుకోవడం సులభంగా వుంటుంది.

ఈ గ్రామ సభలో ఆవాసాల వారిగా ప్రస్తుతం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు, పనుల షేల్ఫ్, ముంగించ గలిగిన పనులు, పని దినాల కల్పన మున్నగు అంశాలను యం.పి.డి.ఒ/ ఎ.పి.ఓ వివరించాలి. ఈ వివరణ ఏఏ అంశాలపై వుంటుందో దాని నమూనా అనుబంధం-5 లో జత చేయడమైనది.

అయితే ఒక మండలంలో ఒకేసారి రెండు/మూడు బృందాలు ప్రణాళికా తయారీలో వుంటాయి. కాబట్టి యం.పి.డి.ఓ, ఎ.పి.ఓ ఈ బాధ్యతలు పంచుకోవాల్సి వుంటుంది. అవసరమైనచోట ఈ.ఓ. (పి.ఆర్.ఆర్.డి)ల సేవలు కూడా వినియోగించుకోవలెను. అయితే యం.పి.డి.ఓలు వారికి తగిన శిక్షణ తమ పరిధిలోనే ఏర్పాటు చేసుకోవాలి.

ముందుగా తయారు చేసుకున్న విధంగా ప్రతి ఆవాసంలోని భూమి విస్తీర్ణం, ఎన్ని బ్లాకులుగా చేయవచ్చు. ఈ సంవత్సరానికి ఏ బ్లాకును ఎంపిక చేయాలి. మొదలగు అంశాలపై ఆవాసం వారిగా చర్చ జరగాలి. ఈ చర్చలో ఆ ఆవాస ప్రాంతపు వార్డు సభ్యులు, యం.పి.టి.సి. మొదలగు వారు చురుకుగా పాల్గొనేట్టు చూడాలి.

గ్రామ సభలో వీలైనంత మంది కూలీ కుటుంబాలు చిన్న/సన్నకారు రైతులు, పేదలు పాల్గోనేలా చూడాలి. ఇందుకు క్షేత్ర సహాయకుడు, మేట్‌లు బాధ్యత వహించాలి. యం.పి.డి.ఓ, ఎ.పి.ఓ., ఈ.ఓ. (పి.ఆర్.ఆర్.డి)లు చర్చను ప్రారంభించి ప్రస్తుతం ఇ.జి.యస్. అమలులో వున్న లోటు పాట్లును వివరించి, ప్రాజెక్టు పద్దతి ద్వారా ఎలా వీటిని అధిగమించవచ్చో తెలియజేయాలి. దానిపై చర్చకు ఆహ్వానించాలి. అలాగే 11 రకాల ప్రాజెక్టులు, వాటిలో ప్రాధాన్యతా క్రమం, ప్రతి ప్రాజెక్టులో ఏఏ పనులు చేపట్టవచ్చో తెలియజేయాలి. దానిపై చర్చ జరపాలి.

గ్రామ సభలో చర్చ ఫలితంగా గ్రామ సభ తీర్మానం తీసుకోవాలి. ఈ తీర్మానం నమూనాను అనుబంధం-6 లో జత చేయడమైనది. (యం.పి.డి.ఓలు ఇలాంటి తీర్మానం కాపీలను తగినన్ని చేయించి, సాంకేతిక సహాయకులకు గ్రామ కార్యదర్శులకు / అందజేయాలి).

ఈ చర్చ సమర్ధవంతంగా నడిపించడానికి యం.పి.డి.ఒ./ఎ.పి.ఓ. ఆ ఆవాసానికి సంబంధించిన పూర్తి సమాచారం (ఎన్ని జాబ్ కార్డులు, ఎంత మంది రిపోర్టు చేశారు, పోయిన సంవత్సరం కల్పించిన పనిదినాలు, మొ॥నవి) తమతో ఉంచుకోవాలి. దాని ఆధారంగా ప్రాజెక్టు పద్ధతి యొక్క అవసరాన్ని నొక్కి వక్కాణించాలి. గ్రామ సభ చర్చ ముగిసిన తరువాత సాంకేతిక సహాయకుల బృందం ఏ ఆవాసానికి ఎప్పుడొస్తారో వివరించాలి.

ఫీల్డ్ పర్కుకు వెళ్ళేటప్పుడు సాంకేతిక సహాయకుల బృందం తమ వెంట కొంత సమాచారం, సామాగ్రి, పరికరాలు తీసుకొని వెళ్ళాలి. వీటి జాబితా అనుబంధం - 3 లో పొందుపరచడమైనది. అదే విధంగా ఆ గ్రామానికి చెందిన క్షేత్ర సహాయకుడు/సహాయకురాలు కూడా ఫీల్డ్ వర్కులో ఉండాలి.

గ్రామ సభలో ప్రాజెక్టు పద్ధతి మరియు 2008 - 09కి ఎంపికైన బ్లాకు తీర్మానం అయిన పిదప సాంకేతిక సహాయకులు ఆరోజు ఆ బ్లాకుకు సంబంధించిన భూముల వివరాలను సేకరించడం పూర్తి చేయాలి. ఎంపికైన బ్లాకులోని భూముల రైతులను గుర్తించి వారి సంఖ్యను బట్టి 3-4 బృందాలుగా చేయాలి. అందరు రైతులు అన్ని రోజులు ప్రణాళికా బృందం వెంట తిరగవలసిన అవసరం లేకుండా ఒక్కొక్క రైతు / కూలీ బృందాన్ని ఒక సగం రోజు ఫీల్డ్ పనికి రమ్మని చెప్పవలెను. దాంతో అందరి సమయం వృధా కాదు. సాంకేతిక సహాయకుల బృందం సగం రోజులో 25-30 మంది రైతుల భూములను ఆ సమయంలో శ్రద్ధగా చూసి, ప్రాజెక్టులను గుర్తించవచ్చు. అలా రెండవ రోజు ఉదయం ఒక రైతు బృందం, సాయంత్రం రెండవ బృందం మరియు మూడవ రోజు ఉదయ్ మూడవ వృందంకు చెందిన భూముల పరిశీలన చేయవచ్చును.

**బ్రోచర్**

## రెండవ రోజు /మూడవ రోజు

ఒక గ్రామ పంచాయతీలో ప్రాజెక్టు పద్ధతి మొదలు పెట్టినప్పుడు మొదటి రోజు అన్ని ఆవాసాల బ్లాకుల గుర్తింపు గ్రామ సభలో జరుగుతుంది. కాబట్టి, మొదటి ఆవాసంలో ఫీల్డ్ వర్కు రెండవ రోజు నుంటి మాత్రమే చేయగలుగుతాము. అయితే, అదే గ్రామ పంచాయతీలోని మిగిలిన ఆవాసాల విషయంలో మొదటి రోజు నుండే షీల్డ్ వర్కు మొదలు పెట్టవచ్చు. ఒక ఆవాసంలో సమయ పాలనకై నమూనా షెడ్యూలు అనుబంధం-4 లో ఇవ్వబడినది.

**ఫీల్డ్ వర్కులో భాగంగా ఈ క్రింది విధంగా కార్యక్రమం చేయాలి.**

1. ముందుగా ఎంపిక చేసిన 100 హె.ల బ్లాకు యొక్క బౌండరీ/హద్దులను గుర్తించడం.
2. ఆ బ్లాకులో ఎత్తైన ప్రాంతాన్ని, వాలు, పల్లం గుర్తించడం
3. పేదల భూములు, ఇతర భూములను గుర్తించాలి
4. అందులో ఎత్తైన ప్రాంతంలో వుండే సర్వే నంబరుతో మొదలు పెట్టి రైతు వారీగా, సర్వేనెంబరు వారిగా భూమి పరిశీలన చేయాలి.
5. ప్రతి రైతు భూమి పరిశీలించిన తరువాత ఏ ప్రాజెక్టు పనులు చేపట్టవచ్చో ఆ ఇన్‌పుట్ డాటాషీట్లు వాడి వాటి వివరాలు నింపాలి. అవసరమైన కొలతలు అప్పుడే తీసుకోవాలి. అలా ఆ రైతు పని ముగిసిన తరువాత మరొక రైతు భూమిని పరిశీలించాలి.
6. ఈ క్రమంలో కేవలం చిన్న/సన్నకారు, అసైండ్ భూములను మాత్రమే పరిశీలిస్తాము.
7. ఫీల్డ్ వర్కు పూర్తి అయిన తరువాత, రైతు వారి పని, వాటి పరిమాణాలు కలిపితే పనివారిగా ప్రాజెక్టులో మొత్తం పరిణామం వస్తుంది. ఆర్.యస్.యస్. ఆర్. రేట్లు వాడి ఈ పరిమాణాలకు పనివారిగా విలువ కట్టాలి. ఆ విలువను ప్రాజెక్టు స్థాయిలో (అన్ని పనులకు) లెక్క వేయాలి.
8. బ్లాకు బయట అనుమతించిన పనుల యొక్క విలువను కూడా పై విధంగా లెక్కించి దానిని కూడా ఆవాసపు ప్రణాళికలో భాగంగా చూడాలి. ఈ పనులు, బ్లాకులో చేయదగిన ప్రాజెక్టులు మొత్తం విలువ లేబరు బడ్జెట్‌కు సరిపోవాలి.

బ్రోచర్

## ఆవాస స్థాయి ప్రణాళిక ముగింపు

మూడావ రోజున సాయంత్రానికి పై కార్యక్రమాలన్ని ముగించుకొని సాంకేతిక సహాయకుల బృందం తాము గుర్తించిన ప్రాజెక్టులు, పనులు వాటి విలువల వివరాలను ఆవాస ప్రాంతపు వార్డు మెంబరు, యం.పి.టి.సిల సమక్షంలో చర్చించి ఆ తరువాతే ఆ ఆవాసం వదిలి వేరొక ఆవాసానికి వెళ్ళాలి. (ఎలాంటి రికార్డులు ఇవ్వాల్సిన అవసరము లేదు. మండల కంప్యూటర్ సెంటర్‌లో పని పూర్తి అయిన తరువాత తగిన సమాచారం ఇవ్వడం జరుగుతుంది).

పంచాయతీ స్థాయిలో ప్రణాళికా ఆమోదం

పై విధంగా ఒక గ్రామ పంచాయతీలోని అన్ని ఆవాసాల ప్రణాళిక తయారు చేయాలి. గ్రామ పంచాయతీలోని అన్ని ఆవాసాలు ప్రణాళికా ప్రక్రియ పూర్తయిన తరువాత ఆ సాంకేతిక సహాయకుల బృందం పంచాయతీ స్థాయిలో రెండవ మారు "గ్రామ సభలో" తాము తయారు చేసిన ప్రాజెక్టులు, పనుల వివరాలు తెలియజేసి గ్రామసభ ఆమోదం పొందాలి.

దీనికై ఎం.పి.డి.ఓ రెండవ మారు గ్రామ సభ ఏర్పాటుకు తగిన ఏర్పాట్లు చేయాలి. ఈ గ్రామ సభలో సర్చించాల్సిన అంశాల నమూనా అనుబంధం-7 లో ఇవ్వడమైనది. అదే విధంగా ఈ గ్రామ సభకు అందరు వార్డు మెంబర్లు యం.పి.టి.సి సాధ్యమైనంతమంది కూలీలు హాజరయ్యేలా చూడాలి. ఈ సారి ఆవాస ప్రాంతం వారిగా గుర్తించిన ప్రాజెక్టులు, పనులు, వాటి విలువ గ్రామ సభముందు ఉంచాలి. చర్చ అనంతరము ఆవాసం వారిగా ఆ ప్రణాళికలకు ఆమోద తీర్మాణం తీసుకోవాలి. నమూనా ఆమోద తీర్మాన పత్రము అనుబంధం-8 లో జత పరచడమైనది.

గ్రామ పంచాయతీ స్థాయిలో రెండవ మారు గ్రామ సభ జరిగిన మరుసటి రోజున మరొక పంచాయతీలో "మొదటి" గ్రామ సభ నిర్వహించవలసి వుంటుంది.

## సెషన్ - 10

**అంశం:**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమంలో ప్రణాళికల తయారు చేసే విధానం, వివిధ ప్రక్రియలు, సంస్థలు, వ్యక్తులు, పాత్రలు, బాధ్యతలు

**శిక్షణా మెటీరియల్:**
వివిధ ప్రక్రియలు రాసి ఉన్న ఫ్లాష్‌కార్డులు, వివిధ సంస్థలు, వ్యక్తుల పేర్లు రాసి ఉన్న ఫ్లాష్‌కార్డులు

**వ్యవధి:**
60 నిమిషాలు

**పద్ధతి: జంబుల్‌గేమ్**

**ఉద్దేశం:**

- ఈ సెషన్ ముగిసిన తరువాత అభ్యాసకులు
- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా వర్షాధార భూముల అభివృద్ధికి చేపడుతున్న వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమంలో ప్రణాళిక తయారు చేసే విధానం
- ఆర్ఎల్‌డిపి ప్రణాళిక తయారు చేయడంలో వివిధ ప్రక్రియలు
- ఆర్ఎల్‌డిపి ప్రణాళిక తయారు చేయడంలో పాల్గొన్న వివిధ సంస్థలు, వ్యక్తులు – వారి పాత్రలు, బాధ్యతలు

**పద్ధతి వివరణ:**

- కొంతమంది వాలంటీర్లు పిలిచి వారికి ప్రక్రియలు రాసి ఉన్న ఫ్లాష్‌కార్డులను కలిపి ఇవ్వాలి
- వాటిని వరుస క్రమంలో అమర్చమని చెప్పాలి.  మిగిలిన వారు గమనిస్తూ ఉండాలి
- కార్డులను అమర్చడం పూర్తి అయ్యాక, గమనిస్తున్నవారు మార్పులు ఉంటే సరి చేయాలి
- ఒక్కో ప్రక్రియనే చర్చించి సరైన క్రమంలో అమర్చాలి

- మరికొంతమంది కొత్త వాలంటీర్లను తీసుకొని ఆ ప్రక్రియలో ఎవరెవరు పాల్గొంటారో వారి పేరు ఉన్న ఫ్లాష్‌కార్డులను సంబంధిత ప్రక్రియ రాసి ఉన్న ఫ్లాష్‌కార్డుకు ఎదురుగా ఉంచాలి
- చివరలో వ్యక్తులు, సంస్థల వారీగా పాత్ర, బాధ్యతలను క్రోడీకరించి సెషను ముగించాలి.

## శిక్షణా విషయాలు

- ఆర్‌ఎల్‌డిపి ప్రణాళిక తయారు చేయడంలో వివిధ ప్రక్రియలు
- ఇందులో పాల్గొన్న వివిధ వ్యక్తులు, సంస్థలు, వారి పాత్ర, బాధ్యతలు

## ఇవ్వాల్సిన రీడింగ్ మెటీరియల్:

- ప్రణాళిక తయారు చేయడంలో ప్రక్రియలు వరుసక్రమంలో
- ప్రణాళిక తయారు చేయడంలో వివిధ సంస్థలు, వ్యక్తులు వారి పాత్రలు, బాధ్యతలు

## ఫెసిలిటేటరుకు సూచనలు:

ఆట చివరలో వ్యక్తులు, సంస్థలు చేయవలసిన పనులు, బాధ్యతలను వేరుగా క్రోడీకరిస్తే అభ్యాసకులకు ఉపయోగకరంగా ఉంటుంది

## ఫెసిలిటేటరు తీసుకోవలసిన జాగ్రత్తలు:

- జంబుల్‌గేమ్‌లో ఒకరిద్దరు ఎక్కువ లీడ్ తీసుకొని మిగిలిన వారికి అవకాశం ఇవ్వకుండా ఉంటారు. అందరూ చురుకుగా పాల్గొనేటట్లు చూడాలి. అదేవిధంగా గమనిస్తున్న వారు వేరే పనులలో నిమగ్నమైపోకుండా ఆటలో పాల్గొనేలా చూడాలి.
- కార్డులు అమర్చేటప్పుడు ఇతరులు కేవలం గమనించేలా చూడాలి. తమ అభిప్రాయాలను తరువాత తెలియ చేయాలి.
- ప్రక్రియలు రాసి ఉన్న ఫ్లాష్‌కార్డులు వివిధ వ్యక్తులు, సంస్థలను సూచించు ఫ్లాష్‌కార్డుల కంటే పెద్దవిగా ఉండాలి. వ్యక్తులు, సంస్థలను సూచించు కార్డులు వివిధ రూపాల్లో ఉంటే అభ్యాసకులు సులువుగానూ, తొందరగానూ అర్థం చేసుకోగలుగుతారు.
- వరుసక్రమంలో ప్రక్రియలు రాసి ఉన్న బ్రోచరును సెషన్ చివరలో ఇవ్వాలి.
- పిఆర్‌పిలు చేయాల్సిన పనులు, బాధ్యతలను గురించి కూలంకుషంగా చర్చించాలి.

**బ్రోచర్**

## వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం (ఆర్ఎల్డిపి) ప్రణాళిక తయారీలో ప్రక్రియలు

- ☐ బ్లాకు వివరాలసేకరణ
- ☐ సర్వే నెంబర్ల వారీగా రైతుల వివరాల సేకరణ
- ☐ విస్తీర్ణం వివరాల సేకరణ
- ☐ పహాణీ/ అడంగల్ సేకరణ
- ☐ కెడస్ట్రల్ మ్యాపు సేకరణ
- ☐ ఇన్పుట్ డేటా షీట్లు సేకరణ
- ☐ ప్రణాళిక బృందం పర్యటన గురించి గ్రామ సంఘానికి సమాచారం ఇవ్వడం
- ☐ గ్రామంలో దండోరా వేయించడం
- ☐ బ్లాకు పరిధిలో రైతులకు సమాచారం ఇవ్వడం
- ☐ బ్లాకు పరిధిలో రైతులతో సమావేశం
- ☐ రైతు బృందాల ఏర్పాటు
- ☐ ఆర్ఎల్డిపి పథకంపై రైతులకు అవగాహన కల్పించడం
- ☐ రైతు పొలాల్లో తిరిగి పనుల గుర్తింపు
- ☐ గుర్తించిన పనుల వివరాలను ఫార్మెట్లలో నింపడం
- ☐ ఇన్పుట్ డేటాషీట్లు నింపడం
- ☐ కెడస్ట్రల్ మ్యాపుపై ప్రతిపాదిత పనులను గుర్తించడం
- ☐ ప్రణాళికా బృందాల సమావేశం
- ☐ రైతు బృందం వారీగా పనులను క్రోడీకరించడం
- ☐ బ్లాకు స్థాయిలో పనుల క్రోడీకరణ
- ☐ రైతులతో సమావేశం
- ☐ గుర్తించిన పనులను రైతులకు వివరించడం
- ☐ రైతులతో ప్రణాళిక ఆమోదం తీసుకోవడం

బ్రోచర్

# వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం (ఆర్‌ఎల్‌డిపి)లో వివిధ పాత్రలు, సంస్థలు, బాధ్యతలు

పనుల మంజూరు, పని ప్రారంభ లేఖ ఇవ్వడం, మార్కింగ్, మస్టరు నిర్వహణ, కొలతలు తీయడం, నమోదు చేయడం, చెల్లింపులు అన్నీ కూడా ఉపాధి హామీ పథకంలోలాగే ఉంటాయి. జరిగిన పనులకు కూలీలకు చేసే చెల్లింపుల పోస్టాఫీసు ద్వారానే జరుగుతాయి.

## 1. సాంకేతిక సహాయకుడు (టిఎ):

- 3 గ్రామాలకు ఒకరి చొప్పున మండలానికి 7-8 మంది ఉంటారు.
- పిఎంపిలో తయారు చేసిన ప్రణాళికలను పునః సమీక్ష చేయడం
- ఆర్‌ఎల్‌డిపి బ్లాకు ప్రణాళిక తయారీలో బృందంలోని ఇతర సభ్యులతో కలిసి పాల్గొనడం
- అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించడం
- రైతు వారీగా ప్రణాళికలను తయారు చేయడం
- తయారు చేసిన ప్రణాళికలను రైతు బృందం వారీగానూ, బ్లాకు స్థాయిలోనూ క్రోడీకరించడం
- గుర్తించిన పనుల వివరాలను ఇన్‌పుట్ డేటా షీటులలో నింపడం
- గుర్తించిన పనులకు అంచనాలను తయారు చేయడం
- బ్లాకు ప్రణాళికలు తయారు చేయడానికి ముందు, తరువాత రైతు బృందాలతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం
- ప్రణాళికలో గుర్తించిన పనులకు సాంకేతిక, పరిపాలనా మంజూరీలు పొందటం
- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రకారం ఉన్న ఇతర పనులు, బాధ్యతలు - పనులు చూపించడం, పనులు నిర్వహించడం, పనుల పర్యవేక్షణ, కొలతలు తీయడం, చెల్లింపులు జరపడం మొదలైనవి
- రైతులకు వర్షాధార భూముల్లో సారం పెంపొందించడానికి చేపట్టాల్సిన వివిధ రకాల పనులు వాటివల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, రైతులను ఒప్పించడం

## బ్రోచర్

- క్షేత్ర సహాయకులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం
- సీజన్ వారీగా, సమయానుకూలంగా పనులు పూర్తయ్యేలా బాధ్యత వహించడం

### 2. క్షేత్ర సహాయకుడు (ఎఫ్ఎ):

- ఆర్ఎల్డిపి బ్లాకు ప్రణాళిక తయారీలో బృందంలోని ఇతర సభ్యులతో కలిసి పాల్గొనడం
- ఆర్ఎల్డిపి కార్యక్రమ అమలులో గ్రామసంఘంతో కలిసి పని చేయడం
- ఏర్పడిన రైతు బృందాల సమావేశంలో పాల్గొనడం
- లేబరు డిమాండుకు సరిపడా పనుల అమలుకు పని ప్రారంభ లేఖ పొంది పనులకు మార్కింగ్ ఇవ్వడం
- పనులకు మార్కింగ్ ఇవ్వడం, పనులు జరిగేటప్పుడు కూలీలకు పర్యవేక్షించడం
- మస్టరు రాయడం, కొలతలు తీయడం, వాటిని ఎంపిడిఓ కార్యాలయంలో అందించడం లాంటి ఇతర బాధ్యతలన్నీ ఉపాధి హామీ లాగే ఉంటాయి

### 3. అదనపు కార్యక్రమ అధికారి (ఎపిఓ):

- మండల స్థాయిలో కార్యక్రమ నిర్వహణ, అమలు, పర్యవేక్షణ
- మండల సమాఖ్య, ఇతర ప్రభుత్వ శాఖలు, సంస్థలతో సమన్వయం (కన్వర్జన్స్)
- ప్రణళికలో గుర్తించిన పనులకు సాంకేతిక, పరిపాలనా మంజూరీలు పొందటం
- సీజన్ వారీగా పనులకు అమలు చేయడం, అవాసాల నుండి పనులకు డిమాండ్ రాగానే ఆయా సీజన్లలో చేయదగిన/ చేయాల్సిన పనుల అమలుకు పని ప్రారంభ లేఖలను జారీ చేయడం
- కార్యక్రమ అమలులో సాంకేతిక సహాయకులకు, క్షేత్ర సహాయకులకు అవసరమైన సహాయ సహకారాలు అందివ్వడం

### 4. గ్రామ సంఘం (విఓ):

- ప్రజలకు సమీకరించడం గ్రామ సంఘం ప్రధాన బాధ్యత. ఈ పని చేయడానికి గ్రామసంఘం ఒక సిఆర్‌పిని నియమిస్తుంది. ఆ సిఆర్‌పిని అదే గ్రామం లేదా పక్క గ్రామం నుండి నియమించుకోవాలి. అతను/ ఆమె ప్రజలను చైతన్యవంతుల్ని చేయడంలోనూ, సమీకరించడంలోనూ అనుభవం, నైపుణ్యం ఉండాలి.
- బ్లాకు ప్రణాళికల తయారీలోనూ, పనుల అమలులోనూ, రైతు బృందాల ఏర్పాటు, బలోపేతం చేయడంలోనూ అవసరమైన సహాయ సహకారాలను గ్రామసంఘం అందిస్తుంది
- నియమించుకున్న సిఆర్‌పి చేసిన పనిని ధృవీకరించి అతను/ ఆమెకు రిసోర్సుఫీజు

# సెషన్ - 11

**అంశం:**

వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం ప్రణాళికలో తయారీలో పిఆర్‌పిల పాత్ర బాధ్యతలు

**శిక్షణా మెటీరియల్:**

పద్ధతిని బట్టి

**వ్యవధి:**

30 నిమిషాలు

## ఉద్దేశం:

- ఈ సెషన్ ముగిసిన తరువాత అభ్యాసకులు
- వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమంలో ప్రణాళిక తయారు చేయడంలో సిఆర్‌పిలు, పిఆర్‌పిల పాత్ర, బాధ్యతలను వివరించగలుగుతారు
- పిఆర్‌పిలకు రిసోర్సుఫీజు చెల్లించు విధానం వివరించగలుగుతారు

## పద్ధతి వివరణ:

- పిఆర్‌పిలు చేయాల్సిన పనులు, వారి ఎవరి నియంత్రణలో, ఎవరి తరపున పని చేస్తారో వివరించాలి
- పిఆర్‌పిలకు తాము చేసిన పనులకు గాను ఫీజు ఎంత చెల్లిస్తారు, ఎవరు చెల్లిస్తారు, ఎవరు పర్యవేక్షన చేస్తారు. ఏ పద్ధతిలో చెల్లిస్తారు అనే విషయాలను వివరించాలి.

## శిక్షణా విషయాలు

- ఆర్ఎల్‌డిపి ప్రణాళిక తయారు చేయడంలో సిఆర్‌పిలు, పిఆర్‌పిల పాత్ర, బాధ్యతలు
- ఆర్ఎల్‌డిపిలో భాగంగా గ్రామసంఘం తరుపున తాము చేయాల్సిన పనులు
- పిఆర్‌పిలకు చెల్లించు గౌరవ వేతనం/ఫీజు, చెల్లించు విధానం

**ఇవ్వాల్సిన రీడింగ్ మెటీరియల్:**

వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమంలో తయారు చేయటం, అమలు చేయడంలో సిఆర్‌పిలో చేయాల్సిన పనులు

**ఫెసిలిటేటరుకు సూచనలు:**

- పిఆర్‌పిలు చేయాల్సిన పనులు, వారికి ఎంత చెల్లిస్తారు. గ్రామ సంఘం/ మండల సమాఖ్య పర్యవేక్షణలో ఎలా పని చేయాలి అనే విషయల పట్ల చాలా స్పష్టత ఉండాలి
- పిఆర్‌పిలకు చెల్లించు గౌరవ వేతనం, ఫీజు, చెల్లించు విధానం గురించి కూడా స్పష్టత ఉండాలి
- పిఆర్‌పిలు చేయాల్సిన పనులు వేరు, టిఓలు చేయాల్సిన పనులు వేరు. ఈ తేడా వివరించాలి
- ప్రణాళిక తయారు చేయడానికి గ్రామాలకు వెళ్ళినప్పుడు ప్రజలతో మెలగాల్సిన తీరు, చేయకూడని పనులు వివరించాలి
- రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా తగిన జాగ్రత్తలు వివరించాలి

**ఫెసిలిటేటరు తీసుకోవలసిన జాగ్రత్తలు:**

ఇది కీలకమైన సెషను, ఎందుకంటే పిఆర్‌పిలు తాము చేయబోయే పనులు ఈ సెషను మీద ఆధారపడి ఉంటాయి. వారి అడిగే సందేహాలను తీర్చడానికి సిద్దంగా ఉండాలి

బ్రోచర్

# సిఆర్‌పిల పాత్ర

## సిఆర్‌పిల అవసరం

ఉపాధి హామీ పథకంలో పనుల అమలుకు, కూలీలకు ఉపాధి కల్పించే బాధ్యత క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్‌దే. గత మూడు సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకంలో పనులు అమలు చేస్తున్నా ఇందులో గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించడానికే అధిక ప్రాధాన్యతనిచ్చారు. అందువల్ల పనుల ద్వారా ఉపాధి కల్పించినప్పటికీ, చేపట్టిన పనుల అసలు ఉద్దేశం నెరవేరలేదు. చట్టంలో పేర్కొన్నట్లుగా ఈ పథకానికి పేదరికాన్ని తగ్గించే శక్తి ఉంది. ఇది నిజమవ్వాలంటే కూలీలకు ఉపాధి కల్పించడానికి చేపట్టే పనుల ద్వారా దీర్ఘకాలికంగా జీవనోపాధినిచ్చే వనరుల ఏర్పాటు జరగాలి. కూలీలకు ఉపాధి కల్పించడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడంతో పనులు ఒక క్రమ పద్ధతిలో చేపట్టలేకపోయారు. ఫలితంగా పనులలో నాణ్యత దెబ్బతింది.

పనులలో నాణ్యత పెరిగి, నాలుగు కాలాలు నిలవాలంటే వాటర్‌షెడ్ పద్ధతిలో పనులు చేపట్టడం సరైన మార్గమని గుర్తించారు. ఒక క్రమ పద్ధతిలో పనులు చేపట్టడం ద్వారా కూలితో పాటు భూముల అభివృద్ధి చేయాలి. అందుకోసం 250 ఎకరాల బ్లాకును గుర్తించారు. ఈ 250 ఎకరాలలో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, 5 ఎకరాల నిరుపేద రైతుల భూములు ఉండాలి. భూ అభివృద్ధి పనులు (ఎల్‌డిపి), వంకల్లో అభివృద్ధి పనులు (డిఎల్‌టిపి) చేపట్టడం ద్వారా ఆ భూములను అభివృద్ధి చేయడానికి ప్రాజెక్టు పద్ధతిలో ప్రణాళిక తయారు చేశారు.

ఈ భూములన్నీ వర్షాధార భూములు. వీటిలో ఏ పని చేపట్టినా భూమి ఉత్పాదక సామర్థ్యం పెరగకపోతే పనుల ఉద్దేశం నెరవేరదు. రైతుకూ ఎలాంటి ప్రయోజనం ఉండదు. పైగా ఇవన్నీ వర్షాధార భూములు అయినందున సారం కోల్పోయి సాగుకు అనుకూలంగా లేవు. ఇట్లాంటి వర్షాధార (చెల్క) భూములను ఒక క్రమ పద్ధతిలో సమగ్రంగా అభివృద్ధి చేయాలి. ఆంధ్రప్రదేశ్ కరువు కవచం కార్యక్రమంలో అమలు చేసిన కొన్ని పనులు ఇచ్చిన మంచి ఫలితాల ఆధారంగా వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. కరువు కవచం కార్యక్రమం అమలు జరుగుతున్న అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాలలోని 5 మండలాలలోని 15 గ్రామాలతో పాటు అవే మండాలలోని ఇతర గ్రామాలలో ఈ ఆర్‌ఎల్‌డిపిని అమలు చేస్తారు. ఆర్‌ఎల్‌డిపి పనులను చేపట్టడానికి పిఎంపి బ్లాకులను పునః సమీక్ష చేసి గుర్తించిన బ్లాకులోని రైతులందరి

భూములనూ చేరుస్తారు. ఆ బ్లాకులోని భూములన్నింటినీ అభివృద్ధి చేస్తారు. మండలానికి 20 చొప్పున మొత్తం 100 గ్రామాలలో ఈ సంవత్సరం అమలు చేస్తారు.

కూలీలకు ఉపాధి కల్పించడంతోపాటు, రైతుల భూముల అభివృద్ధి జరగాలి. అంటే పనులు చేయడం ద్వారా కూలి రావాలి. ఆ కూలి పనుల ద్వారా భూముల అభివృద్ధి జరగాలి. కూలీలు, రైతులు ఒకే సమయంలో సరైన ప్రయోజనం పొందాలి. కాబట్టి కూలీలు, రైతులు ఇరువురు సమన్వయంతో కార్యక్రమంలో భాగస్వాములు కావాలి. ఇంకా ఈ పథకం ద్వారా వర్షాధార భూముల అభివృద్ధి జరగాలి. నేలలో తేమ, మట్టిలో సారం పెరగాలి. పెరిగిన సారం, తేమ, నిరంతరం భూమిలో ఉండాలి. పంటలకు అవసరమైన పోషకాలను అందిస్తూ ఉండాలి.

ఈ ఉద్దేశాలు నెరవేరాలంటే కేవలం పనులు చేయడం ఒక్కటే మార్గం కాదు. భూమిలో సారం పెంచే ప్రక్రియలు కూడా నిరంతరం సాగాలి. వీటికితోడుగా పశువుల ఉండాలి. పశువులు పెంచాలంటే గడ్డి కావాలి. ఆ గడ్డి పొలం నుండి రావాలి. ఇవన్నీ సక్రమంగా జరగాలంటే కూలీలు, రైతులను సమీకరించి, వారి అవసరాలు గుర్తించి, అవగాహన కలిగించి, జట్లుగా, సమష్టిగా భాగస్వాములయ్యేలా చూడాలి. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ కార్యక్రమం అమలు చేయడానికి గ్రామసంఘాలు కీలకపాత్ర పోషిస్తాయి. గ్రామ సంఘం తరపున గ్రామ సంఘం గుర్తించిన సిఆర్‌పిలు పై బాధ్యతలను నిర్వర్తిస్తారు.

# సెషన్ - 12

**అంశం:**

వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం ప్రణాళికల తయారీకి కార్యచరణ ప్రణాళిక, సమకూర్చుకోవలసిన మెటీరియల్, చెక్‌లిస్టు

**శిక్షణా మెటీరియల్:**

పద్ధతిని బట్టి

**వ్యవధి:**

60 నిమిషాలు

**ఉద్దేశం:**

- ఈ సెషన్ ముగిసిన తరువాత అభ్యాసకులు
- శిక్షణలో భాగంగా వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం బ్లాకు ప్రణాళిక తయారు చేయడానికి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయగలుగుతారు
- ప్రణాళిక తయారు చేయడానికి గ్రామాలకు వెళ్ళడానికి ముందు సమకూర్చుకోవలసిన పరికరాలు, మెటీరియల్, చెక్‌లిస్టును వివరించగలుగుతారు. తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించగలుగుతారు.

**పద్ధతి వివరణ:**

- ఉపాధి హామీ పథకం అదనపు కార్యక్రమ అధికారి సూచన ప్రకారం గ్రామాలను ఎంపిక చేయాలి
- ఎంపిక చేసిన గ్రామాల్లో రాబోయే రెండురోజుల్లో చేయాల్సిన కార్యక్రమ వివరాలు తయారు చేయాలి
- ఎవరెవరు ఏయే బాధ్యతలు నిర్వహిస్తారో చర్చించి లిస్టు తయారు చేయాలి
- ఆ పని పూర్తి చేయడానికి కావలసిన మెటీరియల్ లిస్టు తయారు చేసి, ఆ గ్రామంలో వెళ్ళకముందే సమకూర్చుకోవలసిన వాటిని సమకూర్చుకోవాలి
- తయారు చేసిన కార్యక్రమ వివరాలను వెంటనే ఎపిఓ ద్వారా గ్రామ సంఘానికి, ఫీల్డ్ అసిస్టెంట్, సిఆర్‌పిలకు తెలియ చేయాలి.

## శిక్షణా విషయాలు

ప్రణాళిక తయారు చేయడానికి మెటీరియల్, చెక్‌లిస్టు

### ఇవ్వాల్సిన మెటీరియల్:

- ప్రణాళిక తయారు చేయడానికి వెళ్ళే గ్రామానికి సంబంధించినవి
- ఉపాధి హామీ పథకంలో తయారు చేసిన ప్రాజెక్టు మోడ్ ప్లాన్, గుర్తించిన పనులతో సహా
- బ్లాకులోని రైతుల వివరాలు సర్వే నంబరు, రైతు పేరు, విస్తీర్ణం, గుర్తించిన పనులు
- కెడస్ట్రల్ మ్యాపు
- ఇన్‌పుట్ డేటా షీట్లు, కావలసిన కాగితాలు, పెన్నులు, పెన్సిల్లు, ఇంక్‌ప్యాడ్ తదితరాలు

### ఫెసిలిటేటరు సూచనలు:

- ఏదైనా వస్తువు గ్రామంలో దొరకకపోతే ఇబ్బంది పడేకంటే కావలసినవన్నీ ముందే తీసుకొని పోవాలి.
- గ్రామాలను ఉపాధి హామీ పథకం అదనపు కార్యక్రమ అధికారి సూచన మేరకే ఎంపిక చేయాలి
- గ్రామసంఘానికి, ఇతరులకు ముందస్తు సమాచారం ఇవ్వాలి.

## సెషన్ - 13

**అంశం:**

వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం గురించి గ్రామసభ ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించడం

**శిక్షణా మెటీరియల్:**

పద్ధతిని బట్టి

**వ్యవధి:**

120 నిమిషాలు

### ఉద్దేశం:

- శిక్షణలో భాగంగా వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం బ్లాకు ప్రణాళిక తయారు చేయడానికి ఎంపిక చేసిన గ్రామానికి అభ్యాసకులు వెళుతారు
- గుర్తించిన బ్లాకులోని రైతులకు వర్షాధార భూముల అభివృద్ధి పథకం గురించి అవగాహన కల్పిస్తారు
- వర్షాధార భూముల్లో భూసారం పెంపొందించాల్సిన ఆవశ్యకత, పనులు గుర్తించు విధానం, ప్రణాళిక తయారు చేయు విధానం వివరిస్తారు
- రెండురోజుల కార్యాచరణ ప్రణాళిక తయారు చేయగలుగుతారు
- రైతు బృందాలను ఏర్పాటు చేయగలుగుతారు

### పద్ధతి వివరణ:

- ముందుగా గ్రామసంఘం ఎంపిక చేసిన స్థలంలో బ్లాకులోని రైతులతో సమావేశం ఏర్పాటు చేయాలి
- దీనికి బ్లాకులోని రైతులు, గ్రామసంఘం సభ్యులు/ ప్రతినిధులు, సిఆర్‌పి, పిఆర్‌పి, ఎఫ్‌ఎ, టిఓ, ఎపిఓ హాజరు కావాలి.
- హాజరైన రైతులకు సమావేశం ఉద్దేశం వివరించాలి. వర్షాధార భూముల్లో ఉన్న ఇబ్బందులు, ఆ భూముల్లో భూసారాన్ని పెంచడానికి వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం ఉద్దేశాలు వివరించాలి

- రెండురోజుల్లో గ్రామంలో ప్రణాళికా బృందం చేయబోవు పనులు/ కార్యక్రమాలు గురించి వివరించాలి
- గుర్తించిన బ్లాకును కెడస్ట్రల్ మ్యాపు సహాయంతో వివరించాలి
- బ్లాకులో రైతు బృ:దాలను ఏర్పాటు చేయాలి.  రైతు బృందానికి పేరు నిర్ణయించాలి
- రైతు బృందం వారీగా ప్రణాళిక బృందంలోని సభ్యులు ఒక్కొక్కరు ఒక్కోక రైతు బృందంకు జతకట్టాలి
- రైతు బృందం వారీగా ప్రణాళిక తయారు చేయడానికి సమయం, ఏ దిశలో వెళ్ళాలి తదితర విషయాలు నిర్ణయించుకోవాలి. రైతులకు తమ బాధ్యతలను వివరించాలి
- సమావేశం వివరాలు మినిట్ చేయాలి.
- ప్రణాళిక తయారు చేయడానికి కావలసిన మెటీరియల్ తీసుకొని పొలాల్లోకి బయలుదేరాలి

## శిక్షణా విషయాలు

- వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం, ఉద్దేశాలు
- ప్రణాళిక తయారు చేయడానికి మెటీరియల్, చెక్‌లిస్టు

## ఇవ్వాల్సిన మెటీరియల్

## ఫెసిలిటేటరుకు సూచనలు:

ఇంతకుముందే గ్రామంలో సంబంధించిన వారందరికీ గ్రామ సంఘం, ఫీల్డ్ అసిస్టెంట్, సిఆర్‌పి గుర్తించిన బ్లాకులోని రైతులు అందరికీ సమాచారం ఇచ్చి ఉండాలి. ఏదైనా వస్తువు గ్రామంలో దొరకకపోతే ఇబ్బంది పడేకంటే కావలసినవన్నీ ముందే సమకూర్చుకొని వెంట తీసుకొని పోవాలి.

## ఫెసిలిటేటరు తీసుకోవలసిన జాగ్రత్తలు:

- సమావేశానికి గ్రామసంఘం, ఉపాధి హామీ పథకం సిబ్బంది అందరు హాజరు కావాలి
- ఎన్నికల సమయం కాబట్టి, కేవలం బ్లాకు పరిధిలోని రైతులతో మాత్రమే సమావేశం ఏర్పాటు చేయాలి
- వివాదాలు, గొడవలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

## సెషన్ - 14

**అంశం:**

వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం ఒక రైతు పొలంలో ప్రణాళిక తయారు చేయడం

**వ్యవధి:**

30 నిమిషాలు

**శిక్షణా మెటీరియల్:**

ప్రణాళిక తయారు చేసే పొలానికి సంబంధించిన ఉపాధి హామీ పథకంలో తయారు చేసిన ప్రాజెక్టు మోడ్ ప్లాన్ - గుర్తించిన పనులతో సహా సర్వే నెంబరు, రైతు పేరు, విస్తీర్ణం, గుర్తించిన పనులు కెడస్ట్రల్ మ్యాపు ఇన్‌పుట్ డేటా షీట్లు, కావలసిన ఫార్మెట్‌లు, పెన్నులు, పెన్సిల్లు, ఇంక్‌ప్యాడ్ తదితరాలు

**పద్ధతి:** <u>నెట్‌ప్లానింగ్</u>

**ఉద్దేశం:**

శిక్షణలో భాగంగా వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమంలో ఒక రైతు పొలంలో ప్రణాళిక తయారుచేసే విధానాన్ని వివరించగలుగుతారు

**పద్ధతి వివరణ:**

- రైతు పొంలోకి రైతుతో కలిసి ప్రణాళిక బృందం సభ్యులు వెళ్ళాలి
- ఆ పొలంలో రైతు ఎదుర్కొంటున్న ఇబ్బందులు రైతును అడిగి తెలుసుకోవాలి
- ఆ ఇబ్బందులను అధిగమించడానికి ఏయే పనులు చేపట్టాలో రైతును అడగాలి. తాను చెప్పిన పనులను నమోదు చేసుకోవాలి
- ఆ పొలానికి అవసరముండి కూడా రైతుల గుర్తించని పనులను గురించి వాటి ఆవశ్యకత, ఆ పనుల వల్ల కలిగే ప్రయోజనాలను రైతుకు వివరించాలి
- రైతు ఆమోదంతో ఆ పొలంలో భూసారం పెంపొందించడానికి, ఉత్పాదకత పెంచడానికి చేయాల్సిన పనులను నిర్ణీత ఫార్మెట్‌లో నమోదు చేయాలి
- రైతు కోరిన పనుల్లో ఆర్ఎల్‌డిపి పరిధిలోకి రాని పనులను రైతుకు వివరించి వాటిని నమోదు చేయరాదు

- అదేవిధంగా రైతు కోరిన పనుల్లో ఆ పొలంలో ఫీజిబిలిటీ లేని పనులను కూడా రైతుకు వివరించి వాటిని నమోదు చేయరాదు
- చివర్లో గుర్తించిన పనులను ఇన్‌పుట్ డేటాషీట్ నందు నమోదు చేయాలి

**శిక్షణా విషయాలు:**

- వర్షాధారర భూముల అభివృద్ధి కార్యక్రమం ఉద్దేశాలు
- వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమంలో అనుమతించిన పనులు

**ఇవ్వాల్సిన మెటీరియల్:**

ఇన్‌పుట్ డేటాషీట్లు

**ఫెసిలిటేటరుకు సూచనలు:**

- రైతులు కొంతమంది వితండవాదం చేస్తారు. అవసరం లేని పనులను కావాలని పట్టుబడతారు. వారికి నచ్చచెప్పాలి. కానీ రైతులు కోరిన పనులు ఆ పొలానికి నిజంగా అవసరమేమో ఒకటికి రెండుసార్లు రూఢీ చేసుకోవాలి
- ప్రణాళిక బృందంలోని సభ్యులు కూడా వితండవాదం చేయరాదు
- ఫీజిబిలిటీ లేని పనులను, అనుమతించిన పనులను రైతులకు వివరించాలి. అవసరమైతే శిక్షణా మెటీరియల్ నుండి సంబంధిత అంశాలను చూపించాలి
- మట్టికట్టల వల్ల, ఫారంపాండుల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదే పైగా పంట పెట్టే భాగం తగ్గిపోతుందని అంటారు. కానీ ఆ పనుల వల్ల కలిగే ఉపయోగాలను వివరించాలి
- అవసరమయితే బృందలోని ఇతర సభ్యులు లేదా గ్రామ సంఘం సహకారం తీసుకోవాలి

**ఫెసిలిటేటరు తీసుకోవలసిన జాగ్రత్తలు:**

- సరిపడా ఫార్మెట్లు ముందుగానే వెంట తీసుకెళ్ళాలి
- బ్లాకు పరిధిలో రాని రైతులు తమ పొలాలను కూడా నమోదు చేసుకోవాల్సిందేనని వాదనకు దిగితే ఆ విషయాన్ని ఉపాధి హామీ పథకం సిబ్బందికి తెలియ చేయాలి.

**సెషన్ - 15**

**అంశం:**

వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం ఒక రైతు బృందం వారీగా ప్రణాళికను క్రోడీకరించడం

**వ్యవధి:**

60 నిమిషాలు

**శిక్షణా మెటీరియల్:**

రైతు వారీగా గుర్తించిన పనుల వివరాలతో కూడిన పూర్తిచేసిన ఫార్మాట్లు

ఇన్‌పుట్ డేటాషీట్లు, కావలసిన ఫార్మెట్లు, పెన్నులు, పెన్సిల్లు, ఇంక్‌ప్యాడ్ తదితరాలు

**పద్ధతి:** నెట్‌ప్లానింగ్

**ఉద్దేశం:**

శిక్షణలో భాగంగా వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమంలో ఒక రైతు బృందంలోని, రైతుల ప్రణాళికలను క్రోడీకరించి విధానాన్ని వివరించగలుగుతారు

**పద్ధతి వివరణ:**

- రైతు బృందలోని రైతుల పొలాల్లో గుర్తించిన పనులన్నింటినీ ఒక్కో పనికి సంబంధించి ఎన్ని పనులకు గుర్తించారో క్వాంటిటీలను నిర్ణీత ఫార్మెట్‌లో పొందుపరచాలి
- ఆ పనులను ప్రాజెక్టు వారీగా క్రోడీకరించాలి
- ఆ రైతు బృందం పరిధిలో గుర్తించిన ప్రాజెక్టు వారీ పనులన్నింటినీ క్రోడీకరించాలి
- నిర్ణీత ఫార్మెట్‌లలో నింపాలి

## శిక్షణా విషయులు

ఇవ్వాల్సిన మెటీరియల్

**ఫెసిలిటేటరుకు సూచనలు:**

- ఈ రైతు బృందం స్థాయిలో ప్రణాళికను క్రోడీకరించడం ద్వారా గుర్తించిన పనులను క్రోడీకరించే పని సులువవుతుంది
- తదుపరి బ్లాకు స్థాయిలో ప్రణాళిక క్రోడీకరించడం సులభం
- రైతు బృందం స్థాయిలో క్రోడీకరించిన ప్రణాళిక ద్వారా ఎక్కడ, ఏ ప్రాంతంలో ఎలాంటి పనులు గుర్తించాలి. ఎన్ని పనులు గుర్తించారో సులువుగా అర్థం చేసుకోవచ్చు. గుర్తించిన పనుల ద్వారా ఆ భూముల్లో ఉన్న సమస్య తీవ్రతను కూడా తెలుసుకోవచ్చు.

**ఫెసిలిటేటరు తీసుకోవలసిన జాగ్రత్తలు:**

- సరిపడా ఫార్మెట్లు ముందుగానే వెంట తీసుకొనిపోవాలి
- ప్రణాళిక తయారు చేయడం పూర్తి బాధ్యత అయ్యాక మరొకసారి బ్లాకు పరిధిలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి తయారు చేసిన ప్రణాళికను ఆమోదం పొందాలి కాబట్టి ప్రణాళిక క్రోడీకరణ గ్రామంలోనే పూర్తి అవ్వాలి

## సెషన్ - 16

**అంశం:**

వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం బ్లాకు వారీగా ప్రణాళికను క్రోడీకరించడం

**వ్యవధి:**

60 నిమిషాలు

**శిక్షణా మెటీరియల్:**

రైతు బృందం వారీగా గుర్తించిన పనుల వివరాలతో కూడిన పూర్తి చేసిన ఫార్మెట్లు

ఇన్‌పుట్ డేటాషీట్లు, కావలసిన ఫార్మెట్‌లు, పెన్నులు, పెన్సిల్, ఇంక్‌ప్యాడ్ తదితరాలు

**పద్ధతి : నెట్‌ప్లానింగ్**

**ఉద్దేశం:**

శిక్షణలో భాగంగా వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమంలో బ్లాకు స్థాయిలో రైతుల ప్రణాళికను క్రోడీకరించు విధానాన్ని వివరించగలుగుతారు

**పద్ధతి వివరణ:**

- రైతు బృందం స్థాయిలో క్రోడీకరించిన ప్రణాళికలోని పనులన్నింటినీ ఒక్కో పనికి సంబంధించి ఎన్ని పనులను గుర్తించారో క్వాంటిటీలను నిర్ణీత ఫార్మెట్‌లో పొందుపరచాలి
- ఆ పనులను ప్రాజెక్టు వారీగా క్రోడీకరించాలి
- ఆ బ్లాకు పరిధిలో గుర్తించిన ప్రాజెక్టు వారీ పనులన్నింటినీ క్రోడీకరించాలి
- నిర్ణీత ఫార్మెట్‌లలో నింపాలి

## శిక్షణా విషయాలు

### ఇవ్వాల్సిన మెటీరియల్:

### ఫెసిలిటేటరుకు సూచనలు:

- రైతు స్థాయిలోనూ, రైతు బృందం స్థాయిలోనూ చివరగా బ్లాకు స్థాయిలోనూ ప్రణాళిక క్రోడీకరించడం ద్వారా గుర్తించిన పనులను క్రోడీకరించే పని సులువవుతుంది
- గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసినప్పుడు రైతులు తమ పొలాల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలిపి ఉంటారు.  బ్లాకు స్థాయిలో క్రోడీకరించిన ప్రణాళిక ద్వారా ఆ సమస్యలన్నింటికీ పరిష్కారాలు దొరికేలా పనులను గుర్తించారో లేదో బేరీజు వేసుకోవచ్చు.
- ఎలాంటి పనులు గుర్తించారు.  ఎన్ని పనులు గుర్తించారో సులువుగా అర్ధం చేసుకోవచ్చు.  గుర్తించిన పనుల ద్వారా ఆ భూముల్లో ఉన్న సమస్య తీవ్రతను కూడా తెలుసుకోవచ్చు.

### ఫెసిలిటేటరు తీసుకోవలసిన జాగ్రత్తలు:

- సరిపడా ఫార్మెట్లు ముందుగానే వెంట తీసుకొనిపోవాలి
- ప్రణాళిక తయారు చేయడం పూర్తి అయ్యాక మరొకసారి బ్లాకు పరిధిలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి తయారు చేసిన ప్రణాళికను ఆమోదం పొందాలి కాబట్టి ప్రణాళిక క్రోడీకరణ గ్రామంలోని పూర్తి చేయాలి.

## సెషన్ - 17

**అంశం:**

గ్రామసభ ఏర్పాటు చేసి తయారు చేసిన వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం బ్లాకు ప్రణాళిక ఆమోదం పొందటం

**వ్యవధి:**

120 నిమిషాలు

**శిక్షణా మెటీరియల్:**

తయారు చేసిన ప్రణాళిక

**ఉద్దేశం:**

- శిక్షణలో భాగంగా తయారు చేసిన వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం బ్లాకు ప్రణాళికను గ్రామసభ ఏర్పాటు చేసి రైతుల ఆమోదం పొందుతారు
- పనులు గుర్తించిన విధానం, గుర్తించిన పనులను రైతులకు వివరిస్తారు
- రైతుల సందేహాలను తీర్చగలుగుతారు
- రైతు బృందాలలో గానీ, గుర్తించిన పనుల ప్రణాళికలో గానీ అవసరమైన మార్పులు చేర్పులు చేస్తారు

**పద్ధతి వివరణ:**

- ముందుగా గ్రామసంఘం ఎంపిక చేసిన స్థలంలో బ్లాకులోని రైతులతో సమావేశం ఏర్పాటు చేయాలి
- దీనికి బ్లాకులోని రైతులు, గ్రామసంఘం సభ్యులు/ ప్రతినిధులు, సిఆర్‌పి, పిఆర్‌పి, ఎఫ్ఎ, టిఎ, ఎపిఓ హాజరు కావాలి
- హాజరైన రైతులకు సమావేశం ఉద్దేశం వివరించాలి
- బ్లాకులో గుర్తించిన పనులను, పనులు గుర్తించిన విధానాన్ని వివరించాలి

- పనులు గుర్తించేటప్పుడు ఏవైనా వివాదాలు ఏర్పడి ఉంటే వాటిని సమావేశం దృష్టికి తీసుకొనిరావాలి.
- రైతుల సందేహాలను నివృత్తి చేయాలి
- తయారు చేసిన ప్రణాళికకు రైతుల అవసరం, కోరిక మేరకు నిబంధనలను పాటిస్తూ అవసరమైన మార్పులు, చేర్పులు చేయాలి
- ప్రణాళికను రైతుల ఆమోదం తీసుకోవాలి
- సమావేశం వివరాలు మినిట్ చేయాలి

## శిక్షణా విషయాలు

వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం బ్లాకు ప్రణాళిక

**ఇవ్వాల్సిన మెటీరియల్:**

**ఫెసిలిటేటరుకు సూచనలు:**

**ఫెసిలిటేటరు తీసుకోవలసిన జాగ్రత్తలు:**

- గ్రామ సంఘం సమావేశానికి ఉపాధి హామీ పథకం సిబ్బంది అందరూ హాజరు కావాలి
- ఎన్నికల సమయం కాబట్టి కేవలం బ్లాకు పరిధిలోని రైతులతో మాత్రమే సమావేశం ఏర్పాటు చేయాలి
- వివాదాలు, గొడవలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## సెషన్ - 18

**అంశం:**
తయారు చేసిన ప్రణాళికలో గుర్తించిన ప్రాజెక్టుల వారీగా పనులను వివరించడం

**వ్యవధి:**
120 నిమిషాలు

**శిక్షణా మెటీరియల్:**
తయారు చేసిన ప్రణాళిక

**పద్ధతి:** ప్రజంటేషన్

**ఉద్దేశం:**

- శిక్షణలో భాగంగా వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం బ్లాకు ప్రణాళికను తయారు చేసిన విధానాన్ని వివరించగలుగుతారు
- ప్రణాళిక తయారు చేయడంలో ఎదురయ్యే ఇబ్బందులను వివరించగలుగుతారు
- ప్రణాళిక తయారు చేయడంలో తాము చేసిన పొరపాట్లను వివరించి అవి పునరావృతం కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించగలుగుతారు

**పద్ధతి వివరణ:**

- ప్లానింగ్ బృందం వారీగా ప్రజంటేషన్ చేయాలి
- ప్రతి విషయం గురించి క్షుణ్ణంగా చర్చించాలి
- గుర్తించిన పనులలో, తయారు చేసిన ప్రణాళికలో వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం ఉద్దేశాలు నెరవేరుతాయో లేదో సరిపోల్చుకోవాలి
- ప్రజంటేషన్ పూర్తి అయ్యాక సభ్యుల నుండి వచ్చిన సలహాలు సూచనల మేరకు అవసరమైన మార్పులు చేయాలి

## శిక్షణా విషయాలు

వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం బ్లాకు ప్రణాళిక తయారు చేసిన విధానం, ప్రణాళిక తయారీని మెరుగుపరచడానికి తీసుకోవలసిన మెళకువలు

ఇవ్వాల్సిన మెటీరియల్:

**ఫెసిలిటేటరుకు సూచనలు:**

- గత రెండు రోజులుగా గ్రామాల్లో తయారు చేసిన బ్లాకు ప్రణాళిక క్రోడీకరించడంలో ఇంకా పెండింగ్ ఉన్నట్లయితే దాన్ని పూర్తి చేయడానికి కావలసినంత సమయం కేటాయించాలి
- ప్లానింగ్ బృందాల వారు తయారు చేసిన ప్రణాళికను ప్రజంటేషన్ చేయాలి. ప్రజంటేషన్‌లో ప్రతి రైతు వివరాలు అవసరం లేదు. ఈ కింది వివరాలు ప్రజంటేషన్ చేయాలి
- మండలం పేరు, పంచాయితీ పేరు, గ్రామం పేరు
- మొత్తం విస్తీర్ణం, ఎంపిక చేసి బ్లాకు విస్తీర్ణం
- బ్లాకులో నేల రకం, ఇతర విషయాల గురించి వివరణ సంక్షిప్తంగా
- ఎంపిక చేసిన బ్లాకులో రైతుల సంఖ్య (కులం వారీగా)
- ప్రాజెక్టు వారీగా గుర్తించిన పనులు. ప్రతి పనికి ఎంతమంది రైతులు, ఎన్ని ఎకరాలు, పని క్వాంటిటీ

**సెషన్ - 19**

**అంశం:**

తయారు చేసిన ప్రణాళికలోని గుర్తించిన ప్రాజెక్టులు/ పనులకు క్యాలిక్యులేషన్‌లు చేయడం, జతపరచవలసిన డాక్యుమెంట్‌లను జతపరచడం

**శిక్షణా మెటీరియల్:**

చెక్‌లిస్ట్

**వ్యవధి:**

150 నిమిషాలు

**పద్ధతి :అభ్యాసం**

**ఉద్దేశం:**

- శిక్షణలో భాగంగా వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం తయారు చేసిన బ్లాకు ప్రణాళికలో గుర్తించిన పనులు/ ప్రాజెక్టులకు అవసరమైన క్యాలిక్యులేషన్‌లు చేసే విధానాన్ని వివరించగలుగుతారు.
- తయారు చేసిన ప్రణాళికకు జతపరచవలసిన అనుబంధాలు,డాక్యుమెంట్‌లను వివరించగలుగుతారు.

**పద్ధతి వివరణ:**

- తయారు చేసిన ప్రణాళికలో చేయవలసిన మార్పులను (క్రితం సెషన్‌లో వచ్చిన సూచనల మేరకు) చేయాలి.
- పనులకు సంబంధించిన క్యాలిక్యులేషన్‌లు పూర్తి చేయాలి
- జతపరచవలసిన డాక్యుమెంట్‌లను – గ్రామసభ రైతుల తీర్మానం మొదలైనవి జతపరచాలి

## శిక్షణా విషయాలు

వర్షాధార భూముల అభివృద్ధి పథకం బ్లాకు ప్రణాళిక తయారు చేసే విధానం, జతపరచవలసిన డాక్యుమెంట్లు

## ఇవ్వాల్సిన మెటీరియల్: చెక్‌లిస్టు

## ఫెసిలిలేటరుకు సూచనలు:

క్రితం సెషన్‌లో వచ్చిన సూచనల ప్రకారం తయారు చేసిన ప్రణాళికలో మార్పులు చేయాలి. అనగా గుర్తించిన పనులలో తొలగించమని లేదా చేర్చమని కాదు

పనులకు సంబంధించిన క్యాలిక్యులేషన్‌లు పూర్తి చేయాలి అంటే ఇన్‌పుట్ డేటా షీటును క్యాలిక్యులేట్ చేయాలని కాదు. ఆ బ్లాకుకు సంబంధించి ప్రాజెక్టు వారీగా, పనుల వారీగా ఏయే పనులు ఎన్ని ప్రతిపాదించారో తెలుసుకోవడానికి ఉపయోగపడాలి.

## ఫెసిలిటేటరు తీసుకోవలసిన జాగ్రత్తలు:

ఈ సెషన్‌లో ముగిసేటప్పటికి ఉపాధి హామీ పథకం కార్యాలయంలో అందచేయడానికి అనువైన ప్రణాళిక తయారు కావాలి

ఎందుకంటే శిక్షణలో భాగంగా తయారు చేసిన ప్రణాళిక మళ్ళీ ఆ గ్రామంలో తయారు చేయాల్సిన అవసరం లేదు. ఈ ప్రణాళికనే ఆర్ఎల్‌డిపి ప్రణాళికగా పరిగణించి ఆమోదిస్తారు.

## సెషన్ - 20

**అంశం:**
వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం ప్రణాళిక తయారు చేయడంలో నేర్చుకున్న అనుభవాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు

**శిక్షణా మెటీరియల్:**
పద్ధతిని బట్టి

**వ్యవధి:**
60 నిమిషాలు

**పద్ధతి:** అనుభవాలు పంచుకోవడం

**ఉద్దేశం:**

- వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం ప్రణాళిక తయారు చేయడంలో నేర్చుకున్న అనుభవాలు వివరించగలుగుతారు
- తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించగలుగుతారు

**పద్ధతి వివరణ:**

- చిన్న గ్రూపులు తాము ఎదుర్కొన్న అనుభవాలను చార్టు మీద రాసి ప్రజంట్ చేయాలి
- ఈ కింది విషయాలు అందరికీ వివరించాలి
- ప్రణాళిక తయారీలో ఎవరెవరు పాల్గొన్నారు. వారి భాగస్వామ్యం ఎలా ఉంది
- గ్రామసభ /రైతులతో సమావేశం చేయడంలో ఎదుర్కొన్న ఇబ్బందులు/ అనుభవాలు
- రైతులను పొలాలకు తీసుకొని పోవడంలో ఎదుర్కొన్న ఇబ్బందులు/ అనుభవాలు
- పనులను గుర్తించడంలో ఇబ్బందులు/ అనుభవాలు
- పనులను ప్రతిపాదించడానికి రైతులను ఒప్పించడంలో ఇబ్బందులు/అనుభవాలు

- గుర్తించిన పనులను ఫార్మెట్‌లలో నింపడంలో ఇబ్బందులు/అనుభవాలు
- ప్రణాళిక తయారు చేయడానికి కేటాయించిన సమయం సరిపోతుందా?
- ఇంకా ఇతర విషయాలు
- ప్రణాళిక తయారు చేయడంలో తీసుకోవలసిన జాగ్రత్తలు

## శిక్షణా విషయాలు

ఇవ్వాల్సిన మెటీరియల్:

**ఫెసిలిటేటర్‌కు సూచనలు:**

- ప్రణాళిక తయారు చేయడంలో అభ్యాసకులు ఎదుర్కొన్న ఇబ్బందులను కూలంకుషంగా చర్చించాలి. ఈ సెషన్‌లోని అనుభవాలే తదుపరి ప్రణాళికలు తయారుచేయడానికి ఉపయోగపడతాయి
- ఎదుర్కొన్న ఇబ్బందులను చర్చించి వాటిని అధిగమించడానికి ఉపాయాలు ఆలోచించాలి
- ఇబ్బందులను నివారించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు కూడా చర్చించాలి

**ఫెసిలిటేటరు తీసుకోవలసిన జాగ్రత్తలు:**

**సెషన్ - 21**

**అంశం:**

వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం ప్రణాళిక తయారు చేయడానికి ప్రణాళికా బృందాల ఏర్పాటు, పిఆర్‌పిలకు చెల్లించు రిసోర్సు ఫీజు, చెల్లించు విధానం

**శిక్షణా మెటీరియల్:**

పద్ధతిని బట్టి

**వ్యవధి:**

60 నిమిషాలు

**పద్ధతి:** మ్యాచింగ్ బ్యాచింగ్

**ఉద్దేశం:**

- వర్షాధార భూముల అభివృద్ధి కార్యక్రమం ప్రణాళికలు తయారు చేయడానికి మండలాల వారీగా బృందాలుగా ఏర్పడతారు. ప్రణాళికల తయారీ షెడ్యూల్ తయారవుతుంది
- పిఆర్‌పిలకు చెల్లించు రిసోర్సు ఫీజు, చెల్లించు విధానం వివరించగలుగుతారు

**పద్ధతి వివరణ:**

- పిఆర్‌పిలు ఒక్కొక్కరికీ మండలాలను, గ్రామాలను కేటాయించాలి
- ప్రణాళికలు తయారు చేయడానికి తేదీలను నిర్ణయించాలి
- పిఆర్‌పిలకు చెల్లించు రిసోర్సు ఫీజు, చెల్లించు విధానం వివరించాలి

**శిక్షణా విషయాలు**

- శిక్షణలో గుర్తించిన అభ్యాసకుల శక్తి సామర్థ్యాల ప్రకారం మండలానికి 5మంది చొప్పున పిఆర్‌పిలను ఎంపిక చేయాలి
- ప్రతి బృందంలోనూ ఒక్కో పిఆర్‌పి ఉంటారు. పిఆర్‌పితోపాటు ఒక సిఆర్‌పి, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ మొత్తం 4గురు సభ్యులు ఉంటారు

**ప్రణాళిక తయారు చేయడానికి సమయం 4రోజులు, షెడ్యూల్:**

- 1వ రోజు మధ్యాహ్నం రైతులతో సమావేశం, తరువాత పొలాల్లో పనుల గుర్తింపు
- 2వ రోజు, 3వ రోజు మొత్తం పొలాల్లో పనుల గుర్తింపు
- 3వ రోజు సాయంత్రం పనులను క్రోడీకరించడం, ఇతర పెండింగ్ పనులు
- ప్రణాళిక తయారు చేయడానికి పిఆర్‌పిలకు చెల్లించు రిసోర్సు ఫీజు, చెల్లించు విధానం, (ఎవరు చెల్లిస్తారు? ఎంత? పిఆర్‌పిలు సమర్పించాల్సిన బిల్స్, టికెట్లు తదితర విషయాలు) వివరించాలి

ఇవ్వాల్సిన మెటీరియల్:

**ఫెసిలిటేటరుకు సూచనలు:**

ప్రణాళిక తయారు చేయడానికి గ్రామాలను, తేదీలను ఎంపిక చేయడంలో ఉపాధి హామీ పథకం కార్యక్రమ అధికారుల సహాయం తీసుకోవాలి. నిర్ణీత గడువులోపల ప్రణాళికలు తయారు చేసే ప్రక్రియ పూర్తయ్యేలా బృందాలను ఏర్పాటు చేయాలి. ఉపాధి హామీ పథకం సిబ్బందికి అనుకూలమైన తేదీలను నిర్ణయించాలి.

**ఫెసిలిటేటరు తీసుకోవలసి జాగ్రత్తలు:**

తయారు చేసిన షెడ్యూల్‌ను క్షేత్రస్థాయిలో గ్రామ సంఘం, ఫీల్డ్ అసిస్టెంట్, సిఆర్‌పిలు తదితరులకు సకాలంలో సమాచారం అందేలా కార్యక్రమ అధికారులు చొరవ తీసుకునేలా చూడాలి.